WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, మార్చి 12, 2024 | సంపుటి - 20 | సంచిక 181 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## నేటి నుంచే రంజాన్ ఉపవాస దీక్షలు



ఈసారి సౌదీ అరేబియాలో మార్చి 10వ తేదీన ఆదివారం సాయంత్రం నెలవంక దర్శనం ఇచ్చింది. దీంతో 11వ తేదీ సోమవారం నుంచి అక్కడ చంద్రుడు దర్శనమివ్వనున్నాడు. భారతదేశం, పాకిస్థాన్‌తో పాటు మరికొన్ని దేశాల్లో మరుసటి రోజున చంద్రుడు దర్శనమిస్తాడు.

02

## టీ-శాట్ సీఈఓగా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్ రెడ్డి



02

**హైదరాబాద్:** తెలంగాణ స్కిల్, అకడమిక్ అండ్ ట్రైనింగ్ టి–శాట్ నెట్వర్క్ ఛానళ్ల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

# 4,50,000 ఇందిరమ్మ ఇండ్లు..

## భద్రాద్రి వేదికగా పథకం ప్రారంభించిన సీఎం రేవంత్

### రూ.22,500 కోట్లతో..

నియోజకవర్గానికి 3500 మంజూరు



### డబుల్ ఇళ్ల పేరుతో పేదలకు కెసిఆర్ మోసం

- డబుల్ ఇళ్లున్న ఊరుచూపితే ఓట్లు అడగం
- కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్
- ఎన్ని ఇళ్లు కట్టించారో చూపాలని బిజెపికి కూడా సవాల్
- వరదనీటి కరకట్ట నిర్మించేందుకు 500కోట్లు మంజూరు

పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ఈ పథకం లక్ష్యమని సీఎం చెప్పారు. రూ.22,500 కోట్లతో 4,50,000 ఇందిరమ్మ  ఇండ్లను మంజూరు చేస్తున్నామని.. పదేళ్లు చెప్పిన కథనే మళ్లీ మళ్లీ చెప్పి తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. అందుకే కేసీఆర్ పాలనను బొందపెట్టి ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఏ ఊరిలో కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారో ఆ ఊర్లోనే ఆయన ఓట్లు అడగాలని.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన గ్రామాల్లో తాము ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేశారు.

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చ్11(నినాదం న్యూస్):**

భద్రాచలంలో సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం ఎంతో సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భగవంతుడి సన్నిధిలో ఈ కార్యక్రమం ప్రారంభించడంఆనందంగా ఉందన్నారు. అన్నింటికి మించి కాంగ్రెస్‌ను ఆదరిస్తున్న ఖమ్మం జిల్లా నుంచి కార్యక్రమం చేపట్టడం మరింతి ద్విగుణీకృతంగా ఉందన్నారు. సోమవారం భద్రాద్రిలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల నాడు ఇందిరమ్మ పాలనలో ఉంటే నేడు ప్రజా పాలనలో మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల పథకం అని అన్నారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉండేలా పేద వాళ్ళు ఆత్మ గౌరవంతో బతికేలా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

తరువాయి 2లో..

### ఎస్సీ,ఎస్టీలకు రూ.6 లక్షలు

ఇందిరమ్మ సాయంలో అదనంగా మరో లక్ష ఇవ్వనున్న ప్రభుత్వం

ప్రత్యేక సాయం అందిస్తామన్న భట్టి విక్రమార్క

### సికింద్రాబాద్ విశాఖపట్టణం మధ్య మరో వందేభారత్

02

### నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ



## సాంకేతిక విప్లవంలో మహిళలే కీలకం

### మరింత విస్తరించనున్న డ్రోన్ సాంకేతికత

### సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో మోడీ

### మరోమారు తమదే అధికారమని ధీమా

**న్యూఢిల్లీ, నినాదం న్యూస్:**

భారత్‌లో సాంకేతిక విప్లవాన్ని మహిళలే ముందుండి నడిపిస్తారని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన దిల్లీలో జరిగిన సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. 21వ శతాబ్దంలో మహిళలు ఐటీ, స్పేస్, సైన్స్ రంగాల్లో ఎలా పేరు తెచ్చుకొంటున్నారో చూస్తున్నాం. ప్రపంచంలోనే కమర్షియల్ విమానాలను నడిపే మహిళా పైలట్ల సంఖ్య భారత్‌లోనే అత్యధికం. రానున్న రోజుల్లో దేశంలో డ్రోన్ సాంకేతికత మరింత విస్తరించనుంది. అసంఖ్యాక అవకాశాలు 'నమో డ్రోన్ దీదీ'లకు లభించనున్నాయి. గత పదేళ్లలో దేశంలోని స్వయం సహాయక బృందాల విస్తరణ అనేది ఓ పరిశోధించదగిన అంశం. అవి మహిళా సాధికారతలో చరిత్ర సృష్టించాయని ప్రధాని పేర్కొన్నారు.

తరువాయి 2లో..

## తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం స్థాపిస్తాం

### బీఆర్ఎస్, బిజెపిలు బీటీంగా మారాయి

### మణుగూరు ప్రజా వేదిక సభలో సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి

02



**మణుగూరు, మార్చి11(నినాదం న్యూస్):**

## వేడెక్కిన తెలంగాణ రాజకీయం

04

- నేడు మూడు పార్టీల ప్రచారహోరు
- కరీంనగర్‌లో కెసిఆర్ కదనభేరీ
- పరేడ్‌గ్రౌండ్స్‌లో కాంగ్రెస్ నారీశక్తి
- ఎల్బీ స్టేడియంలో అమిత్‌షా సమావేశం

## ఈ వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ !?

### అన్ని రాష్ట్రాల అధికారులతో సీఈసీ భేటీ

### ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష





02

సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలుస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం బృందం ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పర్యటించి పరిస్థితులను అంచనా వేశారు. ఇక ఈ వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ రావొచ్చని వార్తలు వినిపిస్తున్నాయి.

### కొత్త ఎన్నికల కమిషనర్ల నియామకంపై

## సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పిల్

**న్యూఢిల్లీ, నినాదం న్యూస్:**

సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ ముందు ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్ రాజీనామా చేయడంతో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. గత నెలలో మరో ఎన్నికల కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. దీంతో ప్రస్తుతం కేంద్ర ఎన్నికల కమిషనర్ గా రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. ఈ వారంలోనే లోక్ సభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 15లోపు ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించాలని కేంద్రం భావిస్తోందని తెలుస్తోంది.



02

## రాజకీయాల్లో రాటుదేలలేకపోతున్న కాంగ్రెస్

### స్వయంకృత రాజకీయాలతో పార్టీ వీడుతున్న నేతలు

### వంశపారంపర్య నాయకత్వపై ప్రజల్లో అసహనం

04

**న్యూఢిల్లీ:** వరుస పరాజయాలు,పరాభవాలు ఎదురవుతున్నా కాంగ్రెస్‌లో ఆత్మవిమర్శ కానరావడం లేదు. పటిష్టమైన నాయకత్వాన్ని నిర్మించుకోవాలన్న ఆలోచనచేయడం లేదు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకునే చర్యలపై దృష్టి పెట్టడం లేదు.

## తమిళనాడులో రూ.100 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్

02

తమిళనాడులోని పుదుకోట్టై జిల్లాలోని మిమిసాల్ గ్రామంలోని రొయ్యల ఫారంలో కస్టమ్స్ అధికారులు రూ.100 కోట్లకు పైగా విలువైన హాషీష్ ఆయిల్, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.






## పౌరసత్వ సవరణ చట్టం-2019 అమలుకు చర్యలు

### గెజిట్ విడుదల చేసిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ

**న్యూఢిల్లీ, నినాదం న్యూస్:**

ఎంతో వివాదాస్పదమైన పౌరసత్వ సవరణ చట్టం– 2019 కు సంబంధించిన విధి విధానాలు, అమలు నిబంధనలను.. నాలుగేళ్ల తర్వాత నేడు ప్రకటించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వీటిని గెజిట్ విడుదల చేసింది. పౌరసత్వ సవరణ చట్టం – 019 కి డిసెంబర్ లోనే రాష్ట్రపతి అనుమతి లభించింది. కేబినెట్ ఆమోదం కూడా వచ్చింది. కానీ.. దీనిపై నిబంధనలు ఇంతవరకూ రాకపోవడంతో ఈ చట్టం అమల్లోకి రాలేదు. తాజాగా ఈ చట్టం విధివిధానాలపై కేంద్రం ప్రకటన చేసింది.



02

### ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాల్సిందే

**న్యూఢిల్లీ, (నినాదం న్యూస్):**
ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడికి భారతీయ స్టేట్ బ్యాంకు ఎస్‌బీఐకి అదనపు గడువు ఇవ్వలేమని సుప్రీం తేల్చిచెప్పింది. మంగళవారం లోగా వెల్లడిరచాల్సిదేనని స్పష్టం చేసింది అదనపు సమయం కోరడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మార్చి 12లోగా విరాళాల వివరాలు వెల్లడిరచాలని ఆదేశించింది. ఈ మేరకు బ్యాంకు చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. అలాగే ఆ సమాచారాన్ని మార్చి 15

తరువాయి 2లో..

# 4,50,000 ఇందిరమ్మ ఇండ్లు..



**మొదటిపేజీ తరువాయి**

ఇంటి పట్టా ఆడబిడ్డ పేరు మీద ఇస్తామన్నారు. డబ్బా ఇళ్ళు వద్దు పండగ పూట బిడ్డ అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు అంటూ పేదల కలల మీద కేసీఆర్ రాజకీయ వ్యాపారం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ మోసానికి కాలం చెల్లిందని తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెట్టారన్నారు. ఇలా పదేళ్లు ప్రజలను మోసం చేశారని అన్నారు. బడుగు వర్గాల ఆత్మ గౌరవమే ఇందిరమ్మ ఇళ్లని.. పేదల కష్టాలు చూసి ఆనాడు ఇందిరాగాంధీ ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాచలం స్వామి వారి ఆశీర్వాదం తీసుకుని పథకం ప్రారంభించానని.. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని చెప్పారు. పేదలకు ఇళ్లు ఇస్తామన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని సీఎం డిమాండ్ చేశారు. 2022 నాటికి అందరికి ఇళ్లు అని చెప్పి మోడీ మోసం చేశారని అన్నారు. ఢిల్లీలో రైతులను బలి తీసుకున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని ధ్వజమెత్తారు. కేసీఆర్‌తో పాటు బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, లక్ష్మణ్‌లకు కూడా ముఖ్యమంత్రి సవాల్ విసిరారు. 'తెలంగాణలో ఎన్ని ఇళ్ళు ఇచ్చారో బీజేపీ నాయకులు చెప్పాలి. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మహిళల పేరుతోనే ఉంటాయని స్పష్టం చేశారు. అంతకు ముందు సీఎం రేవంత్ భద్రాచలం సీతారాముని ఆలయానికి వెళ్లారు. ఆలయ ఈవో, వేద పండితులు పూర్ణ కుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం వెంట మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, సీతక్క ఉన్నారు. ఢిల్లీలో రైతులను తుపాకీ తూటాలకు బలి తీసుకుంది మోదీ సర్కార్ అని సీఎం అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ బీజేపీ నేతలని నిలదీయాలి. కేసీఆర్, మోదీనీ బహిరంగ సభలో బండకేసి ఉతుకుతాం' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజల బాధ చూసే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 'ఇచ్చిన హామీలను 90 రోజుల్లోగా అమలు చేస్తున్నాం. సొంతింటి కల సాకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కట్టిన ఇళ్లకూ పట్టాలు ఇస్తాం. భద్రాచలం అభివృద్ధికి మా వద్ద కార్యాచరణ ప్రణాళిక ఉందని భట్టి పేర్కొన్నారు. అటు, భద్రాద్రి రాముడిని కూడా కేసీఆర్ మోసం చేశారని.. ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని.. పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో పేదలను మోసం చేస్తే.. తాము పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. రామాలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల చెప్పారని.. రిటైనింగ్ వాల్ కోసం రూ.500 కోట్లు ఈరోజే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 92 రోజుల్లోనే గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. 24 కోట్ల మంది ఆడ బిడ్డలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంతో పేదల ఆరోగ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆడబిడ్డల కన్నీళ్ళు తుడవడానికి సోనియమ్మ ఆలోచనలతో రూ.500 కే గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తున్నట్లు చెప్పారు. పేదల ఇళ్లకు కరెంట్ బిల్లులు భారం లేకుండా గృహ జ్యోతి పథకం తీసుకొచ్చామన్నారు. 4 లక్షల 50 వేల ఇళ్లు నిర్మాణం కోసం నేడు ఇందిరమ్మ పథకం ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల, పొంగులేటి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ , శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యేలు కూనంనేని, తెల్లం వెంకట్రావ్, కోరం కనకయ్య, రాగమయి, జారే ఆదినారాయణ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఎస్సీ,ఎస్టీలకు రూ.6 లక్షలు

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులకు ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందించనుంది. కాగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమరో గుడ్ న్యూస్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా దళితులు, గిరిజనులకు మరో రూ.లక్ష అదనంగా.. ఇంటి నిర్మాణానికి మొత్తం రూ.6 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఇళ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని.. ప్రతీ నియోజకవర్గానికి 3,500 చొప్పున అర్హులందరికీ ఇళ్లు రాబోతున్నాయని అన్నారు.

## తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం స్థాపిస్తాం

**మణుగూరు :** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం స్థాపించేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ సోనియా గాంధీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు సోమవారం మణుగూరు లో జరిగిన ప్రజా వేదిక సభలో ఆయన పాల్గొని ఈ విధంగా స్పష్టం చేశారు తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల క్రితం కొత్త రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రంలో రాక్షస పరిపాలన కొనసాగిందని ఆయన అన్నారు దీంతో రాష్ట్రంలో నిరుద్యోగం పేదరికం పెరిగిపోయిందని ఆయన అన్నారు రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆయన ఆయన కుటుంబ సభ్యులు అనేక రకాలుగా ప్రజల సొమ్ము దోచుకుని దాచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పై అవాకులు చవాకులు పేలిపోతున్నారని ఆయన దుయపడ్డారు. రాబోయే లోక్సభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి బలరాం నాయకులు గెలిపించాలని ఆయన అభ్యర్థించారు రాబోయే జూన్ నాటికి రైతులును అన్ని విధాల ఆదుకుంటామని వారికి ఇచ్చే రైతు బంధువు రైతు భరోసా వృద్ధాప్య పెన్షన్లు పెంచి మా నిజాయితీని నిరూపించుకుంటామని ఆయన స్పష్టం చేశారు ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు సీతక్క కొండా సురేఖ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచే రంజాన్ ఉపవాస దీక్షలు

**హైదరాబాద్:**
ఈసారి సౌదీ అరేబియాలో మార్చి 10వ తేదీన ఆదివారం సాయంత్రం నెలవంక దర్శనం ఇచ్చింది. దీంతో 11వ తేదీ సోమవారం నుంచి అక్కడ చంద్రుడు దర్శనమివ్వనున్నాడు. భారతదేశం, పాకిస్థాన్‌తో పాటు మరికొన్ని దేశాల్లో మరుసటి రోజున చంద్రుడు దర్శనమిస్తాడు. అందుకే సౌదీ తర్వాతి రోజు నుంచి మన దేశంలో ఉపవాస దీక్షలు ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మన దేశంలో 12వ తేదీ నుంచి మంగళవారం నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి.

## టీ-శాట్ సీఈఓగా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్ రెడ్డి

**హైదరాబాద్:**
తెలంగాణ స్కిల్, అకడమిక్ అండ్ ట్రైనింగ్ టి-శాట్ నెట్వర్క్ ఛానళ్ల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ఐటీ శాఖ అదనపు కార్యదర్శి కిరణ్ కుమార్, ఇతర సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి.. బాధ్యతలు తీసుకున్నారు. ప్రభుత్వ రంగ ఛానళ్లలో నెంబర్ వన్‌గా టీ-సాట్ ను తీర్చిదిద్దడమే లక్ష్యమని వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వ ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ఛానల్ విస్తరణ ఉంటుందని ఆయన తెలిపారు. ఇప్పటికే అకడమిక్, కాంపిటేటివ్ రంగాల్లో అందిస్తున్న సేవల్ని మరింత విస్తృతపర్చటం సహా.. విద్య, వైద్యం, వ్యవసాయం, శాస్త్ర, సాంకేతికత రంగాల్లోకి టి-సాట్ నెట్వర్క్ తీసుకెళ్తామని తెలిపారు, ప్రస్థుతం నడుస్తున్న నిపుణ, విద్యా ఛానళ్లకు అదనంగా మరిన్ని చానళ్లను తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తామన్నారు వేణుగోపాల్ రెడ్డి.ప్రభుత్వరంగ ఛానళ్లలో నెంబర్ వన్‌గా టీ-సాట్ ను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు వేణుగోపాల్‌రెడ్డి. తెలంగాణ స్కిల్, అకడమిక్ అండ్ ట్రైనింగ్ టి-శాట్ నెట్వర్క్ ఛానళ్ల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రజాప్రభుత్వ ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ఛానల్ విస్తరణ ఉంటుందని బిగ్‌టీవీ ఇంటర్వ్యూలో తెలిపారు. నిపుణ, విద్యా ఛానళ్లకు అదనంగా మరిన్ని చానళ్లను తీసుకువస్తామని తెలిపారు. బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి సీనియర్ జర్నలిస్ట్. జర్నలిజంలో ఆయనకు 17 సంవత్సరాల అనుభవం ఉంది. నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునూతల మండలం కొరటికల్ ఆయన స్వగ్రామం. విద్యార్థిగా ఉన్నపుడే ఆయన తెలంగాణ యూనివర్సిటీలో ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ క్రియాశీలకంగా వ్యవహరించారు.

## ఈ వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్!?

న్యూఢిల్లీ:
ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన ఎన్నికల పరిశీలకులతో కేంద్ర ఎన్నికల సంఘం సమావేశం అయింది. సీఈసీ రాజీవ్‌కుమార్, సీనియర్ ఎన్నికల అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన విధానంపై ఎన్నికల సంఘం పలు సూచనలు చేసింది. ఈ సమావేశంలో మొత్తం 2150 ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం ట్వీట్ చేసింది. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు ఈసీ ట్వీట్ చేసింది. మరోవైపు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పార్టీలు ఎన్నికల యుద్ధంలోకి దిగిపోయాయి. ఆయా పార్టీలు ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించేశాయి. బీజేపీ ఇప్పటికే 195 మందితో కూడిన తొలి జాబితాను ప్రకటించింది. అలాగే కాంగ్రెస్ కూడా 39 మందితో కూడిన ఫస్ట్ జాబితాను రిలీజ్ చేసింది. ఆదివారం తృణమూల్ కాంగ్రెస్ కూడా పబ్లిక్ మీటింగ్‌లో అభ్యర్థులను ప్రకటించి.. ప్రజలకు సీఎం మమత పరిచయం చేశారు. ఇలా ఆయా ప్రధాన పార్టీలన్నీ అభ్యర్థులను ప్రకటించి.. ప్రచారంలో దూసుకుపోతున్నాయి. ప్రధాని మోడీ కూడా దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారు. ఎన్డీఏ కూటమి 400 సీట్లకు పైగా గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇంకోవైపు ఇండియా కూటమి కూడా అధికారంపై ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడించాల్సిందే

**మొదటిపేజీ తరువాయి**

సాయంత్రం 5 గంటల్లోగా బహిర్గతపర్చాలని ఈసీకి స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడి చేయడానికి గడువును జూన్ 30 వరకూ పొడిగించాలంటూ ఎస్‌బీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం సోమవారం విచారణ జరిపింది. రాజకీయ పార్టీలకు రహస్యంగా నిధులు అందించడానికి వీలు కల్పించే ఎన్నికల బాండ్ల పథకాన్ని గత నెల 15న సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. వాటి ద్వారా పార్టీలకు అందిన సొమ్ము, ఇచ్చిన దాతల వివరాలను ఈ నెల 6లోగా ఎన్నికల సంఘానికి అందించాలని నాడు ఎస్‌బీఐని ధర్మాసనం ఆదేశించింది. ఈ క్రమంలో మరింత గడువు కావాలంటూ ఎస్‌బీఐ సుప్రీంను ఆశ్రయించింది. దాతలు, గ్రహీతల వివరాలను వేర్వేరుగా భద్రపర్చామని, వాటిని మ్యాచ్ చేసి వివరాలను ఇచ్చేందుకు మరింత సమయం కావాలని బ్యాంకు తరపు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తాజాగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎస్‌బీఐ తీరుపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. 'గత నెల ఇచ్చిన తీర్పు ప్రకారం విరాళాల వివరాలు వెల్లడిరచాలని మేం ఆదేశించాం. మీరు ఇలా అదనపు సమయం కోరుతూ మా దగ్గరకు రావడం చాలా తీవ్రమైన విషయం. మా తీర్పు స్పష్టంగా ఉంది. ఏ దాత నుంచి ఏ గ్రహీత ఎంత తీసుకున్నారన్న వివరాలను మ్యాచ్ చేసి మేం చెప్పమనలేదు. ఎన్ని బాండ్లను జారీ చేశారన్న వివరాలను ఉన్నది ఉన్నట్లుగా ఈసీకి ఇవ్వమని ఆదేశించాం. గత 26 రోజులుగా దీనిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు. ఆ సమాచారమేదీ మీరు చెప్పలేదు. మార్చి 12 సాయంత్రం పనిగంటలు ముగిసేలోగా దాతల వివరాలను మీరు ఈసీకి అందజేయాల్సిందే' అని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. అనంతరం ఆ వివరాలను బహిర్గతపర్చాలని ఈసీకి సూచించింది. బాండ్ల వివరాలు తెలియజేసేందుకు తాము మరింత సమయం ఇవ్వాలని ఎస్బీఐ తరఫున హరీష్ సాల్వే వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ డివై చంద్రచూడ్‌తో కూడిన ధర్మాసనం తిరస్కరించింది. రేపు ఈసీకి సమర్పించాలని, 15వ తేదీ లోపు సాయంత్రం 5 గంటల్లోపు ఎన్నికల సంఘం వెబ్ సైట్‌లో వివరాలు అప్ లోడ్ చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎస్బీఐ బాండ్ల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఎస్బీఐకి చెంప పెట్టు లాంటిదని సీనియర్ అడ్వకేట్ ప్రశాంత్ భూషణ్



అభిప్రాయ పడ్డారు. కోర్టు ఉత్తర్వులకు సంబంధించి ఎస్బీఐ చైర్మన్ అఫిడవిట్ చేయాలని కోరారు. కోర్టు ఉత్తర్వులు పాటించకకుంటే ధిక్కరణ చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. 2019 ఏప్రిల్ 12వ తేదీతో ఉన్న ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఎస్బీఐ తెలియజేయాల్సి ఉంది. ఎలక్టోరల్ బాండ్ కొనుగోలు చేసిన తేదీ, పేరు, బాండ్ విలువ, బాండ్ రిడీమ్ చేసుకున్న పార్టీ వివరాలు, తేదీ వెల్లడిరచాల్సి ఉంది. అందుకోసం ఎస్బీఐ సమయం కోరగా, సుప్రీం కోర్టు నిరాకరించింది

## కొత్త ఎన్నికల కమిషనర్ల నియామకంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పిల్

**మొదటిపేజీ తరువాయి**

ఎన్నికల కమిషనర్ల ఖాళీలను భర్తీ చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. సాధారణంగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కమిటీ .. కొత్త ఎన్నికల కమిషనర్లను నియమిస్తోంది. ఈ కమిటీలో ప్రధానితో పాటు లోక్ సభలో ప్రతిపక్ష నేత, కేంద్ర మంత్రి సభ్యులుగా ఉన్నారు. ప్రధాని మోదీ, కాంగ్రెస్ లోక్ సభా పక్ష నేత అధీర్ రంజన్ చౌధరి, కేంద్ర మంత్రి కొత్త కమిషనర్లు ఎంపిక చేయాల్సి ఉంది. అయితే ఈ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం తెలుపుతోంది. 2023లో ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పాటించాలని కోరుతోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఎన్నికల కమిషనర్ల నియామకంపై మధ్య ప్రదేశ్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు జయా ఠాకూర్ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారమే ఈ నియామకాలు చేపట్టాలని కోరారు.ఎన్నికల కమిషనర్ల నియామకాలపై 2023 మార్చిలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. ఈ ప్రక్రియపై పార్లమెంట్ లో చట్టం చేసే వరకు ప్రధాని, లోక్ సభ విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కలిసి సీఈసీ, ఈసీలను ఎంపిక చేయాలని ఆదేశాలు ఇచ్చింది. 2023 డిసెంబర్ లో ఎన్నికల కమిషనర్ల నియామకాలపై కేంద్ర కొత్తం చట్టం అమల్లోకి తీసుకొచ్చింది. ఈసీల ఎంపిక కమిటీలో సీజేఐ స్థానంలో కేంద్ర మంత్రికి స్థానం కల్పించింది. అయితే ఈ చట్టాన్ని ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించాయి. కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఎక్కవగా ఉంటే ఎన్నికల సంఘానికి స్వేచ్ఛ ఉండదని మండిపడ్డాయి. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేశాయి. దీనిపై ఏప్రిల్ లో సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది.

## పౌరసత్వ సవరణ చట్టం-2019 అమలుకు చర్యలు

**మొదటిపేజీ తరువాయి**

లోక్ సభ ఎన్నికలకు మరో నాలుగురోజుల్లో షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో.. అంతకంటే ముందే పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేయాలని కేంద్రం భావించింది.ఇటీవల కేంద్రహోంమంత్రి అమిత్ షా సైతం దీనిపై మాట్లాడారు. %జAA%పై లోక్ సభ ఎన్నికలకు ముందే నోటిఫికేషన్ విడుదలవుతుందని పేర్కొన్నారు. ఇది కూడా కాంగ్రెస్ పార్టీ నేతల వాగ్దానమేనని షా తెలిపారు. దేశ విభజన తర్వాత పొరుగు దేశంలో వేధింపులకు గురవుతున్న వారికి పౌరసత్వం కల్పిస్తామని వాగ్దానం చేసిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆ తర్వాత దానిని నుంచి వెనక్కి తగ్గిందన్నారు. సీఏఏ పేరు చెప్పి ముస్లింలను భయపెడుతున్నారని, నిజానికి దీనివల్ల ఎవరి పౌరసత్వానికీ ఇబ్బంది ఉండదని తెలిపారు. బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ లలో హింసకు గురై భారత్ కు వలసగా వచ్చిన ముస్లిమేతరులకు పౌరసత్వం ఇచ్చేందుకు తీసుకొచ్చిన చట్టం సీఏఏ అని అమిత్ షా వివరించారు. ఈ ప్రక్రియ అంతా ఆన్ లైన్ లోనే జరుగుతుంది. దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రధాని మోదీ.. దీనిపై కీలక ప్రకటన చేస్తారని సమాచారం.

## తమిళనాడులో రూ.100 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్

పుదుకోట్టై: తమిళనాడులోని పుదుకోట్టై జిల్లాలోని మిమిసాల్ గ్రామంలోని రొయ్యల ఫారంలో కస్టమ్స్ అధికారులు రూ.100 కోట్లకు పైగా విలువైన హాషీష్ ఆయిల్, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల మండపం సమీపంలో రూ.108 కోట్ల విలువైన 99 కిలోల హషీష్‌ను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. శ్రీలంకకు అక్రమ రవాణా చేసేందుకు రొయ్యల ఫారమ్‌లో హషీష్, గంజాయి వంటి డ్రగ్స్ పెద్ద మొత్తంలో సేకరించినట్లు సమాచారం అందిందని కస్టమ్స్ శాఖ అధికారి ఒకరు తెలిపారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సమీపంలోని వ్యక్తుల సమక్షంలో తాళం పగులగొట్టి హషీష్ ఆయిల్, గంజాయి నింపిన 48 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. పొలంలో విద్యుత్ సరఫరా లేనందున నిషేధిత పదార్థాన్ని సమీపంలోని కస్టమ్స్ కార్యాలయానికి తీసుకువచ్చారు. ఇక్కడ పరీక్షించిన అనంతరం బ్యాగులో నుంచి రూ.110 కోట్ల విలువైన 100 కిలోల హషీష్, రూ.1.05 కోట్ల విలువైన 876 గంజాయి బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ను నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) యాక్ట్ 1985, కస్టమ్స్ యాక్ట్ కింద స్వాధీనం చేసుకున్నారు.

# దేశ సాంకేతిక విప్లవంలో మహిళలే కీలకం

**మొదటిపేజీ తరువాయి**

ఇదే సమయంలో ప్రతిపక్షాల తీరును మోదీ తప్పుపట్టారు. నేను మహిళల సాధికారతపై మాట్లాడిన ప్రతిసారీ కాంగ్రెస్ వంటి పార్టీలు అవహేళన చేస్తుంటాయి. మోదీ పథకాలు క్షేత్రస్థాయి అనుభవాలకు లభించిన ఫలితాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం లక్‌పతి దీదీల విజయ గాథలను వెల్లడిరచారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలకు రూ.2,000 కోట్లు మూలధన సహాయ నిధిని అందించారు. దీంతోపాటు ఈ బృందాలకు రూ.8,000 కోట్లు విలువైన బ్యాంక్ రుణాలను అందించారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా 1,000 మంది మహిళలకు డ్రోన్లను పంపిణీ చేశారు. ఇప్పటికే వీటి వినియోగంపై వీరికి శిక్షణ ఇచ్చారు. ఈ పథకం కింద దాదాపు 15,000 స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు వ్యవసాయంలో వీటి వాడకంపై శిక్షణ ఇవ్వాలన్నది దీని లక్ష్యం. పంట పర్యవేక్షణ, ఎరువుల పిచికారీ, విత్తనాలు వేయటం వంటివి నేర్పిస్తారు.ముచ్చటగా మూడోసారి కేంద్రంలో బీజేపీ సర్కార్ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి తానే ప్రధానిగా బాధ్యతలు చేపడతానని.. మహిళలే ప్రాధాన్యతగా పథకాలు తీసుకొస్తామని స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హయాంలో మహిళల జీవితాలు దుర్భరంగా ఉండేవి. వారికి సాయం చేయడానికి బీజేపీ అన్నివిధాలా సహకరిస్తోంది. మరుగుదొడ్ల ఉపయోగం, శానిటరీ ప్యాడ్‌ల వాడకం, కలప, బొగ్గు వంటి వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు, బ్యాంకు ఖాతాల ఆవశ్యకత వంటి అనేక విషయాలను మహిళలకు వివరించాను. ఇలా చేసినందుకు నన్ను కాంగ్రెస్ వంటి పార్టీలు ఎగతాళి చేసి, అవమానించాయి. వివిధ ప్రభుత్వ పథకాల కింద రూ.8 లక్షల కోట్లకుపైగా మహిళలకు పంపిణీ చేశాం. మహిళలకు చిన్నపాటి సాయం చేసినా వారు ఇతరులకు సాయం చేస్తారనేది నా అనుభవంలో తెలుసుకున్నాను. తమ కుటుంబాల కోసం ఆలోచించే రాజకీయ నాయకులు ఈ అంశాల గురించి ఎప్పుడూ అర్థం చేసుకోలేరు' అని మోదీ విమర్శించారు. 'సశక్త నారీ`విక్షిత్ భారత్' కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక బృందాలకు బ్యాంకు రుణాలుగా దాదాపు రూ.8,000 కోట్లను మోదీ పంపిణీ చేశారు.



## సికింద్రాబాద్`విశాఖపట్టణం మధ్య మరో వందేభారత్

దేశంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలోనే 12న మంగళవారం దేశ వ్యాప్తంగా రూ.85,000 కోట్ల విలువైన 6 వేల ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. దీంతోపాటు దేశంలోని వివిధ స్టేషన్ల మధ్య 10 కొత్త వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. అయితే వీటిలో మన తెలుగు రాష్టాల్లోని సికింద్రాబాద్`విశాఖపట్టణం మధ్య నడవనున్న రెండో వందే భారత్ రైలును కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ఇది రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రారంభంకానున్న మూడో వందే భారత్ రైలు కావడం విశేషం. ఈ ట్రైన్ ఈనెల 13 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. ఈ రైలు వారానికి ఆరు రోజులు నడుస్తుంది. గురువారం మినహా, రెండు తెలుగు రాష్టాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య మెరుగైన కనెక్టివిటీని అందించనుంది. రైలు నంబర్ 20707 ట్రైన్ సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్ నుంచి ఉదయం 05:05 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 01:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మరో రైలు నంబర్ 20708 ట్రైన్ విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నం నుంచి మధ్యాహ్నం 02:35 గంటలకు బయలుదేరి రాత్రి 11:20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ వందే భారత్ రైలుతో పాటుగా 55 వన్ స్టేషన్`వన్ ప్రొడక్ట్ స్టాల్స్, 3 పీఎం గతిశక్తి కార్గో టెర్మినల్స్, 4 గూడ్స్ షెడ్స్, ఒక పీఎం జన్‌ఔషధీ కేంద్రం, 2 రైల్ కోచ్ రెస్టారెంట్లను ప్రధాని ప్రారంభించనున్నారు. దీంతోపాటు కాజీపేట్` బల్లార్షా, కాజీపేట్` విజయవాడ మధ్యన నిర్మిస్తున్న మూడో లైన్‌లో రెండు మార్గాల్లోని రెండు సెక్షన్లలో పూర్తయిన ట్రాక్‌లను ప్రారంభించనున్నారు. అయితే తెలుగు రాష్టాల్లో పలు పనుల ప్రారంభం సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ(పనీటతి), రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం ⁝ తెలంగాణ
12-3- 2024
www.ninadam.co.in

# నేషనల్ ప్రసూతి వైద్య సహాయక విజ్ఞానము ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభోత్సవం

### పాల్గొన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి




**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** సికింద్రాబాద్, గాంధీ మెడికల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వారి అద్వర్యంలో నేషనల్ midwifery ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గోన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు, ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ గారు మాట్లాడుతు మినిస్ట్రీ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కేంద్ర ప్రభుత్వ ఆమోదించిన 14 నేషనల్ midwifery ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లలో మన రాష్ట్రానికి 2 వుండటం అది కూడా ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ లో ఒకటి, ఫెర్నాండేజ్ కి ఒకటి వుండటం మన తెలంగాణ రాష్ట్రనికి గర్వకరణం అని చెప్పారు.దూర ప్రాంతాలు మరియు గ్రామీణ ప్రాంతాలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సంరక్షణ సవాళ్లలో నిపుణులు మరియు శిక్షణ పొందిన సిబ్బంది కొరతమాత్రమే కాకుండా అధిక సంఖ్యలో సిజేరియన్ ప్రసవాలు కూడా ఉన్నాయి అని పేర్కొన్నారు. 83 % ప్రసూతి మరణాలు మరియు నవజాత శిశువుల మరణాలను midwifery ద్వారా నివారించవచ్చని చేపారు. ఇది మన రాష్ట్రానికే లాభదాయకం కాకుండా ఇతర రాష్ట్రాల వారికి కూడా అందుబాటులో ఉండి దేశ లక్ష్యాలను చేరుకుంటుందని అని చేపడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజ నర్సింహ, ఆరోగ్య కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా జెడ్.చొంగ్తు, మెడికల్ డైరెక్టర్ డా.ఎన్.వాణి, డా.రవీందర్ నాయక్, వైద్య విధాన పరిషత్ డా.జె.అజయ్ కుమార్ మరియు ఆరోగ్య శాఖ సిబంధి పాల్గొన్నారు.


## ప్రజావాణి ఆర్జీల సత్వర పరిష్కారంపై

# ప్రత్యేక దృష్టి పెట్టాలి

### గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** ప్రజావాణి ఆర్జీల సత్వర పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాల యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను డిప్యూటీ మేయర్ కు విన్న విస్తూ అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లా డుతూ...నగరంలోని ప్రజలకు తమ సమ స్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు వచ్చిన విన్నపాలను వారం రోజుల్లోగా పరిష్కరించాలని అధికా రులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వ్యక్తిగత సమ స్యలపై ఎక్కువ విన్నపాలు వస్తున్నట్లు వివరించారు. సమస్య పరిష్కారం అయినట్లు అర్జీదారునికి లేఖ పూర్వకంగా తెలియ జేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ రాజేంద్రప్రసాద్ నాయక్, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, మరియు ఇతర ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

APGVB

హెడ్ ఆఫీస్: వరంగల్ - ప్రాంతీయ కార్యాలయం: ఖమ్మం
రఘునాధపాలెం బ్రాంచి-6245, సూర్యాపేట జిల్లా-508246.

### స్వాధీనతా ప్రకటన

రూల్-8(1) (స్థిరాస్తి కొరకు)

**Housing Loan A/c. No. 73139414593**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9 క్రింద సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రఘునాధపాలెం బ్రాంచి, సూర్యాపేట జిల్లా** అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోగా **ది.31-10-2022 నాటికి రూ.2,21,512/- (అక్షరాల రెండు లక్షల ఇరవై ఒక్క వేల ఐదు వందల పన్నెండు రూపాయలు మాత్రమే)** మరియు 02-11-2022 తేదీనుండి వడ్డీ తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు: **1) శ్రీ షేక్ బాజీ, తండ్రి: షేక్ నాగుల్ మీరా,** కిష్టాపురం (గ్రా), చింతలపాలెం (మం), సూర్యాపేట జిల్లా-508246. **2) శ్రీమతి షేక్ మీరాబీ, భర్త: షేక్ బాజీ,** కిష్టాపురం (గ్రా), చింతలపాలెం (మం), సూర్యాపేట జిల్లా-508246 మరియు **హామీదారులు: 1) శ్రీ షేక్ నాగుల్ మీరా, తండ్రి: ఖాశీం అలీ,** కిష్టాపురం (గ్రా), చింతలపాలెం (మం), సూర్యాపేట జిల్లా-508246. **2) షేక్ దస్తగిరి, తండ్రి: మస్తాన్,** కిష్టాపురం (గ్రా), చింతలపాలెం (మం), సూర్యాపేట జిల్లా-508246 వారిని కోరుతూ **ది.07-11-2022 తేదీ గల డిమాండ్ నోటీసు** జారీచేశారు.

రుణగ్రహీతలు / హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **06-03-2024న నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారని** రుణగ్రహీతలు / హామీదారులు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయిసొమ్ము **ది.29-02-2024 నాటికి రూ.2,32,777/- (అక్షరాల రెండు లక్షల ముప్పై రెండు వేల ఏడు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే)** + 01-03-2024 తేదీనుండి భవిష్య వడ్డీ & ఖర్చులు మొ॥నవి **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఎపిజివిబి)** వారి ఛార్జికి లోబడి ఉండునని ఇందుమూలముగా ప్రత్యేకించి రుణగ్రహీతలకు / చట్టబద్ధవారసులు / గ్యారంటర్లకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరణ**

**(12-05-2006 తేదీగల డాక్యుమెంట్ పట్టా సర్టిఫికెట్ నెం.B/237/2006 ప్రకారము శ్రీ షేక్ బాజీ, తండ్రి: నాగుల్ మీరా పేరునగల ఆస్తి).** నల్గొండ జిల్లా రిజిస్ట్రార్ యొక్క న్యాయపరిధిలో, సూర్యాపేట రెవెన్యూ జిల్లా, హుజూర్‌నగర్ సబ్ రిజిస్ట్రార్, చింతలపాలెం రెవెన్యూ గ్రామము & మండలం, సూర్యాపేట జిల్లా, సర్వే నెం. 381, 384, 387, 388, 389, 392, 419, 420, 421, 422, 425 & 500 నందు 242 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.628 ఖాళీ ఇంటి స్థలమునకు సంబంధించిన యావత్తు. **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** ప్లాట్ నెం.724 ఖాళీ స్థలము; **పడమర:** 33-0 అ॥ వెడల్పుగల రోడ్డు; **ఉత్తరం:** ప్లాట్ నెం.708 ఖాళీ స్థలము; **దక్షిణం:** ప్లాట్ నెం.710 ఖాళీ స్థలము.

**తేది : 06.03.2024** — సం/- అధీకృత అధికారి
**ప్రదేశం : రఘునాధపాలెం** — ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, ప్రభుత్వ ప్రాధాన్యత పథకాల సత్వర అమలు పై దృష్టి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



**నల్గొండ బ్యూరో, మార్చి 11(నినాదం న్యూస్):** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, ప్రభుత్వ ప్రాధామ్య పథకాల సత్వర అమలు పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన కోరారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి పీర్యా దులను స్వీకరించారు.ప్రజావాణిలో భాగంగా ఈవారం సైతం ఎప్పటిలాగే ఫిర్యాదుదారులు వారి వ్యక్తిగత సమస్యలు ,ఉద్యోగ, ఉపాధి, భూ ముల సమస్యలు, తదితర అంశాలపై ఫిర్యా దులను సమర్పించారు. ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను తన వద్దకు పిలిపించుకొని పిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద అర్హత ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకునే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను ఆయా శాఖలకు సంబంధించిన లబ్ధిదారుల కు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, అదేవిధంగా ఇతరులకు కూడా ఈ పథకం గురించి తెలియ జేసి వారు లబ్ధి పొందే విధంగా చూడాలని కల ెక్టర్ చెప్పారు. ఎన్నికలకు సంబంధించి ఉద్యోగుల డేటాను తక్షణమే సమర్పించాలని అన్నారు. టి-ఎస్ఐ పాస్, డిఐపిలిసి కింద వచ్చిన దరఖా స్తులపై కలెక్టర్ సమీక్షించారు. టీ-ఎస్ ఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులన్నింటిని ఆయా శాఖలు సకాలంలో పరిశీలించి అనుమతులు ఇస్తుండగా నిర్దేశించిన సమయంలో అమ్మట్లు ఇవ్వడంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని కోరారు డిఐపిసి కింద ఎస్.సి, ఎస్.టి యూనిట్లకు సుమారు 56 దరఖాస్తులు రాగా, వాటన్నిటిని పరిశీలించి సిద్ధం గా ఉంచడం జరిగిందని, రవాణా శాఖ అను మతి వచ్చిన తర్వాత వాటికి మంజూరు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓడి. రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** అంతర్జా తీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని సోమవారం జిహెచ్ ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన వేడుకల్లో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ గారు మాట్లాడుతు నగరం నిద్ర లేవకముంధే విధుల్లోకి చేరి వీధులను అందంగ తీర్చిదిద్దుతున్న శానిటేషన్ కార్మికులు, 15 మంది శానిటేషన్ కార్మికులకు సన్మానం చేశారు. శానిటేషన్ కార్మికులతో సహా పంక్తి భోజనం చేసారు. అధే విధంగ మన సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం మహిళాలకు పథకాల ద్వార చాల ప్రాధాన్యత ఇస్తున్నారు అని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోజ్, అడిస్షనల్ కమీషనర్ నళిని పద్మావతి, గీతా మాధురి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.



## పంజాబ్ & సింద్ బ్యాంక్

(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
ఎల్.బి. నగర్ బ్రాంచ్, హైదరాబాద్-500074.
ఫోన్: 040-42007611, ఇ-మెయిల్: h1361@psb.co.in

### ఇ-వేలం అమ్మకం ప్రకటన

**స్థిరాస్తి అమ్మకానికి ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు రూల్స్ క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం. SARFAESI చట్టం 2002 క్రింద అధీకృత అధికారిచే దిగువ తెలిపిన ఆస్తి **లాంఛనప్రాయ స్వాధీనతను** అనుసరించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద **తేది: 03.07.2023** నాటి నోటీసు ప్రకారం **పంజాబ్ & సింద్ బ్యాంక్** యొక్క సెక్యూర్డ్ రుణాలు **రూ. 27,34,961.17** మరియు తేది: 30.06.2023 వరకు వడ్డీ, చార్జీలు మరియు వ్యయం మొ॥గు॥ వాటితో సహా + దానిపై భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు చార్జీలు మొదలైన వాటిని **శ్రీ జలంగి విశ్వనాథ్ & శ్రీమతి జలంగి మంగమ్మ ప్రతినిధిగా రుణగ్రహీతలు మరియు హామీదారు: శ్రీ [illegible]** నుండి రాబట్టుకునేందుకు దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నవో అవే ప్రాతిపదికన" విక్రయించుటకు తేది: 26.03.2024న సా. 4.00 గం.ల లోగా **https://www.bankeauctions.com** ద్వారా ఎలక్ట్రానిక్ విధానములో ఆఫర్లు కోరబడుచున్నవి.

| | |
|---|---|
| తనఖాపెట్టబడిన ఆస్తుల తనిఖీ తేది & సమయం | 22.03.2024న ఉ॥ 11.00 నుండి సా॥ 04.00 గం॥ల వరకు |
| ధరావత్తు మరియు పత్రములు దాఖలుకు ఆఖరి తేది & సమయం | 26.03.2024న సా॥ 4.00 గం॥ల వరకు |
| ఇ-వేలం/అమ్మకపు తేది & సమయం | 28.03.2024న ఉ॥ 11.00 గం॥ నుండి మ॥ 12.00 గం॥ల వరకు |

**స్థిరాస్తి వివరణ**

| ఆస్తి వివరణ (లభించిన వివరముల ప్రకారం) | రిజర్వు ధర (రూ.) లక్షలలో | ధరావత్తు (రూ.) లక్షలలో | బిడ్డు పెంపుదల మొత్తము |
|---|---|---|---|
| రిజిస్ట్రేషన్ ఉప జిల్లా వనస్థలిపురం క్రింద ముంగనూర్ గ్రామ పంచాయతీ క్రింద రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, ముంగనూర్ గ్రామంలోని సర్వే నెం. 66లో 150 చ.గ.లు లేదా తత్సమానమైన 125.41 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 7 (పడమటి భాగము)లో 1198 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి రూఫ్ కలిగిన యావదాస్తి, సరిహద్దులు: ఉత్తరం: 60' వెడల్పు రోడ్, దక్షిణం: 25' వెడల్పు రోడ్, తూర్పు: ప్లాట్ నెం. 7 (తూర్పు భాగము), పడమర: ప్లాట్ నెం. 6. (సేల్ డీడ్ నెం. 3771/2014, తేది: 11.09.2014 ప్రకారం ఆస్తి శ్రీ జలంగి విశ్వనాథ్ పేరున కలిగియున్నది). | రూ. 58.30 లక్షలు | రూ. 5.83 లక్షలు | రూ. 10,000/- |

**గమనిక:** అయితే పై ఆస్తుల కొలతలు వేలములో పాల్గొనే ముందు రెవెన్యూ అధికారుల వద్ద గల రికార్డుల నుండి సైట్ వద్ద బిడ్డర్లచే పరిశీలించుకోవచ్చును.

**నియమ నిబంధనలు:** 1) సదరు ఇ-వేలమును "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" మరియు "ఏది ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదికన నిర్వహించబడును. 2) అధీకృత అధికారి సమాచారం మరియు పరిజ్ఞానం మేరకు ఆస్తులపై ఎటువంటి ఆక్రమణలు లేవు. అయినప్పటికి కాగోరు బిడ్డర్లు వారి బిడ్ దాఖలుకు ముందు ఆస్తిపై వర్తించు క్లెయిములు/హక్కులు/బకాయిలు మరియు వేలమునకు ఉంచిన ఆస్తి/ల యొక్క టైటిల్, కాకట్టు రుణభారములకు సంబంధించి వారి సొంత స్వతంత్ర విచారణ జరుపుకోవలెను. ఏదేని థర్డ్ పార్టీ క్లెయిములు/హక్కులు/బకాయిల కొరకు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ ఎటువంటి బాధ్యత వహించరు. 3) బిడ్ దాఖలుకు ముందు ఆస్తుల మరియు స్పెసిఫికేషన్ల గురించి బిడ్డర్లు తనిఖీ చేసుకొని, వారంతట వారే సంతృప్తి చెందుట బిడ్డర్ల బాధ్యత. వేలమునకు ఉంచిన ఆస్తి/ల తనిఖీ పైన తెలిపిన తేదీన మరియు సమయాన సైట్స్ వద్ద కాగోరు బిడ్డర్లు అనుమతించబడతారు. 4) బయానా డిపాజిట్ చేసిన మరియు లాగిన్ ఐడి కల్పనలో సహాయం, అప్‌లోడింగ్ డేటా, బిడ్ దాఖలు, ఇ-బిడ్డింగ్ ప్రక్రియ, పై శిక్షణ, వగైరా కొరకు కాగోరు బిడ్డర్లు **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ధరణి కృష్ణ, ఫోన్ నం. 9948182222,** హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి support@bankeauctions.com పై సంప్రదించవచ్చును మరియు ఆస్తికి సంబంధించి ఏదేని విచారణ కొరకు **శ్రీ సునీల్ పన్వార్, చీఫ్ మేనేజర్ పంజాబ్ & సింద్ బ్యాంక్, ఎల్‌బి, హైదరాబాద్,** సంప్రదించవలసిన అధికారి మొబైల్ నెం. **9855227889,** ఇ-మెయిల్: **h1361@psb.co.in** పై పనిదినములలో కార్యాలయ వేళల్లో సంప్రదించవచ్చును. 5) చెల్లుబాటగు యూజర్‌ఐడి/పాస్‌వర్డ్ కలిగిన మరియు వారి వ్యాలెట్‌లో బయానా చెల్లింపు రుజువు కలిగిన కొనుగోలుదారులు మాత్రమే ఆన్‌లైన్ వేలములో పాల్గొనుటకు అర్హులు. 6) ఆన్‌లైన్ ద్వారా **26.03.2024న సా. 04.00 గం॥లలోగా** రిజర్వు ధర కంటే తక్కువ కాకుండా బిడ్లు దాఖలు చేసిన ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనుటకు అర్హులు. పై ఆస్తుల ఇ-వేలం బిడ్డర్ల మధ్య ఇంటర్‌సే బిడ్డింగ్ రూపములో పైన తెలిపిన షెడ్యూల్ చేసిన తేదీన మరియు సమయాన కచ్చితముగా నిర్వహించబడును. బిడ్డర్లు కాలము **"బిడ్డు పెంపుదల మొత్తం"** క్రింద తెలిపిన మొత్తమును గుణాంకాలలో వారి ఆఫర్లు మెరుగుపరుచుకోవచ్చును. వేలము ముగింపు సమయమునకు ఆఖరి 5 ని॥లలో బిడ్డు వేసినచో ముగింపు సమయం ఆటోమెటిక్‌గా 5 ని॥లు (ప్రతి 5 ని॥ల పొడిగింపుకు కనీసం మూడింటికి లోబడియుండును) పొడిగించబడును. ఆన్‌లైన్ వేలం ముగింపు సమయాన అత్యధిక బిడ్ (రిజర్వు ధర కంటే తక్కువ కాకుండా) దాఖలు చేసిన బిడ్డరు గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడును మరియు అట్టి సమాచారం ఎలక్ట్రానిక్ విధానము ద్వారా జారీ చేయబడును. అది అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ఆమోదమునకు లోబడియుండును. 7) గెలుపొందిన బిడ్డరు యొక్క బయానా (ఇఎండి) అమ్మకము ప్రతిఫలములో భాగంగా సర్దుబాటు చేయబడును మరియు గెలుపొందని బిడ్డర్లకు వారి బయానా వాపసు చేయబడును. బయానాకు ఎటువంటి వడ్డీ రాదు. గెలుపొందిన బిడ్డరు అమ్మకం ధరలోని 25%ను ఇంతకుముందే చెల్లించిన బయానాను సర్దుబాటు చేసుకొని అధీకృత అధికారిచే బిడ్డు ధర అంగీకరించిన 48 గం॥లలోగా **RTGS/NEFT** ద్వారా అకౌంట్ ఇఎండి అకౌంట్ నం. **13615039026001, IFSC Code:- PSIB0021361,** ఖాతా పేరు: సండ్రీ క్రెడిటార్స్ ఫండ్స్/అస్సెట్స్ ఇన్ ట్రాన్స్‌ఫర్, బ్రాంచ్: పంజాబ్ & సింద్ బ్యాంక్, ఎల్.బి. నగర్ బ్రాంచ్ ఖాతాకు డిపాజిట్ చేయవలెను మరియు అమ్మకము ధరలోని మిగిలిన 75%ను అధీకృత అధికారి ఏకైక విచక్షణ మేరకు మరియు వ్రాతపూర్వకముగా అంగీకరించి, సదరు పొడిగించిన కాలవ్యవధిలోగా లేదా అమ్మకము యొక్క 15 రోజులలోగా చెల్లించవలెను. గెలుపొందిన బిడ్డరు చెల్లింపు చేయుటలో విఫలమైనచో బిడ్డరుచే ఇంతకుముందు డిపాజిట్ చేసిన మొత్తము జప్తు చేయబడును మరియు ఆస్తి తిరిగి వేలం వేయబడును మరియు విఫలమైన బిడ్డరు ఆస్తి/మొత్తముకు సంబంధించి ఎటువంటి క్లెయిము/హక్కులను కోల్పోవుదురు. 8) కాగోరు అర్హత గల బిడ్డర్లు ఇ-వేలం తేదీ కంటే ముందు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఆన్‌లైన్ ఇ-వేలం శిక్షణను పొందవచ్చును. 9) అధీకృత అధికారి/బ్యాంకుగాని లేదా మెస్సర్స్ సి1 ఇండియాగాని ఎటువంటి నెట్‌వర్క్ ప్రాబ్లముకు బాధ్యత వహించరు మరియు కాగోరు బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనుటకు నాణ్యతగల సాంకేతిక పరికరములను కలిగియుండవలెను. 10) కొనుగోలుదారు వర్తించు స్టాంపు డ్యూటీలు/అదనపు స్టాంపు డ్యూటీ/బదిలీ చార్జీలు, రుసుములు వగైరా వంటివి భరించవలెను మరియు అన్ని చట్టబద్ధ/చట్టబద్ధయేతర బకాయిలు, పన్నులు, అసెస్‌మెంట్ రేట్లు, చార్జీలు, ఫీజులు వగైరా వంటివి కూడా భరించవలెను. 11) అధీకృత అధికారి అత్యధిక ఆఫరును అంగీకరించుటకు కట్టుబడి ఉండరు మరియు అధీకృత అధికారి ఎటువంటి కారణము తెలుపకనే వేలమును వాయిదా వేయు/నిలిపివేయు/రద్దుచేయు లేదా అన్ని లేదా ఏదేని ఆఫరు(లు)ను తిరస్కరించుటకు లేదా అంగీకరించుటకు పూర్తి హక్కు కలదు. 12) బిడ్డర్లు ఇ-వేలములో భాగముగా వారి బిడ్లు దాఖలుకు ముందు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com పై లభించు వేలము యొక్క సవివరమైన నియమనిబంధనలను దర్శించవలసిందిగా సూచించబడుతున్నారు.

**స్టాట్యుటరి ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద చట్టబద్ధ నోటీసు**

పైన తెలిపిన తేదీన ఇ-వేలము అమ్మకము నిర్వహించుట గురించి సదరు రుణము యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లుకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

**SARFAESI రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద చట్టబద్ధ ప్రకటన**

ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 26.03.2024 లేదా ఆలోగా పైన తెలిపిన విధముగా మొత్తమును చెల్లించవలసిందిగా రుణగ్రహీత/హామీదారులను కోరడమైనది, విఫలమైనచో బ్యాంకువారు SARFAESI చట్టము, 2002లోని నిబంధనల ప్రకారం ఆస్తిని విక్రయించెదరు.

**తేది: 12.03.2024, ప్రదేశం: హైదరాబాద్** — అధీకృత అధికారి, పంజాబ్ & సింద్ బ్యాంక్

## కూలీల ఆటోను ఢీ కొట్టిన టిప్పర్.. 17 మందికి తీవ్ర గాయాలు..

**పరకాల మార్చి 11 (నినాదం న్యూస్) :** పరకాల పట్టణ కేంద్రంలోని దళిత వాడకు చెందిన సుమారు 17 మంది మహిళలు రోజువారీ కూలీ పనులరీత్యా పరకాల పట్టణం నుండి భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పోచంపల్లి గ్రామంలోని రైతుల వద్ద కూలీ పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో పరకాల సమీపంలో రూపురెడ్డిపల్లి గ్రామం దాటుతుండగా అతివేగంగా వస్తున్న టిప్పర్ రూపురెడ్డిపల్లి గ్రామం మూలమాలువు వద్ద కూలీలు ప్రయాణిస్తున్న ఆటోను డికొట్టగా, ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలకు తీవ్ర గాయాల పాలయ్యారు , పరకాల పట్టణంలోని సివిల్ ఆసుపత్రికి చేరుకున్న క్షతగాత్రులని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలపడం జరిగింది. కూలీలను పరామర్శించిన వారిలో పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను, మంద నరేష్, మడికొండ మహేష్, బొచ్చు రాజశేఖర్, బొచ్చు దామోదర్ తదితరులు ఉన్నారు.



**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JDUGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.**

SUCCESSION O.P.NO: 28 OF 2024

1.Sri. Nallavoni Suresh Babu
S/o Late N. Gangappa,
Aged about:47, Occ: Pvt.Service
R/o H.No.8-3-228/1124,
Rahamathnagar, Yousfguda,
Hyderabad-5000 45.

2.Smt.Gonela Suvarna
D/o. Late.N.Gangappa and
W/o. Gonela Upendram
Aged about:42 years, Occ: Pvt. Service
R/o.H.No.6-97, Teachers Palem, Palem,
Mahaboobnagar, Telangana -509215.
.... Petitioner

**AND**

1.All Concerned
2.Department of Post,
Ministry of Communication,
Government of India Having its branch at S.R. Nagar Rep by its Post Master, Hyderabad-5000 38.
.....Respondents

To,
1.Respondent No.1
All Concerned
2. Respondent No.2
Department of Post, Ministry of Communication, Government of India, Having its branch at S.R. Nagar Rep by its Post Master, Hyderabad-5000 38.

Whereas the Petitioners namely Sri. Nallavoni Suresh Babu and Smt. Gonela Suvarna have filed the above OP for granting of Succession Certificate by declaring them as successor of Late Late.N.Gangappa under Indian Succession Act in respect of the amount mentioned in the Schedule of the O.P against All concerned and Department of Post, Ministry of Communication, Government of India Having its branch at S.R. Nagar rep by its Post Master, Hyderabad-5000 38.

The Hon'ble Court was pleased to order for publication to all concerned. Therefore All concerned who have any claim or objection against the petitioners claim are hereby summoned to appear before the Hon'ble I Senior Civil Judge, City Civil Courts, Hyderabad in person or by a pleader on 04-04-2024 at 10.30 A.M and further you are hereby directed to file your objections/claims and to produce the relevant documents in your support, otherwise the above case will be heard and determined on merits and in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
Ch. VENKAT
Advocates,
Flat No. 103,
Dr. K.L. Rao Residency,
Vidyanagar,
Hyderabad-500 044

**IN THE COURT OF THE HON'BLE IV ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT L.B. NAGAR**

O.S.NO. 623 OF 2022

**Between: -**
Mohd. Akbar, S/o. Mohammed Ali
...Plaintiff

**AND**

Mr. Mohd Ali S/o. Late Maqdoom Ali
...Defendants

To,
Mr. Mohd Ali, S/o. Late Magdoom Ali Aged about: 43 years, Occ: Business, R/o. Qayam Nagar, M.M. Pahadi, Attapur Village, Rajender Nagar, R.R. Dist, T.S.

**NOTICE**

Please take notice that the above-named Plaintiff has filed the above said Suit and you were arrayed as Defendant in the above said Suit in OS No.623 of 2022 and that the said Suit is posted on 08.04.2024. Hence, you are hereby directed to appear before the above said Hon'ble Court on 08-04-2024 at 10.30 A.M cither in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

**(BY ORDER OF THE COURT)**
M/s.Suresh Shiv Sagar,
Advocate,
(Off: 5-9-58, Gupta Estates,
Ground Floor,
Basheer Bagh 'X' Roads,
Hyderabad.)

## బాధితుల అండగా ప్రజావాణి కార్యక్రమం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 11 (నినాదం న్యూస్) :** బాధితులకు అండగా ప్రజావాణి కార్యక్రమం నిలుస్తుందని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. సోమవారం ప్రజా వాణి కార్యక్రమానికి 10 ఫిర్యాదులు అందాయని అన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు స్పందిం చిన ఆయన అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. భార్యాభర్తలు సమస్యలను అధిగమించి మంచి తల్లిదండ్రులుగా నిలవాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలిపారు.

# విజయవంతమైన ఎన్‌హెచ్ఆర్‌సి స్టేట్ కాన్ఫరెన్స్

- ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా 33 జిల్లాల సమావేశం - రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య దిశా నిర్దేశం
- ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొఫెసర్ డాక్టర్ బి. విజయలక్ష్మి, ప్రొఫెసర్ చెన్నప్ప




**హైదరాబాద్: మార్చి 11(నినాదం న్యూస్):** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ స్టేట్ కాన్ఫరెన్స్ ఉస్మానియా యూనివర్సిటీ ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఎం వి హాల్ లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య అధ్యక్షతన 33 జిల్లా కమిటీల పరిచయ సమావేశం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయ 'లా' డిపార్ట్మెంట్ హెడ్ అండ్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ బి విజయలక్ష్మి, కామర్స్ డిపార్ట్మెంట్ డీన్ ప్రొఫెసర్ డి.చెన్నప్ప, రిటైర్డ్ ఏఎస్పి వి సదానందరెడ్డి, తెలంగాణ హైకోర్టు ఏజీపీలు ఎం గౌతమ్ కుమార్, వంశీకృష్ణ, జాతీయ మానవ హక్కుల కమిటీ నేషనల్ వైస్ చైర్మన్ న్యాయవాది కదిరి రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రొఫెసర్ డాక్టర్ బి విజయలక్ష్మి మాట్లాడుతూ మానవ హక్కులు ఉల్లంఘన జరగకుండా ఉండాలంటే ప్రతి పౌరుడు సమాజంలో తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకొని చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఈ దేశాన్ని ఒక గొప్ప సమాజంగా నిర్మించుకోవచ్చని అన్నారు. అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ నిర్మాణ ప్రక్రియను అభినందించారు. నేషనల్ ఫౌండర్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ కార్యవర్గానికి జిల్లా కమిటీల కార్యవర్గాలకు దిశా నిర్దేశం చేస్తూ ఒక బలమైన లీగల్ ప్రొసీజర్ తో ప్రోటోకాల్ సిస్టంతో పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం తమ సంస్థ ఏర్పడిందని అన్నారు. 12 రాష్ట్ర కమిటీలతో పాటు తెలంగాణలో దాదాపు అన్ని జిల్లా కమిటీలను పూర్తి చేసామని అన్నారు. అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం ఒక బలమైన వేదికను నిర్మించి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు జాతీయ మానవ హక్కుల కమిటీ పని చేస్తుందని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రభుత్వాల అభివృద్ధి ఫలాలు పేద ప్రజలకు అందే విధంగా తమ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ను మానవ హక్కుల కమిషనర్లను వెంటనే నియమించాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ నాయకులు ఆర్కే ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాటి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీదింటి శివవీర్, రాష్ట్ర కార్యదర్శులు తోట రాజయ్య, గూడూరు మాంచాలక్క, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు శ్రీరాముల రమేష్, సయ్యద్ కలీం, ప్రచార కార్యదర్శి బేతు శ్రీనివాస్ అధికార ప్రతినిధి యాదయ్య గౌడ్, రాష్ట్ర ఈసీ సభ్యులు దయ్యాల సదయ్య, రామిండ్ల తిరుపతి, ఎండి సమి, రమేష్ నాయక్, శ్రీనివాస్ యాదవ్, భాస్కర్ రావు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు భరత్ రాజ్, గ్రేటర్ వరంగల్ అధ్యక్షురాలు బాలినే లక్ష్మి , 33 జిల్లాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, జిల్లా కమిటీల సభ్యులతో పాటు న్యాయవాదులు, పాత్రికేయులు,సామాజిక ఉద్యమకారులు పాల్గొని సభను విజయవంతం చేశారు.



నినాదం

# సంపాదకీయం

## అధికారమే అన్ని పార్టీల లక్ష్యం!

దేశంలో రాజకీయాల తీరు మారుతోంది. అధికారమే లక్ష్యంగా ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. రాజకీయ నాయకులు కూడా తమకు ఎక్కడ అనుకూలమో అక్కడ చేరుతున్నారు. అధికారమే పరమావధిగా నేతలు పావులు కదుపుతున్నారు. తెలంగ్నాణలె ఎన్నికైన ప్రజాప్రతినిధులంతా అధకార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఓటమి చెందిన లేకుంటా ఇంతకాలం రాజకీయంగా అవకాశం కోల్పోయిన వారంతా బిజెపిలో చేరుతు న్నారు. ఎపిలో బిజెపితో పొత్తుకోసం వెంటపర్లాడిన టిడిపి`జనసేన కూటమి ఎట్టకేలకు ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామ్యం అయ్యింది. మొత్తంగా రాజీయ నాయకులు గెలుపు ఎలా అన్న సూత్రం ఆధారంగా తమ రాజకీయాలను నెరపుతున్నారు. అయితే ప్రజలు సచ్ఛీల రాజకీయాలను కోరుకుంటున్నారు. బతకడానికి అవకాశాలు కలిగేలా పాలన చేసే నేతలు రావాలని ఆశిస్తున్నారు. ప్రజలకు కావాల్సింది సమస్యలను పరిష్కరించడం.. శాంతిభద్రతలను పరిరక్షించడం..అవినీతికి దూరంగా ఉండడం ముఖ్యం. ప్రజలు విజ్ఞులు. రాజకీయ నేతలను మించి ఆలోచన చేయగలరు. రాజకీయ నేతలు అదేపనిగా తాయిలాలు ఎందుకు ఇస్తున్నారో తెలుసుకోగలరు. చిత్తశుద్ధితో పనిచేస్తున్నారా లేదా తెలుసుకోగలరు. అందుకే ఎప్పుడైనా ఫలితాలు ప్రజల విజ్ఞతకు దర్పణంగా చూడాలి. వారు విచక్షణతో వేసిన ఓటుగా భావించాలి. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా అన్నాహజారే స్ఫూర్తితో అవినీతికి వ్యతిరేకంగానే రాజకీయాల్లోకి వచ్చారు. ఢల్లీలో కొత్తగా ప్రయోగాలు చేయడానికి ఏమీలేకున్నా సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చారు. దాని ప్రభావం పంజాబ్‌పై పడిరది. సాగుచట్టాలపై మొండి వైఖరి కారణంగా పంజాబ్‌లో బిజెపి భారీ మూల్యం చెల్లించుకుందనే చెప్పాలి. అయితే పన్నుల రూపంలో వసూలు చేస్తున్న ఆదాయాన్ని పాలకులు సంక్షేమం పేరిట అప్పనంగా నగదుబదిలీలు, ఉచిత పంపిణీ పథకాలతో ప్రజలను ఓట్ల యంత్రాలుగా మారుస్తున్నారు. ఈ విషయంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఢల్లీ ముందంజలో ఉంది. తాత్కాలికంగా ఇది మంచి ఫలితమే ఇచ్చినా అభివృద్ధికి నిరోధకంగా తయారవుతుందని గుర్తించాలి. ఇకపోతే యూపిలో యోగి ఆదిత్యనాథ్ రాకుముందు ఉన్న యూపికి..నేటి యూపికి భారీ తేడాను గమనించవచ్చు. ఎస్పీ కాలంలో అక్కడ గూండారాజ్యం కొనసాగింది. ములాయం సిఎంగా ఉన్నప్పుడు, అఖిలేశ్ యాదవ్ సిఎం అయిన తరవాత కూడా ఇదే కొనసాగింది. గుండాలు తమ ఇష్టం వచ్చినట్లుగా రాజ్యాన్ని ఏలారు. యూపిలో పాలనపై దృష్టి పెట్టిన యోగి గూండాలను నిర్దాక్షిణ్యంగా అణచివేశారు. అక్రమార్కులకు సింహస్వప్నంగా నిలిచారు. శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇచ్చారు. గ్రామాల్లో ప్రజలు నిర్భయంగా తమ పనులు చేసుకునే విధంగా పాలనను తీర్చి దిద్దారు. రేపులు, దందాలు చేసే వారిని అణచివేశారు. ఈ క్రమంలోనే ప్రజలు మరోమారు యోగికి పట్టం కట్టారని తెలుసుకోవాలి. ప్రజల పాలనను మరచి ఇప్పుడు ప్రశాంత్ కిశోర్ లాంటి వారిపై ఆధారపడి గెలుపు ఎలా అనే సూత్రాన్ని పాటించాలనుకునే వారికి ప్రజలు ఎప్పటికప్పుడు బుద్ధ ఇచెబుతూనే ఉన్నారు. నిజానికి ప్రజలకు కావాల్సింది ఇది కాదు. వారికి ప్రశాంత జీవనం, బతకడానికి అవకాశాలు కావాలి. ప్రజలను ప్రేమతో,పనులతో గెలవాల్సిన పాలకులు ఎదుటి వారిని శత్రువులుగా చూస్తున్నారు. సవాళ్లు విసురుతున్నారు. అభివృద్ధి, పాలన తదితర అంశాలనే ప్రధానంగా దృష్టి సారిస్తే ప్రలజు తప్పకుండా ఆదరిస్తారు. అయినా కాంగ్రెస్ తన రాజకీయాల తీరును మార్చుకోవడం లేదు,. అధికార బిజెపి తప్పులను ఎత్తిచూపి తాము ఎలా ముందుకు పోవాలనుకుంటున్నామో..ప్రత్యామ్నాయం ఎందుకో చెప్పడం లేదు. కొడుకు, కూతురు మాత్రమే కాంగ్రెస్ అన్న విధానంలో ఉన్న సోనియా తీరు ప్రజలకు రుచించలేదు. అందుకే వారు ఎక్కడ ప్రచారం చేసినా కాంగ్రెస్ ఓటమి పొందుతోంది. ఇండియా కూటమి కూడా బలంగా అడుగులు వేయడం లేదు. బెంగాల్లో తృణమూల్ ఒంటరి పోరాటం చేస్తామని ప్రకటించింది. ఇది కాంగ్రెస్‌పై నమ్మకం లేకనే అని తెలుసుకోవాలి.ప్రతిఎన్నికల్లో గెలుపోటములు సమజమే అయినా గెలిచిన వారి ప్రత్యేకతను మాత్రమే చర్చించాలి. ఇదే క్రమంలో జాతీయ కాంగ్రెస్ తిరుగులేని పతనాన్ని లిఖించుకుంది. తాజా ఎన్నికల ఫలితాలతో దేశంలోనే కాంగ్రెస్ ఒక అప్రధాన రాజకీయ శక్తిగా మిగిలిపోయింది. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవాన్ని పునరుద్ధరించేందుకు చేస్తున్న ప్రయత్నా లు ఫలించడంలేదు. ఇండియా కూటమి పెట్టినా పెద్దగా ముందుకు కదలడం లేదు. ఇందుకు కారణాలను వారే విమర్శ చేసుకోవాలి. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ పునరుజ్జీవానికి ఎంతగా ప్రయత్నం చేసినా ప్రజలను ఆకట్టుకోలేక పోయారు. అంటే ప్రజలు నమ్మగలిగేలా వారి ప్రయత్నాలు లేవనే చెప్పాలి. పదేళ్ల యూపిఎ పాలనలో మన్మోహన్‌ను కీలుబొమ్మ ప్రధానిగా పెట్టుకున్న సోనియా,రాహుల్ లు అవినీతిలో మునిగి తేలారు. గత పదేళ్ల యూపిఎ పాలనతో పోలిస్తే మోడీ పదేళ్ల పాలన వెయ్యిరెట్లు మెరుగన్న భావనలో ప్రజలు ఉన్నారు. గతంలో తమ పాలనలో ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంలో కాంగ్రెస్ విఫలమయింది. తత్ఫలితంగానే అధికారాన్ని మళ్లీ కైవసం చేసుకోలేక పోయింది. అందుకే ప్రస్తుత నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ జాతీయ రాజకీయాలలో ప్రధాన శక్తి కావడం అసంభవమనే చెప్పాలి. ప్రజలతో మమేకం కావడం ద్వారా వారి మనసులను గెలుచునే రాజకీయాలు చేయాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు. ప్రజలను నమ్మించేలా కార్యక్రమాలు ఉండాలి. కార్యాచరణ ఉండాలి. అప్పుడే విజయానికి చేరువ అవుతారు.

## గిరిజనులు పాలితులేనా..

# పాలకులయ్యేదెప్పుడు..

గిరిజనులకు అన్ని రంగాలలో దక్కాల్సిన వాటా దక్కలేదు. దేశంలో వలస భారతమంటే అది గిరిజనుల కన్నీటి భారతమేనని చెప్పాలి. దేశంలో 18% శాతానికి పైగా ఉన్న గిరిజనుల కులగణన ఇప్పటికీ జరగలేదు. కులగణన చేయాలన్న గిరిజనుల డిమాండ్ ను నెహ్రు, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ మొదలుకొని నేటి ప్రధాని మోదీ వరకు అందరూ పక్కన పెట్టారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామన్న రాహుల్ గాంధీ చెప్తున్నారంటే కుల గణన డిమాండ్ ఇంత కాలం పాలకులు ఎంతలా తొక్కిపెట్టారో గిరిజనులకు బాగా అర్థం అయింది. ఇంతకంటే దారుణం మరొకటి లేదు, బి.జె.పి, కాంగ్రెస్, సి.పి.ఎం. సిపిఐ పార్టీలు మాత్రమే కాదు దేశంలోనే అన్ని రాష్ట్రాల్లోని పాలకులదే అదే రీతి.గిరిజనుల అభ్యున్నతికి పాటుపడకపోగా గిరిజన (గ్వార్) కులాలన్నీ ఐకమత్యంగా ఉండవని, ఎప్పటికి కలవబోవు అని, గిరిజనులు సమీకృతం కాకుండా కొన్ని పాలక పక్షాలు విష ప్రచారం చేస్తూ వచ్చాయి. దీన్ని తిప్పికొట్టి గిరిజనులంతా ఒక్క తాటి పై నిలిచి కుల గణన చేసి చట్ట సభల నుంచి స్థానిక సంస్థల దాకా గిరిజనుల జనాభా ధామాషా ప్రకారం సీట్లు ఇవ్వాలి. అందు కోసం రాష్ట్ర స్థాయిలో, దేశ స్థాయిలో జమిలిగా ఉద్యమాలు జరగాలి. అది కొమరం భీం, తాను నాయక్ చూపిన అహింస మార్గంలో శాంతీయుత మహోద్యమంగా మారాలి.ఈ మానవ హక్కుల ఉద్యమానికి పౌర హక్కుల,మానవ హక్కుల, ఉద్యమకారులంత తోడై వస్తారు. అధికార పార్టీలో ఉన్నవారి దగ్గర్నుంచి అన్ని పార్టీలలో ఉన్న గిరిజనులంతా ఒక్కటి కావాలి. ఇప్పటిదాకా మనం అన్ని పార్టీల జెండాలను మోశాం. ఇప్పటిదాకా అందరికి జై కొట్టినం.. ఇకపై మన అస్తిత్వ సామాజీక ఉద్యమానికి జై కొట్టి కదులుదాం.. సై కొట్టి సాగుదాం.... ఎన్నెన్నో తిరుగుబాట్లకు పురుడుబోసిన మనం, మన కోసం మనం తిరుగుబాటు జన జాతరలను చేద్దాం.. మన ఉద్యమ వ్యూహ రచనను మనమే రచించుకుందాం... కుల గణన చేయకుండా వక్కన పెట్టిన కుట్ర రాజకీయాలను చేదించాలి.. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో కొమురం భీం.. తాను నాయక్ విగ్రహాలను నెలకొల్పాలి. గిరిజనుల హక్కుల కోసం మనకు మనంగా సమీకృతం అవుతున్నా సందర్భములో యునైటెడ్ భీం ఫ్రంట్ తాను నాయక్, రాణా ప్రతావ్ నాయక్ వారసులుగా అవిర్భావాన్ని ఆహ్వానిస్తున్నాం. అనేక దశాబ్దాలుగా గిరిజనులు హక్కుల కోసం ఉద్యమిస్తున్న అక్కలు, అన్నలు, చెల్లెళ్లు ఎందరెందరో ఉన్నారు. గిరిజనుల జీవితాలు బాగుపడాలని బహుజన తాత్వికతతో నిలబడ్డ యోధులు, పోరాడి అనువులు బాసిన వాళ్లు గిరిజన హక్కుల కోనమే తపిస్తూ, జీవితాలను అంకితం చేసి పని చేస్తున్నవాళ్లేందరో ఉన్నారు. వాళ్ళందరికి పాదాభివందనాలు, గిరిజనులుగా మన మందరం కుల గణనకు కలబడే నమయం ఆసన్నమైంది. మనల్ని విడదీయాలని కుట్రలు చేసే శక్తుల్ని ఒక కంట కనిపెడుతూ, సామూహిక స్వరంగా ముందుకు సాగాలి.. రాష్ట్రంలో ఎవరికి వాళ్లుగా ఉన్న మన గిరిజన సంఘాలన్నీ ఒక్కటై నిలిస్తే మనకంటే శక్తివంతమైన సంఘం మరొకటి ఉండదు. అటెండర్లు, పోలీస్ దగ్గర్నుంచి ఐ.టి. సెక్టర్ వరకు రాష్ట్ర సచివాలయం దగ్గర నుంచి స్థానిక సంస్థల వరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగుల దగ్గర్నుంచి సింగరేణి బొగ్గు కార్మికుల వరకు, పాఠశాల దగ్గర్నుంచి విశ్వవిద్యాలయాల వరకు పని చేసే శక్తులల్లో 10 శాతానికి పైగా గిరిజనులేనని మరవకండి. సంపద పంచే చేతులు మనవే, వాటిని పొందాల్సింది మనమే... రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా లంబాడీలు (గ్వార్) గిరిజనుల జనగణన గురించి రాజకీయ పార్టీ కుట్రలు గొంతెత్తి మాట్లాడుతాయి. కానీ, అందులో కూడా చిత్తశుద్ధి ఎంత ఉందో చూడాలి. అదేందోగానీ, ఎన్నికలప్పుడే గిరిజనులు గుర్తుకు వస్తారు. మ్యానిఫెస్టోల్లో గంభీర్యంగా గిరిజనులకు వరాలు ప్రకటిస్తారు. గిరిజనులపై(గ్వార్) డిక్లరేషన్లు తెస్తారు. అది ఆదిలాబాద్, మానుకోట, కాంగ్రెస్ డిక్లరేషన్ కావచ్చు. 2019 బిజెపి ఎన్నికల మ్యానిపెస్టో కావచ్చు, చల్లప్ప కమిటి కమీషన్ వేసి ఆ నివేధికను బుట్ట దాఖలు చేసిన నెహ్రు దగ్గర్నుంచి నేటి ప్రధాని నరేంద్ర మోదీ వరకు లంబాడీ జనగణన కోసం చేసిందేమి లేదు. గిరిజనుల మొగ్గ ఎటువైపు ఉంటే అటు వైపే ఎన్నికల్లో విజయం ఉంటుంది. ఈ లెక్కలు రాజకీయ పార్టీలకు బాగా తెలుసు అందుకే, ఎన్నికల ముందు గిరిజనుల అభ్యున్నతే తమ ధ్యేయమని ఉదరగోడతాయి. తెలంగాణలో రేవంత్రెడ్డి ప్రభుత్వం ఉదంతమే దీనికి ఉదాహరణ. రేవంత్ సర్కార్ జనగణన చేసే సమయములో కొంతమంది కోర్టులను ఆశ్రయించి దాన్ని అమలవకుండా అడ్డు తగిలారు. దీనితో మేం గిరిజనుల జనగణన చేశాము కానీ, ఆ విషయం కోర్టు పరిధీలో ఉన్నది. తీర్పు వచ్చాక పరిశీలిద్దాం! అని ప్రస్తుత సి.ఎం. ఏ రేవంత్రెడ్డి తప్పించుకున్నారు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రమే లంబాడీ జనగణనకు సిద్ధం కావాలి.గిరిజనుల జనగణన జరిగితే దేశ రాజకీయ ముఖ చిత్రమే మారిపోతుంది. పార్లమెంట్, అసెంబ్లీ ల నుంచి స్థానిక సంస్థల వరకు అన్నింటిలో 10% శాతం వరకు గిరిజనులే ఉంటారు. అలా జరగకూడదనే నామినేటేడ్ పదవులను ఎరగావేసి పబ్బం గడువుకుంటున్నాయి. గిరిజనుల కుల గణన చేస్తామని, జనాభా ఆధారంగా రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని అన్నీ పార్టీలు ఏకగ్రీవ తీర్మాణాలు చేసి లంబాడీల పట్ల తమకున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి.దేశంలో నేటికి గిరిజనుల భవితవ్యం కోసం జరగాల్సినంత కృషి జరగలేదు. రాజకీయ పార్టీలు గిరిజనులను ఓట్లేసే యాంత్రాలుగానే చూశాయి. తప్ప వాళ్ళ జీవన ప్రమాణాలను పెంచేందుకు చేసిందేమి లేదు. గిరిజనుల అభ్యున్నతి అంటే ఎన్నికల ముందు గిరిజనుల డిక్లరేషన్లు ప్రకటించి చేతులు దులిపేసుకుంటున్నాయి. తప్ప దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది కానీ, గిరిజనులకు అన్నీ రంగాల్లో రావాల్సిన, ఆర్థిక, రాజకీయ, సామాజీక, స్వాతంత్ర్యం మాత్రం ఇంకా రాలేదు. మన బలం, మన మద్దతు లేకుండా ఏ ప్రధాని, ఏ ముఖ్యమంత్రి, ఏ స్థానిక సంస్థలు ఏ పదవైన చేపట్టలేరు. గిరిజనులు లేకుండా దేశంలో ఏ ఉద్యమమైనా, ఏ పోరాటలైనా ముందుకు సాగవు. అధికారంలో ఉన్న వారి దగ్గర్నుంచి అన్నలు, ట్రిగ్గర్ నొక్కే వేళ్ళ వరకు అన్నింటిలో మనమే ముందుండి, అన్ని పోరాటాలకు మన గొంతుకలనిచ్చి గర్జించాం. ఇప్పుడు మన కోసం, మన హక్కుల కోసం గొంతెత్తి భగ్గుమందాం..." గిరిజనుల హక్కుల కోసం తమ జీవితాలను అంకితం చేసిన డా.బెల్లయ్య నాయక్ తేజావత్, రవీందర్ నాయక్, తాను నాయక్, కోట్యా నాయక్, హరి నాయక్, రాంబాల్ నాయక్, హనుమంతు నాయక్, తదితరులు చేస్తున్న ఉద్యమాలు, విజ్ఞప్తులను ప్రభుత్వాలు వింటున్నట్లు నటిస్తాయి కానీ... వాళ్ల ప్రశ్నలకు సమాధానాలు వెతకరు. గిరిజనుల హక్కులు ఎందుకో ఈ దేశంలో ప్రగతిశీల వాదులకు మానవ హక్కుల్లా పౌర హక్కుల్లా కనిపించవు.



**భూక్య కోట్య నాయక్**
లంబాడ హక్కుల పోరాట సమితి
రాష్ట్ర అధ్యక్షుడు కోదాడ, సూర్యాపేట జిల్లా
9848498579

## వేడెక్కిన తెలంగాణ రాజకీయం


**నేడు మూడు పార్టీల ప్రచారహోరు**
**కరీంనగర్‌లో కెసిఆర్ కదనభేరీ**
**పరేడ్‌గ్రౌండ్స్‌లో కాంగ్రెస్ నారీశక్తి**
**ఎల్బీ స్టేడియంలోఓ అమిత్‌షా సమావేశం**

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. కాంగ్రెస్ `లోకి చేరికలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్, బిజెపిల్లోకి చేరికలు ఊపందుకున్నాయి. తాజా రాజకీయాలాతో బిఆర్‌ఎస్ దిక్కుతోచని స్థితికి వెళ్లింది. అధికారం కోల్పోవడంతో బిఆర్‌ఎస్ నుంచి నేతలంతా వెళ్లిపోతున్నారు. మరోవైపు బిజెపి, కాంగ్రెస్, బిఆర్‌ఎస్ సభలతో రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. 12వ తేదీ ఈ మూడు పార్టీలు ముఖ్య కార్యక్రమాలను ప్రకటించాయి. తెలంగాణ పాలిటిక్స్‌లో 12వ తేదీ బిగ్ డే కానుంది. మార్చి 12 తెలంగాణలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. ఒకేరోజు రంగంలోకి అమిత్ షా, రేవంత్ రెడ్డి , కేసీఆర్ దిగనున్నారు. మంగళవారం కాంగ్రెస్ , బీజేపీ , బీఆర్‌ఎస్ పోటా పోటీ సభలు నిర్వహించారు. షెడ్యూల్‌కు ముందే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పార్టీలు పూరిస్తున్నాయి. అభివృద్ధి పనుల ప్రారంభం, శంకు స్థాపనలతో సీఎం రేవంత్ స్పీడ్ పెంచారు. రేపు పరేడ్ గ్రౌండ్‌లో రేవంత్ మహిళాశక్తి సభ.. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ ముందే పథకాలను రేవంత్ ప్రారంభించేస్తున్నారు. అలాగే కరీంనగర్‌లో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ కదన భేరి బహిరంగ సభ నిర్వహించనున్నారు. కాళేశ్వరంపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టి ఎన్నికలకు పార్టీని సిద్ధం చేసేలా కేసీఆర్ ప్రసంగించనున్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభ నిర్వహించనున్నారు. ఒకే రోజు మూడు ప్రధాన పార్టీల సభలతో ఆసక్తిగా తెలంగాణ రాజకీయం ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## (ఆధ్యాత్మిక చింతన)

### దిశశ్చ నారాయణ

దిక్కులకు మనం తూర్పు, పశ్చిమం అని ఇలా దిక్కులు పెట్టుకున్నాం. మనకు కనిపించిన వాటిలో సూర్యుడు ఎప్పటికీ ఉండువాడు కనక ఆ సూర్యుడు ఎక్కడ కనపడితే అది తూర్పు అని ఇలా దిక్కులు ఏర్పాటుచేసుకున్నాం. ఆ దిక్కులను బట్టి ప్రతి దిక్కులు ఆగ్నేయం, ఈశాన్యం అని ఇలా పెట్టుకున్నాం. మరి ఈ అనంతమైన విశ్వంలో సూర్యుడి కంటే పెద్ద నక్షత్రాలు ఎన్నో ఉన్నాయి. ఒక వేల మనం సౌర మండలాన్ని దాటి బయటికి వెళ్తే మనం దిక్కులు ఎట్లా చెప్పగలం ? దిక్కులనేవి ఒకేలా ఉండవు. అందుకే మన పూర్వులు చాలా అందంగా చెబుతారు. ఇప్పుడు మనం చూసే తిరుమలని ఉత్తర తిరుమల అని అంటారు. మరి దక్షిణ తిరుమల అని కూడా ఒకటి ఉంది. ఆండాళ్ తల్లి తను వెయ్యి గంగాలాల్లో పాయసం పెడతానని మొక్కుబడి చేసింది, ఆయన పేరు సుందరభాహు స్వామి. ఆ ఉందరభాహు స్వామి ఉండే ప్రదేశాన్ని దక్షిణ తిరుమల అని అంటారు. ఉత్తర దక్షిణాలు ఎవరిని బట్టి నిర్ణయం చేసారు అంటే, ఈ సూర్యుడిని బట్టి చేయలేదు. భగవంతుడిని బట్టి నిర్ణయం చేసారు. ఈ భూమిపై మొదటగా కనిపించిన భగవంతుడు 'శ్రీరంగ నాథుడు', ఆయనను బట్టి చెప్పారు. మొదట శ్రీరామ చంద్రుడి ఇలవేల్పు అతడు. తరువాత ఉభయ కావేరీ మధ్యన చేరి ఉన్నాడు. సూర్యుడికి కూడా కాంతిని చ్చేవాడు ఆ భగవంతుడే కదా. భగవద్గీతలో భగవంతుడు ఇదే చెప్పాడు. ఉపనిషత్ కూడా ఈ విషయమే చెబుతుంది. నతత్ర సూర్యో భాతి నచంద్ర తారకంనేమా విద్యుతో భాతి కుతోయమగ్నిః తమేవ భాంతమనుభాసితర్వం తస్య భాస సర్వమిదం విభాసి ఈ కాంతి నిచ్చే గోళాలు ఏవీ సహజంగా కాంతి నివ్వడంలేదు. వెనకాతల ఆయన లేకుంటే ఆ కనిపించే సూర్య గోళం కూడా మూలన పడి ఉండాల్సిందే. అందుకే మనకు శ్రీరంగనాథుడు ఎక్కడ ఉంటే సూర్యుడు ఉన్నట్టు లెక్క. దాన్ని బట్టి దిక్కులు. శ్రీరంగం మధ్యలో ఉంది ఇటు వెంకటేశుడు ఉన్నాడు, అటు సుందర బాహు స్వామి ఉన్నాడు. అందుకే వెంకటేశుడు ఉన్న ప్రాంతాన్ని ఉత్తర తిరుపతి అని, సుందర బాహు స్వామి ఉన్న ప్రదేశాన్ని దక్షిణ తిరుపతి అని అంటారు



# రాజకీయాల్లో రాటుదేలలేకపోతున్న కాంగ్రెస్

## స్వయంకృత రాజకీయాలతో పార్టీ వీడుతున్న నేతలు

### వంశపారంపర్య నాయకత్వపై ప్రజల్లో అసహనం

**న్యూఢిల్లీ:** వరుస పరాజయాలు,పరాభవాలు ఎదురవుతున్నా కాంగ్రెస్‌లో ఆత్మవిమర్శ కానరావడం లేదు. పటిష్టమైన నాయకత్వాన్ని నిర్మించుకోవాలన్న ఆలోచనచేయడం లేదు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకునే చర్యలపై దృష్టి పెట్టడం లేదు. వందిమాగధ పొగగడ్తలకు అలవాటు పడ్డ ప్రాణాలు నిజాలు గ్రహించడం లేదు. 2019 సార్వత్రక ఎన్నికలలో కాంగ్రెస్ అవమానకరమైన పరాజయం మూటగట్టుకున్న అనంతరం కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాహుల్ గాంధీ రాజీనామా చేయడం ద్వారా తానో అసమర్థ నేతగా నిరూపించుకున్నారు. పార్టీ సారథ్యాన్ని తల్లి సోనియా గాంధీ చేపట్టాక కూడా మార్పు రాలేదు. ఆమె సారథ్యం తాత్కాలికమే అని వారే చెప్పుకున్నారు. తరవాత కాంగరెస్ అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే వచ్చారు. ఆయన కూడా ఉత్సవ విగ్రహంగా మారారు. ఈలోగా కాంగ్రెస్ వృద్ధులు అనేకులు పార్టీని వీడం ద్వారా నాయకత్వంపై ఒత్తిడి పెంచారు. ఇప్పటికీ సోనియా కుటుంబ నియంత్రణలోనే కాంగ్రెస్ కొనసాగుతోంది. ఇది కాంగ్రెస్‌కు ఎటువంటి మేలు చేసిందని గమనిస్తే..వరుస పరాజయాలే నిదర్శనంగా చూడడాలి. 2019 తరవాత కాంగ్రెస్ బలోపేతానికి వచ్చిన అవకాశాలను చేజార్జుకుంది. కాంగ్రెస్ విధానాలు కావచ్చు..మోడీ ఎత్తులు కావచ్చు..కాంగ్రెస్ కూరుకుపోయిన బురద నుంచి బయటకు రాలేక.. స్నేహహస్తం చాచలేక చస్తోంది. వచ్చిన ప్రతి అవకాశాన్ని కాంగ్రెస్ జారవిడుచుకుంటోంది. మరి ఇప్పుడేం చేద్దామన్న ఆలోచన కూడా చేయలేకపోతోంది. ఇండియా కూటమి కూడా బలోపేతంగా లఏదు. కాంగ్రెస్ నాయకత్వంలో పనిచేయడం చాలాపార్టీలకు రుచించడం లేదు. నాయకుడిగా రాహుల్ విఫలమయ్యారు. ప్రియాంక విఫలం అయ్యింది. అయినా ఇంకా ప్రయోగాలు చేస్తూనే ఉన్నారు. పార్టీ శ్రేయస్సు కోసం, పార్టీ భవిష్యత్తు కోసం సోనియా కుటుంబం నిజాయితీగా పార్టీనాయకత్వం నుంచి నిష్క్రమించడం ద్వారా కొత్త రక్తాన్ని ఎక్కించాలి. రాష్టాల్లోను, జాతీయ రాజకీయాలలోనూ కాంగ్రెస్‌ను ఒక ప్రధానశక్తిగా నిలపగల శక్తి సామర్థ్యాలు తమకు లేవని రాహుల్, ప్రియాంకలు తమకుతామే నిరూపించుకున్నారు. వరుసగా వచ్చిన ఎన్నికల్లో ఎక్కడా నాయకత్వ లక్షణాలను వీరు ప్రదర్శించలేక పోయారు. వంశపారంపర్యంగా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని నేతలుగా ఎదగలేదు. మరో ముఖ్య విషయమేమిటంటే కాంగ్రెస్ నాయకత్వం వంశపారంపర్యమన్న విమర్శలతో ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడంలో నరేంద్ర మోదీ విజయవంతమవుతున్నారు. గత కాంగ్రెస్ వైఫల్యాలపైనే చర్చలు జరిగేలా చేయడం ద్వారా మోదీ తన ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల దృష్టికి వెళ్లకుండా చేసుకుం టున్నారు. ఇందిరాగాంధీ, అత్యవసర పరిస్థితి గురించిన ప్రస్తావనలతో తిప్పి కొడుతున్నారు. చైనాకు అరుణాచల్ భూమిని కోల్పోవడం ,కర్తార్‌పూర్ సాహిబ్‌ను నెహ్రూ కారణంగానే కోల్పోయామని మోడీ అంటారు. అలాగే కాశ్మీర్ చిచ్చుకు కూడా నెహ్రూ కారణమని విమ్మలు సంధిస్తున్నారు. ఇవన్నీ కూడా నిజాలే. ఇవన్నీ కూడా ఇప్పుడు కాంగ్రెస్‌కు చుట్టుకునేలా చేస్తున్నారు. వీటిని సమర్థంగా తిప్పికొట్టగల శక్తి రాహుల్ లేదా ప్రియాంకలకు లేదు. అందుకే వారి నాయకత్వ వైఫల్యం బయటపడుతూనే ఉంది. కాంగ్రెస్‌లో బలమైన నేతలు వెళ్లిపోతున్నా ఆపలేకపోతున్నారు. ప్రభుత్వాలు కూలుతున్నా చేష్టలుడిగి చూస్తున్నారు. అన్నింటికి మించి ప్రజలతో కలసి సాగలేక పోతున్నారు. రాష్టాల్లో బలమైన నేతలను నాయకులుగా ప్రోత్సహించడం లేదు. ఈ కారణంగా రాష్టాల్లో కూడా బలమైన పునాదులు లేకుండా పోతున్నాయి. వారసత్వంగా నాయకత్వం లభించడం సమస్యను మరింత సంక్లిష్టం చేస్తోంది. తన తండ్రి, నానమ్మ, ముత్తాత గురించి పదేపదే ప్రస్తావించడం తప్ప మరో విషయం రాహుల్‌కు తెలియడం లేదు. దేశ రాజకీయాలపై అవగాహన లేకుండా పోయింది. వర్తమాన రాజకీయాలకు అనుగుణంగా తన నాయకత్వాన్ని నిరూపించుకోలేక పోతున్నారు. అందుకే వారు విజయం కాలేరని రుజువయ్యింది. ప్రజలు కూడా వారి గురించి పట్టించుకోవడం మానేశారు. దీంతో కాంగ్రెస్ తన గొయ్యిని తానే తవ్వుకుంటూ పోతోంది.

# ప్రభుత్వము మారినా ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోరా?

**● ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు**

**● నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ**



**కుత్బుల్లాపూర్, మార్చి 11 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన ఆక్రమణలు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోరా అంటూ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందజేసిన అనంతరం బిజెపి శాఖ అధ్యక్షులు ఆకుల సతీష్ ప్రకటనలో వివరిస్తూ.... నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ఎర్రకుట చెరువు ఎఫ్ టి ఎల్ లోనే బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మున్సిపల్, రెవెన్యూ, హెచ్ఎండిఏ అధికారుల సహకారంతో అనుమతులు పొంది అక్రమ నిర్మాణం చేయడం విశేషం. ఆక్రమణలు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ సిఫారసు పై కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్న మాప్స్ కన్స్ట్రక్షన్ ఆక్రమణ, అక్రమ నిర్మాణం పై తేల్చమని ఏ డి సర్వేకు జిల్లా కలెక్టర్ ఆదేశించిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం స్థానిక అధికారుల అలసత్వానికి నిదర్శనం అన్నారు. చెరువుల కబ్జాలపై స్థానిక బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల అధికారం బలం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని వాపోయారు. బిఆర్ఎస్ అధ్యక్షుడి కి చెందిన ఆకృతి కన్స్ట్రక్షన్ పెద్ద చెరువు నాలా, సర్వేనెంబర్ 454లో ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని చేపట్టిన అక్రమ నిర్మాణం పై పలుసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకృతి కన్స్ట్రక్షన్ అక్రమ నిర్మాణాలపై సర్వే చేసి రిపోర్ట్ పొందుపరచాలని హెచ్ఎండిఏ శాఖ అధికారులు బాచుపల్లి ఎమ్మార్వో కు రెండుసార్లు నోటీస్ ఇచ్చిన ఇప్పటికి సర్వే చేసి రిపోర్ట్ ఇవ్వకపోవడం (పొందుపరచకపోవడం) బిఆర్ఎస్ నాయకుల ప్రలోభాలు, అధికార దుర్వినియోగానికి ఏ విధంగా దోహదపడుతున్నారో అర్థమవుతుంది అన్నారు. స్థానిక మేయర్ భర్త గోపాల్ రెడ్డి ప్రగతి నగర్ లో సర్వేనెంబర్ 149లో కేజీఆర్ కన్వెన్షన్ అనుమతి తీసుకుని ఆక్వెన్స్ సర్టిఫికెట్లో 149 ,150,155 సర్వే నెంబర్లను చూపిస్తు ఎన్ ఓ సి పొందడం చూస్తేనే అధికార దుర్వినియోగానికి పరాకాష్టగా అభివర్ణించారు. కే జి ఆర్ (కన్వెన్షన్) ఫంక్షన్ హాల్ నిర్మాణంలో ఇరిగేషన్ నాలాను సైతం ఆక్రమించుకొని ఇరిగేషన్ అనుమతి లేకుండానే నిర్మాణా అనుమతులు, సాయి కృష్ణ కాలనీకి చెందిన రెండు రోడ్ల ఆక్రమణ పై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం అధికార దుర్వినియోగానికి అద్దం పడుతుందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. విఎన్ఆర్ కళాశాల/పాఠశాల నిర్మాణ పరిసర ప్రాంగణాలలో మొత్తం 36 ఎకరాల స్థలం వరకు ఉన్నట్టు చెబుతున్న రికార్డు పచ్చి అబద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు. వీఎన్ఆర్ కళాశాల /పాఠశాల భవనాల నిర్మాణం ప్రాంగణ మొత్తము కలిపి 50 ఎకరాలు పైచిలుకుండడం దీనిపై 2015 సం. లోనే ఒక 1. 36 ఎకరాల భూమినీ సర్వేనెంబర్186లో ఆక్రమించుకున్నట్టు అప్పటి ఎమ్మార్వో పరిశీలించి నోటీసులు సైతం ఇచ్చినట్లు తెలిపారు. 2020లో అప్పటి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు విఎన్ఆర్ కళాశాల పాఠశాల నిర్మాణ భవనాలు ప్రాంగణంలో అక్రమంగా ఆక్రమించుకున్న ఈ ప్రభుత్వ స్థలానికి గజానికి మూడు వేల చొప్పున చెల్లించుకొని ఆక్రమించుకున్న స్థలాన్ని మొత్తం రెగ్యులర్ చేయమని అధికారులకు రాయడం చూస్తేనే అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఫిర్యాదులో వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగానైనా ఆక్రమణలు చేసి ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములు, యు ఎల్ సి భూమిలో అక్రమ అనుమతులు, నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడమే కాకుండా, ప్రభుత్వం మారినా అధికారుల తీరు ఇప్పటికీ టిఆర్ఎస్ నాయకుల ప్రజాప్రతినిధులకు అనుకూలంగా పనిచేయడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యదర్శి అరుణ్ రావు, ట్రైలర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి ,ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ముఖేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడికి చర్యలు చేపట్టాలి

**● ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



**సదాశివపేట, మార్చి11(నినాదం న్యూస్):** వేసవికాలంతో పాటు రంజాన్ మాసంలో పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు. సోమవారం సదాశివపేట మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వచ్చే వేసవికాలంలో పట్టణ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా రంజాన్ మాసంలో మైనార్టీ లకు నీటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు. పట్టణంలోని అన్ని మసీదుల వద్ద పరిసరాలను శుభ్రతగా ఉంచి నీటి సమస్య రాకుండా చూడాలని మరియు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ పాటిల్, వైస్ చైర్మన్ చింతా గోపాల్, కమిషనర్ ఉమా, మున్సిపల్ ఏఈ రాజేష్, కౌన్సిలర్ లు, అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి11 (నినాదం న్యూస్)**
నారాయణ్ ఖేడ్ పట్టణం లో శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి సోమవారం రోజు అభివృద్ధి కార్యక్రమాల్ని ప్రారంభించారు. మంగళపెట్లోని బాలల సాధనం భవన పనులకు శంకుస్థాపన చేశారు.ప్రాథమిక మరియు హైస్కూల్ నుండి కోర్ట్ వరకు 2 కోట్లు (అంచనా) సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గాంధీ విగ్రహం వెనుక నుండి ముదిరాజ్ భవనం వరకు 5 కోట్లు విలువగల బైపాస్ రోడ్డు పనులకు శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్ గారు , వైస్ చైర్మన్ శంకర్ సెట్ కౌన్సిలర్లు వివేకానంద, రాజేష్, సవిత హన్మండ్లు , మజీద్, ఫర్హాన, నర్సింలు, సంధ్య రామ కృష్ణ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# భోజన ప్రియులకు మంచి ఆహారం అందించాలి





**● బాచుపల్లిలో బాబాయి హొటల్ను ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్**

**కుత్బుల్లాపూర్, మార్చ్ 11 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలో బాబాయ్ హొటల్ నూతన బ్రాంచ్ ని ఏర్పాటు చేశారు. ఈ హొటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిలు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్,సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి,1వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోజన ప్రియులకు రుచికరమైన స్వచ్ఛమైన పరిశుభ్రతతో కూడిన ఆహార పదార్థాలను అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. అనంతరం వారు బాబాయ్ హొటల్ నిర్వాహకులైన రాఘవేంద్ర కంచన్,సురేష్, మనోహర్, నలిన్, క్షీర సాగర్లకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి,బాలాజీ నాయక్, కో ఆప్షన్ సభ్యులు అభిషేక్ రెడ్డి,సీనియర్ నాయకులు సుబ్బారావు, వెంగయ్య చౌదరీ, దశరథ్,మహిళా అధ్యక్షురాలు సబిత జలంధర్ రెడ్డి,గౌరవ ప్రజాప్రతినిధులు, నిర్వాహకుల కుటుంబ సభ్యులు,హొటల్ యాజమాన్య బృందం, సిబ్బంది,ఇతర ముఖ్యులు పాల్గొన్నారు

# జీపీ కార్మికులకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలి

**● గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్కు వినతిపత్రం అందజేత**



**సదాశివపేట, మార్చి11(నినాదం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ గ్రామపంచాయతీ యూనియన్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి %ఎ% దశరథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు విడుదల కోసం జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడతానని, మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్ లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు గత 6,7 నెలల నుంచి వేతనాలు బకాయి ఉన్నాయన్నారు వేతనాలు రాకపోవడం వలన గ్రామ పంచాయతీ కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఎన్నికల కోడ్తో వేతనాలు ఆపిన ప్రభుత్వం ఎన్నికల కోడ్ అయిపోయి మూడు నెలలు అవుతున్న ఇంకా వేతనాలు రాకపోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో తీవ్రమైన కృషి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు శేఖర్ సంజీవులు రామచందర్ పోచయ్య, సాయిలు మైపాల్ చంద్రయ్య అశోక్, వెంకయ్య కిషన్ పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





**● ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్**

**సదాశివపేట, మార్చి11(నినాదం న్యూస్):** సదాశివపేట పురపాలక సంఘం కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ పాటిల్ మున్సిపల్ మహిళా కౌన్సిలర్లను, ఆర్పి లను, మున్సిపల్ మహిళా సిబ్బందిని సత్కరించి, వారికి చీరలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్నారని, మహిళలు ఆర్థికంగా ఎదుగుతేనే కుటుంబం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. సమాజంలో మహిళా శక్తి అత్యున్నతమైందని పేర్కొన్నారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు ఓదెల రాజేశ్వరి, రేష్మా బేగం, ప్రకాష్ చౌదరి ,ఇంద్రమోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, ఆకుల శివ, శ్రీనివాస్, కుద్దుస్, కో ఆప్షన్ సభ్యులు కోడూరు అంజయ్య, ఖలిమ్ పటేల్, నాయకులు వీరేశం,శివరాజ్ పాటిల్ ,సాతాని శ్రీశైలం, మొబీన్, సమి,జున్ను, మున్సిపల్ ఏఈ రాజేష్ మరియు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## "రన్ ఫర్ జీసస్" పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద




**కుత్బుల్లాపూర్, మార్చి 11 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నార్త్ జోన్ రివైవల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్, పాస్టర్స్ అండ్ క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్, ఆల్ డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిసి ఈనెల 30 వ తేది ఆదివారం రోజున నిర్వహించనున్న "రన్ ఫర్ జీసస్" వాల్పోస్టర్ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అవిష్కరింపచేశారు. అనంతరం ఏసుక్రీస్తు ను స్తుతిస్తూ ఎమ్మెల్యే కు దీవెనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రేవా. గోడి శేఖర్, బిషప్ థామస్ సీజే, రాజ్ శేఖర్, రేవా. పి.డేవిడ్, బెల్తాకర్, డేవిడ్, డేవిడ్ గండిమైసమ్మ, ప్రభుదాస్, రమేష్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## మార్వెల్ స్పోర్ట్స్ క్లబ్ బాక్స్ క్రికెట్ విజేతలకు ట్రోఫీలు అందజేత






**కుత్బుల్లాపూర్, మార్చి 11 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్లోని వీనస్ రాక్హైట్స్, కాలనీ అసోసియేషన్ అధ్య క్షులు వేమారెడ్డి , ఆర్గనైజర్స్ హరీష్, క్రాంతి వారి మిత్రబృందం ఏర్పాటు చేసిన మార్వెల్ స్పోర్ట్స్ క్లబ్ బాక్స్ క్రికెట్ విజేతలకు ట్రోఫీలను టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసి కోలాసం, ఆరోగ్యానికి, దేహదారుద్యానికి చాలా దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి యువత ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా క్రీడలకు స్ఫూర్తి దాయకంగా ముందుకు సగాలన్నారు. క్రీడాకారులు కాలానుగుణంగా తమ నైపుణ్యం పెంపొందించుకుంటూ పోటీలలో విజేతలుగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.


## ఎస్బిఐ బ్యాంక్ చైర్మన్ను వెంటనే అరెస్టు చేయాలి

**● సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్**



**కుత్బుల్లాపూర్, మార్చి 11 (నినాదం న్యూస్)**
సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను వెల్లడించకుండా బిజెపికి మోడీకి తొత్తుగా వ్యవహరిస్తున్న ఎస్బిఐ బ్యాంక్ చైర్మన్ను అరెస్టు చేయాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం షాపూర్ నగర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేస్తే సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే వెల్లడించాలని సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్బిఐ పాటించకుండా బిజెపి మోడీ సర్కార్ కు తొత్తుగా ఎస్బిఐ యాజమాన్యం వ్యవహరిస్తుందని మోడీ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి ఎన్నికలు అయ్యేదాకా ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను వెల్లడించకుండా నాన్చాలని ఎస్బిఐ యాజమాన్యం చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్బిఐ ప్రజల బ్యాంక్ అని అది మోడీ బిజెపి బ్యాంకు కాదని పేర్కొంటూ ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని ఇది అవినీతికి ఆస్కారంగా ఉందని మార్చి 6వ తేదీ వరకు ఎన్నికల కమిషన్ కు వివరాలు అందజేయాలని ఆయన సూచించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్బిఐ విఫలం అయిందని మొత్తం సమాచారం డిజిటలైజేషన్ అయినప్పటికీ ఎస్బిఐ జూన్ 30 వరకు అంటే మరొక 116 రోజులు గడువు కావాలని కోరడం మోడీ అవినీతికి ఎస్బిఐ చైర్మన్ వంత పాడుడమేనని వాపోయారు. రాబోయే ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల బాండ్లు వివరాలు వెల్లడించకుండా ఉండేందుకు పన్నాగం పన్నినట్టుగా స్పష్టంగా కనబడుతుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్బిఐ చైర్మన్ ను వెంటనే అరెస్టు చేయాలని, ప్రజల బ్యాంకును బిజెపి బ్యాంకుగా మార్చవద్దని ఎలెక్టోరల్ బాండ్ల వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలని, బాండ్ల ద్వారా మోడీ అతిపెద్ద అవినీతి బండారాన్ని బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

## ఉర్స్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా



**సదాశివపేట, మార్చి11 (నినాదం న్యూస్):**
మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో సయ్యద్ షాదుల్లా హుస్సేని బాబా ఊర్స్ ఊరేగింపులో సోమవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నామని అన్నారు. మతాలకు అతీతంగా నిర్వహించే ఈ ఉర్సు కార్యక్రమంలో గ్రామంలోని ప్రజ లందరూ పాల్గొని ఒకే కుటుంబం లాగా మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడీల సుధీర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, నంది కంది ఎంపిటిసి సునీత సుధాకర్, గ్రామ మాజీ తాజా సర్పంచ్ బోయిని శ్రీనివాస్, నాయకులు, ఇమాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే వివరించాలి

● ఖమ్మం ఎస్బిఐ బ్యాంకుల ముందు సిపిఎం నాయకులు ధర్నా



**ఖమ్మం మార్చి11 (నినాదం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఎస్బిఐ బ్యాంకు ముందు ఎన్నికల బాండ్ల వివరాలు తక్షణమే వెల్లడించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రం అధ్యతన జరిగిన సభలో మాట్లాడుతూ,పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పోన్నం వెంకటేశ్వర రావు,యర్రా శ్రీకాంత్ లు మాట్లడుతూ... ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్బిఐ పాటించాల్సిందేనని సిపిఎం డిమాండ్ చేసింది. సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయంలో భాగంగా ఈరోజు సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రమైన వైరా రోడ్ ఎస్బిఐ బ్యాంకు ముందు ఎన్నికల బాండ్ల వివరాలు తెలియజేయాలని డిమాండ్ చేస్తూ మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా ఎస్బిఐ యాజమాన్యం తక్షణమే వెల్లడించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మోడీ ప్రభుత్వం ఒత్తిడికి తలొగ్గి ఎన్నికలు అయ్యేదాకా ఎలక్ట్రోలు బాండ్ల వివరాలను వెల్లడించకుండా నాంచాలని ఎస్బిఐ చూస్తుందని, దీనికి వ్యతిరేకంగా ఎస్బిఐ ల ఎదుట నిరసన కార్యక్రమము తెలియజేయడం జరిగింది. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని తీర్పు చెపుతూ ఈ బాండ్లకు సంబంధించిన వివరాలన్నింటిని మార్చి ఆరులోగా ఎన్నికల కమిషన్ అందజేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్బిఐ విఫలమయింది. ఈ సమాచారాన్ని ఇవ్వడానికి ఎస్బిఐకి ఇచ్చిన మూడు వారాల గడువు ముగిసింది. ఆ వివరాలను వెల్లడించడానికి బదులు ఎస్బిఐ గడువు ముగిస్తున్న సమయంలో మరో 116 రోజులు అదనపు గడువు కావాలని కోర్టును ఆశ్రయించింది. జూన్ 30 కల్లా మొత్తం కోరిన సమాచారమంతా అందజేస్తామని తెలిపింది. అంటే ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించకుండా ఉండేందుకు పన్నాగం పండినట్టుగా స్పష్టం అవుతుందని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ. తన కార్యకలాపాలన్నింటినీ డిజిటల్ చేసిన ఎస్ బి ఐ ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను కొద్ది రోజుల్లో పొందుపరిచి ఇవ్వలేకపోయిందంటే నమ్మశక్యంగా లేదని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువస్తున్న వత్తిడి కారణంగానే ఎస్బిఐ ఈ నిర్ణయం తీసుకుందని సిపిఎం పార్టీ భావిస్తుంది. ఇప్పటికైనా ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలన్నీ ఎస్బిఐ అందజేసేలా సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్బిఐ చైర్మన్ అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. పబ్లిక్ బ్యాంకును బిజెపి బ్యాంకుగా మార్చవద్దని కోరుతున్నాము. ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఎన్నికల బాండ్లు మోడీ గారి అతిపెద్ద అవినీతి బాగోతం అని అట్టి బాగోతాన్ని బయటపెడితే పరువు పోతుందని ఎస్బిఐ కాపాడడానికి ఎందుకు ప్రయత్నిస్తుందని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఎస్బిఐ బ్యాంకు మోడీ గారి జేబు సంస్థ కాదని ప్రజలందరినీ పబ్లిక్ సంస్థ అని, సుప్రీంకోర్టు చెప్పినా బేకాతరి చేయకపోవటం అన్యాయ మని, ఇప్పటికైనా ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే ఎన్నికల కమిషన్ అందజేయాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శులకు సభ్యులు మాచర్ల భారతి,సిహెచ్. కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు మాధినేని రమేష్,మెరుగు సత్యనారాయణ నందిపాటి మనోహర్, ఎమ్ ఏ జబ్బార్, బషీరుద్దీన్, ఆర్ ప్రకాష్, నవీన్ రెడ్డి జిల్లా నాయకులు మీరా, బత్తిని ఉపేందర్, తుడుం ప్రవీణ్, అమరావతి,బీబీ, సదానందం,ప్రతాపనేని వెంకటేశ్వర్లు, పి.సంగయ్య, జిల్లా ఉపేందర్, చిన్నా, నరహరి,పుల్లారావు,బోడేపూడి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పర్యటన



**ఖమ్మం మార్చి11, (నినాదం న్యూస్):** ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం గణేశ్వరం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన విభాగం సంచాలకులు డాక్టర్ పి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం పెసర విత్తన ఉత్పత్తి క్షేత్రాలను సందర్శించారు ఈ క్షేత్ర దినోత్సవం లో శాస్త్రవేత్తలు రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం మధిర ప్రధాన అధికారి డాక్టర్ రుక్మిణి గారు వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ శాస్త్రవేత్తలు కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం శాస్త్రవేత్తలు కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల శాస్త్రవేత్తలు కృషి విజ్ఞాన కేంద్రం వైరా శాస్త్రవేత్తలు వరంగల్ డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు మండల వ్యవసాయ అధికారి భాస్కరరావు గణేశ్వరం గ్రామ ఎంపీటీసీ గారు రైతులు పాల్గొన్నారు.

## కోటమైసమ్మ అమ్మవారికి బంగారు తాడు వితరణ



**కారేపల్లి, మార్చి 11 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయల పల్లిలోని శ్రీ కోట మైసమ్మ తల్లి అమ్మవారికి ఖమ్మం పట్టణానికి చెందిన పసుమర్తి నాగేశ్వరరావు, పద్మజ దతంపతులు బంగారు తాడు చేయించారు. ఒక లక్ష పందొమ్మిది వేల రూపాయలు విలువ చేసే తాడుని సోమవారం ఆలయ ఛైర్మెన్ పర్సా పట్టాభి రామారావు, పూజారి కైలాష్ శర్మకు అందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మూడ్ మోహన్ చౌహన్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ సమస్యలను పూర్తి చేయాలి

● తహసీల్దార్లను ఆదేశిచ్చిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం మార్చి 11,( నినాదం న్యూస్):** జిల్లాలో ధరణికి సంబందించిన పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ త్వరిత గత్తిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ తహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సముదాయంలో తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా లో ధరణి పెండింగ్ ఫైల్స్ ప్రక్రియపై సమీక్షించి తహసీల్దార్లకు పలు ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారీగా తహసీల్దార్ కార్యాలయంలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పై సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్.డి.ఓ. గణేష్, కలెక్టరేట్ ఎ.ఓ. అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు నాగేశ్వరావు, మదన్ గోపాల్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

● ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ఖమ్మం మార్చి 11, ( నినాదం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోచ్చావని పురస్కరించుకొని ఐధ్య నాయకురాలు బేగం ఆధ్వర్యంలో ఖమ్మం నగర పరిధిలోని 18వ డివిజన్ నందు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిగా ఐధ్య జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ, స్థానిక 18 వ డివిజన్ కార్పొరేటర్ మందాడపు లక్ష్మి, ఉపాధ్యారాలు పద్మవతి, ఉష శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా దినోత్సవమ్ ఇక్కడ జరుపుకోవడం సంతోషం గా ఉంది అని మహిళలు అన్ని రంగాలలో ముందు ఉన్నారు అని మొగవారితో సమానం గా ఇంకా ముందు ఉండాలని కోరారు కానీ ఇంకా కొంత మంది మహిళలను ఎదగకుండా చూస్తున్నారు అని అన్నారు తర్వాత మహిళా అందరు కలిసి ఆహ్లాదకర వాతావరణం లో క్రీడా పోటీలు నిర్వహించారు పోటీలో పాల్గొని గెలుపొందిన వారికీ బహుమతులు ఇచ్చారు అనంతరం ముఖ్య అతిధిగా వచ్చిన వారిని సన్మాంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసియా, సఫియా,సరోజని,విజయ, ఆర్ సరోజని , రజిత, లక్ష్మి, లత తదితర మహిళమణులు పాల్గొన్నారు.

## 'బట్టి'ని కలిసిన విద్యుత్ కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్లు

**ఖమ్మం మార్చి11 (నినాదం న్యూస్):**



ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని ఖమ్మం జిల్లా విద్యుత్ బిల్ కలెక్టర్లు కలిశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తుపై బిల్ కలెక్టర్ల సమస్యలను చర్చించారు. గత 30 సంవత్సరాలుగా చేస్తున్న విద్యుత్ బిల్ కలెక్టర్లకు సంస్థలో ప్రత్యామ్నాయం చూపించాలని కోరారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. వచ్చే మూడు రోజుల్లో ప్రత్యేకంగా హైదరాబాదులో నన్ను కలవమని ఉప ముఖ్యమంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ బిల్ కలెక్టర్ల అధ్యక్షుడు బోడ పట్ల కృష్ణయ్య, సత్యనారాయణ, నరేష్, రహీం,జానీ,జగన్‌తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలి

● గ్రీవెన్స్ డేలో కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం మార్చి 11 (నినాదం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో అర్జీ దారుల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించి తగు చర్య నిమిత్తం అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరం గుట్టల బజారుకు చెందిన ఎస్డి యాకూబ్ తనకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెంబరు 131 మరియు 132 మింలే కాలి ప్లాట్ నెంబరు 474 విస్తీర్ణం 125 గజములు తన స్వాధీనంలో కలదని, అట్టి స్థలంలో కరకట్ట నిర్మాణమునకు గాను నా యొక్క ప్లాట్ ను ప్రభుత్వం స్వాధీనం పరుచుకున్నారనీ దానికి బదులుగా ఇతర ప్రాంతంలో ఇంటి ప్లాటు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం అర్బన్ తాసిల్దారును ఆదేశించినైనది.ఖమ్మం నగరం వెంకటేశ్వర నగర్ కు చెందిన పి రజిత, వల్లాల స్వరూప రాణి, తాము కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నామని వెంకటేశ్వర నగర్ లో ఇంటి స్థలము కలదని ఇంటి నిర్మాణం నిమిత్తం గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సాయం మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం అర్బన్ తాసిల్దారును ఆదేశించినారు. మాటూరు పేటకు చెందిన ఎం వెంకట నరసమ్మ తాము పేదవారమని ప్రమాదంలో తన భర్త రెండు కాళ్లు విరగడం జరిగిందని నివసించడానికి ఎలాంటి ఇల్లు లేదని సైదల్లిపురంలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇల్లు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తుని ముదిగొండ తాసిల్దార్ కు తగు చర్య నిమిత్తం ఆదేశించినారు. తల్లాడ మండలం లక్ష్మీపురం గ్రామం కు చెందిన బి జగన్మోహన్ రెడ్డి తన కుమారుడు ముగ్గుల జితేందర్ రెడ్డి కి జ్వరం రావడంతో గ్రామంలోని ఆర్ఎంపి వైద్యుడు వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి చేసిన వైద్యం వల్ల డ్రగ్ రియాక్షన్ అవ్వడం జరిగిందని హైదరాబాద్ డాక్టర్లు తెలియజేసినందున ఆర్ఎంపీ వైద్యులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాల్సిందిగా సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఆదేశించారు. తల్లాడ మండలం కేశవపురం గ్రామంకు చెందిన మాగంటి కమల తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఓఎస్సీకి ఆదేశించారు. గ్రీవెన్స్ డే కార్యక్రమంలో అదరపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్. డి. ఓ. గణేష్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి.కి ప్రతిష్టాత్మకమైన న్యాక్ A+ గుర్తింపు




**ఖమ్మం మార్చి11, ( నినాదం న్యూస్):** కళాశాలలకు జాతీయ స్థాయిలో ప్రమాణాలకు గుర్తింపుగా ఇచ్చే నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (న్యాక్) A+ శ్రేణి ఖమ్మం ఎస్.బి. ఐ.టి. ఇంజినీరింగ్ కళాశాల కు లభించిందని చైర్మన్ గుండాల కృష్ణ తెలియజేశారు. గతం కంటే తమ కళాశాల మరిన్ని వసతులు, ప్రమాణాలను పాటించడంతో పాటు డిజిటల్ క్లాస్ రూమ్స్, అత్యాధునిక ల్యాబ్స్ మరియు లైబ్రరీ ఏర్పాటు చేయడంతో ప్రతిష్టాత్మకమైన A+ గ్రేడ్‌ను సాధించగలిగాయని తెలిపారు. ఖమ్మం నగరంలో A+ గ్రేడ్ సాధించిన మొట్ట మొదటి ఇంజనీరింగ్ కళాశాల తమ యస్.బి.ఐ.టి. అవ్వడం గర్వకారణం అని కృష్ణ వెల్లడించారు.ఈమేరకు సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు అందించాల్సిన ప్రమాణాలలో, అధ్యాపకులు ఎంపికలో మరియు ఇతర సాంకేతిక విషయాలలో ఎక్కడా రాజీపడలేదని, తమ కృషికి తగినట్లుగా తమ కళాశాలకు న్యాక్ A+ గుర్తింపును ఇవ్వడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ గుర్తింపుకు తగ్గట్లుగా తాము మరింత భాధ్యతతో ముందు ముందు మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆమె తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు, హెడ్స్ , డైరెక్టర్స్ అందరి కృషి వల్లే తమకు న్యాక్ గుర్తింపు వచ్చిందని కళాశాల ప్రిన్సిపల్ డా.జి. రాజ్కుమార్ తెలిపారు. ఇది సమిష్టి కృషి అని, వివిధ కమీటీలు వారి వారి భాధ్యతలను సక్రమంగా నిర్వహించడం ద్వారా తమకు ఈ గుర్తింపు వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా న్యాక్ అందించిన ఈ గుర్తింపు 5 సంవత్సరముల వరకు అమలులో ఉంటుందని తెలిపారు.కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తదనంతరం విద్యార్థులు, అధ్యాపకులకు యాజమాన్యం బోజనాలు ఏర్పాటు చేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా? కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి లు, తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ నగర్ మస్జిద్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

● ప్రజావాణిలో జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్




**కుత్బుల్లాపూర్, మార్చి 11 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ లో మజీద్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి స్థానిక పార్టీ ముఖ్యఅతిలతో కలిసి జోనల్ కమిషనర్ ను కలిసి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మజీద్ రోడ్డు నిర్మాణం పై సమాలోచనలు చేసి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ నవాబ్, శ్రీనివాస్, సలీం, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కాన్వాయ్ కారు ఢీకొని ఏఎస్పీకి తీవ్ర గాయాలు



**మణుగూరు, మార్చి 11 నినాదం న్యూస్:** సోమవారం మణుగూరు లో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశంలో అపశృతి చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తేలా ఉన్నాయి. ముఖ్యమంత్రి బందోబస్తు నిమిత్తమై భద్రాచలం ఏఎస్పీతో పంకజ్ బందోబస్తు నిమిత్తమై భద్రాచలం నుంచి మణుగూరు తరలివస్తుండగా జిల్లాకు చెందిన ఒక మంత్రి కాన్వాయ్ కారు ఢీకొట్టడంతో ఏఎస్పీ కారు తీవ్రంగా డ్యామేజీ కాగా అందులో ప్రయాణిస్తున్న ఏఎస్పీకి తీవ్ర గాయాలైనట్టు సమాచారం. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఉన్నతాధికారులు హుటాహుటిన వైద్య నిమిత్తమై హాస్పిటల్‌కి తరలించారు

## ఎన్టీఆర్‌కు "భారత రత్న" ప్రకటించాలి

● ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఎంపీ నామ నాగేశ్వరరావు లేఖ



**ఖమ్మం, మార్చి 11 :( నినాదం న్యూస్):** భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అవార్డును దివంగత ప్రముఖ సినీ నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు ప్రకటించి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని కోరారు. ఈ మేరకు ఎంపీ నామ మోడీకి ప్రత్యేకించి లేఖ రాశారు.ఎన్టీఆర్ కు భారత రత్న అవార్డ్ ప్రధానం చేయడమే మనం ఆయనకు అర్పించే సముచితమైన నివాళి అని అన్నారు. ఆయనకు భారత రత్న అవార్డ్ రావాలన్నది దేశ ప్రజల కోరిక అని, హృదయ పూర్వక భావన అని పేర్కొన్నారు. భారతీయ సినిమా రంగంతో పాటు మన దేశంలోని సామాజిక-రాజకీయ రంగాలలో విశిష్ట సేవలందించిన మహోన్న తమైన వ్యక్తి అయిన నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్ ) పేరును భారతరత్న అవార్డుకు సిఫార్సు చేయాలని ఈ లేఖ ద్వారా ప్రతిపాదిస్తున్నానని నామ పేర్కొన్నారు. 15" లోకసభలో పార్లమెంట్ హౌస్‌లో ఎన్టీఆర్ కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపనలో తానే ప్రత్యేక చొరవ తీసుకున్నానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా పెద్దఎత్తున నాయకులు హాజరయ్యారని తెలిపారు. బహుముఖ నటుడిగా, చైతన్యవంతమైన రాజకీయ నేతగా ఎన్టీఆర్ చరిత్ర అసమానమైనదన్నారు.. వెండితెరపై అతని ప్రభావం లక్షలాది మంది భారతీయులకు తరతరాలుగా ఆనందాన్ని, స్ఫూర్తిని అందించిందని తెలిపారు. తన సినీ విజయాలతో ఎన్టీఆర్ రాజకీయాల్లోకి ప్రవేశించి, తన డైనమిక్ రాజకీయలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గణనీయమైన మార్పును తీసుకువచ్చారని పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఆయన దార్శనిక నాయకత్వం , ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతతో సామాజిక చైతన్యంపై చిరస్థాయిగా ముద్ర వేశారన్నారు. అందుకే భారతరత్నకు ఆయన పేరును సిఫారసు చేయడానికి అర్హుడని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ అంకితభావంతో సామాజిక న్యాయం కోసం పాటుపడ్డారని, సాధికారతలో మహిళల హక్కులు, ప్రజాస్వామ్య సూత్రాల పట్ల తిరుగులేని నిబద్ధత, సమాజం, దేశం పట్ల ఆయన చేసిన సేవలకు, నిబద్ధతకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమేనని అన్నారు. ఎన్టీఆర్‌కి ఈ ప్రతిష్టాత్మకమైన గౌరవాన్ని అందించడం ద్వారా, ప్రజా జీవితంలోని అన్ని రంగాలలో శ్రేష్ఠతను, నాయకత్వాన్ని గుర్తించాలనే మా నిబద్ధతను పునరుద్ఘాటించడమే కాకుండా ఆయనకు నివాళుల ర్పిస్తున్నామని చెప్పారు. ప్రత్యేక చొరవ తీసుకుని, పార్లమెంటు ద్వారా ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డును ప్రదానం చేయడం ద్వారా మన దేశానికి ఆయన చేసిన అమూల్యమైన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రాంబాబు నాయక్



**ఖమ్మం, మార్చి 11, ( నినాదం న్యూస్):** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బిఎస్పీ వైరా నియోజకవర్గ ఇంఛార్జి, వైరా పట్టణానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ బాణోతు రాంబాబు నాయక్ ను ఆదివారం సాయంత్రం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నియమించారు. ఈ సందర్భంగా బాణోత్ రాంబాబు నాయక్ మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం, విద్య, సేవా దృక్పథం, మహనీయుల చరిత్ర ఆధారంగా పనిచేసే వ్యక్తులకు బిఎస్పీలో తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీతో బీఆర్ఎస్ పొత్తులో భాగంగా ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరావు గెలుపునకు సమన్వయ కమిటీలను ఏర్పాటుచేసి బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. అదేవిదంగా గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. బీఎస్పీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ టిఆర్ఎస్ తరపున పోటీచేస్తున్న నామా నాగేశ్వరావును గెలిపించి కానుకగా ఇస్తామని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన రాంబాబు నాయక్ ను జిల్లా నాయకులు బానోత్ రజినీ బాయి, మంజుల, వైరా నియోజకవర్గ నాయకులు నల్లగట్ల ప్రవీణ్, మహేష్, వాసు, ఆదినారాయణ, కృష్ణార్జున తదితరులు అభినందించారు.

# ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే వివరించాలి

- **ఎస్బిఐ బ్యాంకు ముందు జరిగిన ధర్నాలో సిపిఐ(ఎం) డిమాండ్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 11 (నినాదం న్యూస్)**
భారత కమ్యూనిస్టు పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎస్బిఐ బ్యాంకు ముందు ఎన్నికల బాండ్ల వివరాలు తక్షణమే వెల్లడించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బందు సాయిలు మాట్లాడుతూ..ఎలక్ట్రోలలు బాండ్ల వివరాలను వెల్లడించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్బిఐ పాటించాల్సిందేనని సిపిఎం డిమాండ్ చేసింది. సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయంలో భాగంగా ఈరోజు భూపాలపల్లి ఎస్బిఐ బ్యాంకు ముందు ఎన్నికల బాండ్ల వివరాలు తెలియజేయాలని డిమాండ్ చేస్తూ మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా ఎస్బిఐ యాజమాన్యం తక్షణమే వెల్లడించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మోడీ ప్రభుత్వం ఒత్తిడికి తలోగ్గి ఎన్నికలు అయ్యేదాకా ఎలక్ట్రోలు బాండ్ల వివరాలను వెల్లడించకుండా నాంచాలని ఎస్బిఐ చూస్తుందని, దీనికి వ్యతిరేకంగా ఎస్బిఐ ల ఎదుట నిరసన కార్యక్రమము తెలియజేయడం జరిగింది. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని తీర్పు చెపుతూ ఈ బాండ్లకు సంబంధించిన వివరాలన్నింటిని మార్చి ఆరులోగా ఎన్నికల కమిషన్ అందజేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్బిఐ విఫలమయిందని అన్నారు. ఈ సమాచారాన్ని ఇవ్వడానికి ఎస్బిఐకి ఇచ్చిన మూడు వారాల గడువు ముగిసిందని తెలిపారు. ఆ వివరాలను వెల్లడించడానికి బదులు ఎస్బిఐ గడువు ముగిస్తున్న సమయంలో మరో 116 రోజులు అదనపు గడువు కావాలని కోర్టును ఆశ్రయించిందని అన్నారు. జూన్ 30 కల్లా మొత్తం కోరిన సమాచారమంతా అందజేస్తామని తెలిపిందని వివరించారు. అంటే ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించకుండా ఉండేందుకు పన్నాగం పన్నట్లుగా స్పష్టం అవుతుందని సిపిఎం పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ తెలిపింది. తన కార్యకలాపాలన్నింటినీ డిజిటల్ చేసిన ఎస్‌బిఐ ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను కొద్ది రోజుల్లో పొందుపరిచి ఇవ్వలేకపోయిందంటే నమ్మశక్యంగా లేదని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువస్తున్న వర్తిల్లా కారణంగానే ఎస్బిఐ ఈ నిర్ణయం తీసుకుందని సిపిఎం పార్టీ భావిస్తుంది. ఇప్పటికైనా ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలన్నీ ఎస్బిఐ అందజేసేలా సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాట్లు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్బిఐ చైర్మన్ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పబ్లిక్ బ్యాంకును బిజెపి బ్యాంకుగా మార్చవద్దని కోరుతున్నట్లు ప్రకటించారు. ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల బాండ్లు మోడీ అతిపెద్ద అవినీతి బాగోతం అని, అట్టి బాగోతాన్ని బయటపెడితే పరువు పోతుందని, ఎస్బిఐ కాపాడడానికి ఎందుకు ప్రయత్నిస్తుందని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఎస్బిఐ బ్యాంకు మోడీ జేబు సంస్థ కాదని ప్రజలందరి పబ్లిక్ సంస్థ అని, సుప్రీంకోర్టు చెప్పినా బేకాతరి చేయకపోవటం అన్యాయమని, ఇప్పటికైనా ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే ఎన్నికల కమిషన్ అందజేయాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. కార్లర్స్ కాలనీ శ్రామిక భవన్ నుండి ఎస్బిఐ బ్యాంకు వరకు జరిగిన ర్యాలీ అనంతరం ఎస్బిఐ బ్యాంకు ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెలిశెట్టి రాజయ్య వంగాల లక్ష్మక్క, శేఖరు, సురేషు, మహేందర్, రజిని, కిరణ్, శ్రీధర్, రవి, ఉష, స్వాతి, రోజా, జ్ఞానేశ్వరి, పోచమ్మ, లక్ష్మీనారాయణ, కోసర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో జయ విద్యార్థుల హవా..



**కోదాడ, మార్చి 11 (నినాదం న్యూస్)**
యూనిఫైడ్ కౌన్సిల్ వారు జాతీయస్థాయిలో నిర్వహించిన నేషనల్ లెవల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ లో కోదాడ జయ ఐ ఐ టి ఒలంపియాడ్ స్కూల్ నుండి జాతీయ స్థాయిలో 100 లోపు 20 ర్యాంకులు సాధించారని పాఠశాల కరెస్పాండెంట్ జయ వేణుగోపాల్ సోమవారం తెలిపారు. 7వ తరగతి నుండి అల్ ఇండియా 15వ ర్యాంకు కె. శ్రీచరణ్,8వ తరగతి నుండిఆల్ ఇండియా 50వ ర్యాంకు జి. లలితాదిత్య,9వ తరగతి నుండి ఆల్ ఇండియా 37వ ర్యాంకు బి. అక్షయ్కుమార్,10వ తరగతి నుండిఆల్ ఇండియా 49వ ర్యాంకు జి. లోకేష్ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, తోడ్పడిన తమ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయవేణుగోపాల్ డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు పాల్గొని తమకు సహాయ సహకారాలు అందిస్తున్న తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీతారామచంద్ర దేవాలయ చైర్మన్ ఎన్నిక



**నూతనకల్, మార్చి 11 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని మిరియాల గ్రామంలో రెండో భద్రాద్రిగా సీతారామచంద్రస్వామి దేవల కమిటీ చైర్మన్ గోరుగంటి రామచంద్రరావును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది తన ఎన్నికకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ గ్రామ నాయకులు చక్రయ్య, వీరన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి తప్పకుండా నిర్వర్తించి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తానని తెలియజేశారు. వైస్ చైర్మన్ వెంకన్న, డైరెక్టర్లు కొమరమల్లు, ప్రసాద్, దివ్య, రేణుక,రవీందర్ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దశరథ, కిరణ్, రమేష్, లింగయ్య, వెంకన్న, శ్రీనివాస్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సాయుధ బలగాలతో పోలీస్ కవాతు

- **ప్రజల్లో ఆత్మవిశ్వాసం కలిగించేందుకే పోలీసుల కవాతు**



**వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 11(నినాదం న్యూస్)**
వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశానుసారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం, బరోసా, భద్రత కలిగేలా జిల్లా పోలీసులు, ఐటీ బిపి కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ కవాతు అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి ఏఆర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు వనపర్తి డీఎస్పీ వేంకటేశ్వరరావు తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ కవాతు ను పాలిటెక్నిక్ కాలేజ్ నుండి ప్రారంభమైవివేకానంద చౌరస్తా, టౌన్ పోలీస్ స్టేషన్, శంకర్ గంజ్, గాంధీ చౌక్, గాంధీ నగర్, మారెమ్మ కుంట, అంబేద్కర్ చౌక్, రాజీవ్ చౌక్, బస్ డిపో మీదుగా టౌన్ హాల్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, బరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలోని అన్ని మండలాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, పార్లమెంట్ ఎన్నికల లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలు కలిసి విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు. బందోబస్తు మాత్రమే కాకుండా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్కు పోస్టులో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ శ్రీ వీరారెడ్డి కేంద్ర సాయుధ బలగాల అసిస్టెంట్ కమాండెంట్ రాము మండల్ వనపర్తి సిఐ నాగభూషణం రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పట్టణ ఎస్ఐ జయన్న, రామరాజు ఆర్ఎస్ఐలు, వినోద్ పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

- **కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి**
- **మాజీ ఎమ్మెల్యే చల్లా**



**పరకాల, మార్చి 11 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అంటేనే కరువులు కష్టాలని,ఈ కరువు కాలం తెచ్చింది కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామంలో బి.ఆర్.ఎస్.మండల స్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హాజరయ్యారు . ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డిమాట్లాడుతూ.నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్.ప్రభుత్వ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నాం.కానీ నేడు ప్రస్తుత ఎమ్మెల్యేకి పరకాలలో అభివృద్ధి కనిపిస్థలేదని అనడం హాస్యాస్పదంగా ఉంది. అని ఎద్దేవా చేశారు. పాత ఆకులు రాలిపోతేనే కొత్తఆకులుచిగురిస్తాయి.పార్టీకి ద్రోహం చేసి ఒక్కరూ పార్టీ మారితే పది మంది కొత్త వారిని తయారుచేయగల సత్తా మన బి.ఆర్.ఎస్.పార్టీకి ఉంది. అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని,పరకాల నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కక్ష సాధింపుచర్యలపై కాదు మీ అధికారం చూపేది..ప్రజా సమస్యల పరిష్కారం కోసం చూపండి. బి.ఆర్.ఎస్.కార్యకర్తలపై ఎలాంటి దుచ్చర్యలకు పాల్పడిన ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, సొసైటీ చైర్మన్లు, సభ్యులు బి.ఆర్.ఎస్.నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ నరేంద్ర కుమార్‌ను సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 11 (నినాదం న్యూస్)**
డాక్టర్ నరేంద్ర కుమార్‌ను అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ నరేంద్ర కుమార్ ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ సందర్భంగా అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ హైదరాబాదులో దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారక అవార్డు రాష్ట్రంలోని మూడు విభాగాల్లో ప్రావీణ్యం సాధించిన, మూడు విభాగాలకు చెందిన రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్మారక అవార్డు ప్రకటించిన వారిలో ముఖ్యులుగా డాక్టర్ నరేంద్ర కుమార్ ఉండడంతో పాటు ఆయనకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా సన్మానించి అవార్డు ఇచ్చిన క్రమంలో, వనపర్తి పట్టణానికి వనపర్తి జిల్లాకు పేరు వచ్చిందని, వనపర్తికి పేరు తెచ్చిన మన జిల్లా సూపరింటెండెంట్ డా నరేందర్ కుమార్ ఐక్యవేదిక ఘనంగా సన్మానించడం జరిగింది వనపర్తిలో పనిచేస్తూ వనపర్తికి మంచి పేరు తెచ్చిపెట్టడం శుభసూచకమని, ఇలాంటి వారిని వనపర్తి ఆదరిస్తుందని వారికి ప్రజల తరఫున మేము ముందుకు వచ్చి ఘనంగా సత్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ పేర్కొన్నారుడాక్టర్ నరేంద్ర కుమార్ సౌత్ ఇండియాలోనే 30 వేల ఆపరేషన్ చేసి రికార్డు సృష్టించారని వారికి ఈ సందర్భంగా మేము ఈ చిరు సత్కారం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ కళాకారుడు దప్పు స్వామి, దళిత సంఘ నాయకుడు గంధం సుమన్, నాయకులు శివకుమార్ ,శంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.




# మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **జిపి కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య**




**తొర్రూరు, మార్చి 11 (నినాదం న్యూస్)**
గ్రామపంచాయతీ కార్మిక హక్కులను హరించే మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేసి.. పంచాయిత కార్మికుల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సంఘం (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు డివిజన్ కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మామిడాల యశస్విని రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా హాజరైన చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత ఐదు నెలల నుండి వేతనాలు అందక గ్రామపంచాయతీ ఉద్యోగులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మల్టీపర్పస్ వర్కర్ విధానంతో ఉద్యోగ భద్రత కోల్పోయారని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన 9,500 వేతన చట్టం అందరికీ అందడం లేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఐదు నుండి ఏడు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని అన్నారు. జీవో నెంబర్ 51 సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి.. అర్హత కలిగిన కారోబార్ బిల్ కలెక్టర్ లకు పంచాయతీ సహాయ కార్యదర్శిలు గా నియమించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం 15,500 చెల్లించాలని... ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 5 లక్షల ఇన్సూరెన్స్ అమలు కోసం విధివిధానాలను ఖరారు చేయాలని అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు అమలు చేసి ఆదివారం మరియు పండుగ సెలవులను కూడా పంచాయతీ కార్మికులందరికీ వర్తింపజేయాలని.. కార్మికులు చనిపోతే దహన ఖర్చుల నిమిత్తం 20000 రూపాయలు చెల్లింపులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జమ్మల శ్రీనివాస్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న, వరంగల్ జిల్లా అధ్యక్షులు గూడెల్లి ఉప్పలయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్, బసవ రామచందర్, బానోతు లక్ష్మణ్, గార ఉపేందర్, సోమారపు వెంకన్న, పంతం యాదగిరి, పాలకుర్తి నియోజకవర్గం లోని మండలాల పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి



**నూతనకల్, మార్చి 11 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది కరెంట్ షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందాడు ఈ విషాదకర సంఘటన టీక్యాతండా గ్రామం నూతనకల్ మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు ఆదివారం సాయంత్రం 7 గంటల సమయంలో భూక్య సురేందర్ తండ్రి రణిజా (34) తన ఇంటి ముందు ప్రమాదవశాత్తు కరెంట్ షాట్ సర్కులేషన్ గురై మృతి చెందాడు. వెంటనే స్థానికులు సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతుడికి భార్య స్వరూప ఇద్దరు ఆడపిల్లలు ప్రవళిక (8), చందన (4), మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సైదులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేసుకోవాలి

- **జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 11 (నినాదం న్యూస్)**
అనివార్య కారణాల వలన వివిధ కేసులలో చిక్కుకొని సతమతం అవుతున్న వారికోసం నిర్వహించ తలపెట్టిన జాతీయ లోక్ అదాలత్ 16 మర్చి 2024 రోజున జరగనుంది, రాజి మార్గాన్ని ఎన్నుకోవడం ద్వారా విలువైన సమయం వృధా కాదని, డబ్బులు కూడా పొదుపు అవుతాయని జడ్జి గారు అన్నారు. భార్య భర్తల మధ్య వచ్చే తగాదాలను పెద్దవి చేసుకోకూడదని జడ్జి జయరాం రెడ్డి అన్నారు. కోర్టులకు ఎక్కి విడాకులు తీరుకుంటే నష్టమే తప్ప లాభం ఎం ఉండదు అని అన్నారు. భారతీయ వివాహ వ్యవస్థకు అందరు లోబడి జీవించాలని కోరారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్ట్ ప్రాంగణాల్లో ప్రీ లిటిగేషన్స్, ఎలెక్ట్రిసిటీ, మోటార్ ఆక్సిడెంట్ కేసులు, ఇన్సూరెన్స్, కంపౌండింగ్ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మెయింటనెన్స్ కేసులు, ఫ్యామిలీ డిస్ప్యూట్, బ్యాంకు లోన్ తగాదాలు, రాజి పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు పరిష్కరించబడతాయని కావున ప్రజలు, న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఆర్టీసీ కార్పొరేషన్, చిట్ ఫండ్ కంపెనీల వారు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ చలాన్ కేసులు, డిసాస్టర్ మానేజ్మెంట్ సంబంధించిన కేసులు ప్రతీరోజు పరిష్కరించబడతాయన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కరించబడిన కేసులు అంతిమ తీర్పులుగా ఉంటాయన్నారు. ఇలాంటి వాటికి అప్పీల్ కూడా ఉండదన్నారు. ఇంతకుముందు కోర్టు ఫీజు చెల్లించిన యెడల తిరిగి ఫీజులు పొందే అవకాశం ఉంటుందని జడ్జి జయరాం రెడ్డి తెలిపారు.

## ఎండిపోతున్న పంటలకు నీళ్లివ్వండి



**నూతనకల్, మార్చి 11 (నినాదం న్యూస్)**
ఎండిపోతున్న పంటలను రైతులను కాపాడేందుకు వెంటనే ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందించాలని మండల పరిధిలోని సోమవారం తాసిల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య మాట్లాడుతూ. కాలువల నీళ్లు రాక ఆయకట్ట వరకు నీరు అందకపోవడంతో చెరువులు, కుంటలు, నీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రైతులు కొత్త బోర్లు వేయిస్తూ అప్పుల పాలు అవుతున్నారని వ్యవసాయ బావుల్లో పూడికతీత పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ దుస్థితిని అధిగమించాలంటే వెంటనే రైతుల ప్రయోజనాలపై దృష్టి సారించాలని తగిన పరిష్కారం చూపకపోతే పోరాటాలకు సైతం సిద్ధమవుతామని పేర్కొన్నారు. ఈనాటి కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగారెడ్డి ,దేశోజు మధు, అశోక్, శ్రీను, అనిల్, సత్తయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## 5 వందల రూపాయలకే నేరుగా లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ అందించాలి

- **ప్రజా సంఘాల నాయకుడు పీక కిరణ్**



**కాటారం, మార్చి 11 (నినాదం న్యూస్)**
కాటారం మండల కేంద్రంలో ప్రజాసంఘాల నాయకుడు పీక కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న గ్యాస్ సిలెండర్ నేరుగా 500 రూపాయలకు లబ్ధిదారులకు అందించాలి. ముందు మొత్తం పైసలు చెల్లించి గ్యాస్ సిలెండర్ తీసుకుంటే ఆ తర్వాత లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో పైసలు జమ చేస్తాము అనే విధానాన్ని ఉపసంహరించుకోవాలి, బ్యాంకులకు వెళ్లి పైసలు తీసుకోవాలన్నా పట్టణం మరియు మండల కేంద్రాలకు వెళ్ళక తప్పదని ప్రభుత్వం ఇస్తే పైసలు ప్రయాణాల ఖర్చులకే అయిపోతాయి, తీసుకోవటం ఇవ్వడం కాకుండా మొదటనే 500 రూపాయలు తీసుకొని గ్యాస్ సిలెండర్ ఇస్తే ఏ గందరగోళం ఉండదు గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా సబ్సిడీ పైసలు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని చెప్పి రెండు మూడు నెలలు జమ చేసి ఆ తరువాత జమ చేయలేదు మొత్తం పైసలు ముందు చెల్లించి గ్యాస్ సిలెండర్ తీసుకోవాలన్న పేదలకు ఆర్థికంగా ఇబ్బందిగా ఉంటుంది వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని నేరుగా లబ్ధిదారులకు 500 రూపాయలకు గ్యాస్ సిలెండర్ ఇవ్వాలని పీక కిరణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అక్కల బాపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్టోరల్ బాండ్ల వివరాలు వెంటనే ఇవ్వాలి

- సిపిఎం ఆధ్వర్యంలో ఎస్‌బీఐ బ్యాంక్ ముందు ధర్నా




**మిర్యాలగూడ, మార్చి 11 (నినాదం న్యూస్)**
ఎలక్టోరల్(ఎన్నికల )బాండ్లను రద్దు చేస్తూ, వెంటనే ఎన్నికల బాండ్ల వివరాలు సుప్రీంకోర్టుకు సమర్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ లు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్బిఐ బాండ్ల వివరాలను వెల్లడించకపోవడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్ద ఉన్న ఎస్బిఐ బ్రాంచ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్బీఐ ప్రజల బ్యాంకుగా కాకుండా బీజేపీ బ్యాంకు గా వ్యవహరిస్తుందని ఆరోపించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను సైతం ఎస్బిఐ బేఖాతరు చేయడం క్షమించ రాని నేరమని అన్నారు . బీజేపీ అన్ని వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకున్నట్లు ఎస్బిఐ నీ కూడా పెట్టుకున్నట్టు కనిపిస్తుందన్నారు. ఎన్నికల బాండ్లతో వేల కోట్లు వసూళ్లు చేసిన బీజేపీ తన బండారం బయట పడుతుందన్న భయంతోనే వివరాలు వెల్లడించ కుండా ఎస్.బి.ఐపై ఒత్తిడి చేస్తున్నట్టు అయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, నూకల జగదీష్ చంద్ర, పరశు రాములు, తిరుపతి రామ్మూర్తి, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, వినోద్ నాయక్, నాయకులు రొండి శ్రీనివాస్, దేశి రామ్ నాయక్, వెంకటరమణ రెడ్డి, పిల్లుట్ల సైదులు, పాపా నాయక్, దయానంద్, వెంకటేశ్వర్లు,ఊర్మిల, పులమ్మ, బిక్షం,రామారావు, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వేల్ఫేర్ సోసైటీ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 11 (నినాదం న్యూస్)**
పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఔట్ లెట్ ను నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను సోమవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేటు పెట్రోలు బంక్ ల కంటే కూడా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే ఔట్లెట్లు ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నాయని అన్నారు. అంతేకాకుండా పోలీస్ శాఖ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నడపబడే ఈ పెట్రోల్ బంక్ నుండి వచ్చే లాభాలను పోలీసు కుటుంబాల సంక్షేమానికి వెచ్చించాలని నిర్ణయించడం ఎంతో గొప్ప విషయమని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగినవార్‌ను అభినందించారు. పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పెట్రోల్ బంక్ నుండి వచ్చే లాభాలను పూర్తిగా పోలీస్ కుటుంబాల సంక్షేమానికి వెచ్చిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సి.జి.యం శుభ్రత్ రత్ మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఐ.ఓ.సి ఔట్ లెట్ ప్రారంభించడం ఇదే ప్రధమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఐ.పి.ఎస్. బి. చైతన్య రెడ్డి, సీనియర్ మేనేజర్ మోహన్ కిషోర్, నిజామాబాద్ ఆర్మ్ డ్ ఎ.సి.పి రాజా వెంకట్ రెడ్డి, నాగయ్య, నిజామాబాద్ ఐ.ఓ.సి.సి.ఎల్ ఆఫీసర్ క్రాంతి కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించడం పట్ల హర్షం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలాభిషేకం



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 11 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ, ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ ఇండ్లు ఇండ్ల సాధన కమిటీ అధ్యక్షులు ధ్యారంగుల కృష్ణ , ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో సోమవారం విజ్ఞాపన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలాబిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలకు ఇండ్లు ఇవ్వకుండా కాలయాపన చేసిందని, అందుకే ప్రజలు అధికారానికి దూరంగా ఉంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో జేర్రిపోతుల శ్రీధర్, గంగాధర్, భాస్కర్, లావణ్య, రామచందర్, మునవర్, రహమత్, స్వప్న, లత, నాగలక్ష్మి పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- అంకిత భావంతో పని చేయాలి జిల్లా ఎస్పి కిరణ్ ఖారే

**కాటారం, మార్చి 11 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధికల్పనే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. సోమవారం కాటారం మండలం, బి, ఎల్ ,ఎం గార్డెన్స్ లో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి పేరుగాంచిన 65 కు పైగా పరిశ్రమల్లో 6 వేల ఉద్యోగ అవకాశాలున్నాయని. యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీరో నుండి అన్ని విద్యార్హతలున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మారుమూల ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు వివిధ కంపెనీలు ముందుకు రావడం చాలా సంతోషమని చెప్పారు. ఉన్నత చదువులు చదివి ఉన్న యువతకు ఇదొక చక్కటి అవకాశం అని చెప్పారు. ఇటీవల వైద్యశాఖలో 27 పోస్టులు భర్తీకి చర్యలు చేపడితే దాదాపు 500 మందికి పైగా నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకున్నారని, ప్రభుత్వ రంగంలో లిమిటెడ్ పోస్టులు ఉంటాయని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుండి మన రాష్ట్రంలో ఉపాధి కొరకు వస్తున్నారని. మన యువత వరంగల్, హైదరాబాదు పట్టణాలకు వెళ్లి ఉపాధి పొందాలని చెప్పారు. భారతదేశంలోని అతి పెద్ద కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని, యువత ఆసక్తి చూపాలని మెల్ల, మెల్లగా వేతనాలు పెరుగుతాయని, ప్రారంభంలో ఏ స్థాయి ఉద్యోగికైనా తక్కువ వేతనం వస్తుందని నిరాశ చెందకుండ ఉండాలని చెప్పారు. తన తండ్రి 500 రూపాయలకు ప్రైవేట్ కంపెనీలో విధులు నిర్వహించారని క్రమేణా వేతనం పెరుగుతూ వచ్చినట్లు చెప్పారు. కష్టపడి వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావంతో పని చేస్తే వేతనం పెరగడంతో పాటు గుర్తింపు వస్తుందని, తద్వారా తల్లిదండ్రులపై ఆధారపకుండా మన కాళ్లపై మనం నిలబడటానికి అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. తాను ఒకటిన్నర సంవత్సరాల పాటు ప్రైవేట్ సంస్థలో ఉద్యోగ విధులు నిర్వహించానని, తల్లిదండ్రులపై ఆధారపడకుండా సొంతంగా వచ్చిన వేతనంతో సివిల్ సర్వీసెస్ కు సన్నద్ధమయ్యానని చెప్పారు. మనం ఉన్న ప్రాంతంలోనే ఉపాధి కల్పన జరగాలంటే కష్టమని ఉపాధి అవకాశాలు లభించే చోటుకు మనం వెళ్లి సద్వినియోగం చేసుకొవాలని తాను డిల్లీ నుండి,



జిల్లా ఎస్పి మహారాష్ట్ర నుండి వచ్చి ఇక్కడ పనిచేస్తున్నామని అలానే యువత ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే ఎలాంటి సందేహం లేకుండా నిరభ్యంతంగా వెళ్లాలని సూచించారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ మారు మూల ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు మెగా జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషమని చెప్పారు. యువత కెరీర్ ని మంచిగా మలుచుకోవాలని, తద్వారా తల్లిదండ్రులకు, మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన సూచించారు. అనంతరం ఉద్యోగ నియామకపత్రాలను అందచేశారు.

# పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

- రెండు లక్షల రుణమాఫీపై ప్రకటన చేయాలి
- విలేకరుల సమావేశంలో పోతినేని సుదర్శన్

**మిర్యాలగూడ, మార్చి 11 (నినాదం న్యూస్)**
నీళ్లు లేక ఎండిపోయిన పంట పొలాలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అనుదితి ఫంక్షన్ హాల్ లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగునీరు లేక నల్గొండ ఖమ్మం జిల్లాలో వరి పంట పూర్తిగా ఎండిపోయాయని మిర్చి పంటకు తెగుళ్లు వచ్చి దెబ్బతిన్నాయని ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పంట వివరాలను సేకరించి రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆందోళన తరంగా మారిందని తీవ్ర ఆందోళనకు ఒత్తిడి గురవుతున్నారని పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారని నీటి విడుదల చేసింది అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం దానిపై దృష్టి పెట్టలేదని ఆరోపించారు. ఎండిపోతున్న పంటల సమస్యను కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని దూర దృష్టి లేకపోవడం కారణం తోనే పంటలు పూర్తిగా ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న రైతు భరోసా కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎన్నికల



మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కౌలు రైతుల విషయంపై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. వారిని ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా రైతులందరూ ఎదురుచూస్తున్న రెండు లక్షల రుణమాఫీ ని ఎప్పుడు అమలు చేస్తారో తేదీని స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కష్ట కష్టాలు పడి పండించిన పంటకు ప్రభుత్వం మంచి ధర కల్పించి వారిని ఆదుకోవాలని కోరారు. ఎన్నికల బాండ్ల విషయంలో ఎస్బిఐ అనుసరిస్తున్న వైఖరి సరైంది కాదని తక్షణమే ఎన్నికల్ల బాండ్ల వివరాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్‌ను సన్మానించిన మోసిన్ ఖాన్



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 11 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ గా నియమితులైన హరూన్ ఖాన్ ను మోసిన్ ఖాన్ ఘనంగా సన్మానించారు. సోమవారం మాలపల్లి లోని కార్పొరేటర్ హరూన్ ఖాన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పొలిటిషియన్ బోర్డు మెంబర్ గా నియమితులైన హరూ న్ ను పూలమాల, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇమ్రాన్, ముజాహిద్ ఖాన్, రిజ్వాన్ ఉల్లా ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలో పాల్గొన్న డా.విశాల్



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 11 (నినాదం న్యూస్)**
ఇండియన్ అసోసియేషన్ జెరియాట్రిక్ మెంటల్ హెల్త్ (జాతీయ వృద్ధుల మానసిక ఆరోగ్య సంస్థ) ఆధ్వర్యంలో జాతీయ మహాసభలు హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ మహాసభలు ఈ యేడాది హైదరాబాల్ లో నిర్వహించారు. ఈ మహాసభకు నిజామాబాద్ కు చెందిన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు ప్రొ.డా.విశాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.విశాల్ ప్రసంగిస్తూ వృద్ధులలో వస్తున్న వివిధ రకాల మానసిక సమస్యలు వాటికి నూతన చికిత్స విధానాలను ఈ మహాసభలలో చర్చించారు. వృద్ధులలో మెదడు ఉత్తేజపర్చడం, చికిత్స ద్వారా ఆందోళన, డిప్రెషన్, న రాల సంబంధ వ్యాధులకు ఎలా చికిత్స చేయాలనే అంశంపై మాట్లాడారు. డా.సాయికృష్ణ, డా.విద్య, డా.విశాల్, డా.సందీప్ ,డా.కార్తీక్ ల బృందం ఈ మహాసభలకు ప్రసంగించారు. జాతీయ అధ్యక్షులు డా.గీతం సాహ, ప్రధాన కార్యదర్శి డా.నిరంజన్ పాల్, డా.ప్రసాద్ రావు తదితరులు అభినందించారు.

# సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలి

- నర్సింహులపేట ఎస్ఐ గండ్రాతి సతీష్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి11 (నినాదం న్యూస్)**
సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహిస్తే ప్రతి ఒక్కరూ శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని నర్సింహులపేట ఎస్ఐ గండ్రాతి సతీష్ అన్నారు. ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో రాజీవ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా జరిగిన క్రీడలు ఆదివారం రాత్రితో ముగిసాయి. ఈ ముగింపు సమావేశానికి ఎస్ఐ సతీష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ క్రీడల్లో మొదటి విజేతగా నూతనకల్లు జట్టు నిలిచి ట్రోఫీతో పాటు రూ.40వేల నగదు బహుమతిని, ద్వితీయ బహుమతిని ఎర్రబాడు జట్టు రూ.30వేలు, తృతీయ బహుమతిని భూపాలపల్లి జట్టు రూ.25వేలు, చతుర్థి బహుమతిని గిరిమిల్ల జట్టు రూ.15వేలు, పంచమ బహుమతిని ఆలేరు జట్టు రూ.8వేల నగదుతో పాటు ట్రోఫీని గెలుచుకున్నారు. విజేతలకు ఎస్ఐ సతీష్ మరియు దాతల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ.. మన దేశంలోని యువతను ప్రోత్సహిస్తే ప్రపంచంలో భారతదేశం నెంబర్ వన్ అవుతుందని అన్నారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడలను నిర్వహించడం గొప్ప విషయం అని రాజీవ్ యువజన సంఘం సభ్యులను ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్షుడు దోమల యాదగిరి, రేఖ అనిల్, పొన్నం శ్రీకాంత్, కాస యాకన్న, గౌని యాదగిరి, రావుల యాకన్న, కదుదుల వెంకటేష్, పొన్నం సోమేష్, కదుదుల దిలీప్, నిమ్మల శ్రీను, నీలం వీరన్న, దోమల యాకస్వామి, ఎర్ర రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు జినుకల అనురాధ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరోజు రాజశేఖర్, కదుదుల రామకృష్ణ, మంచినీళ్ళ రవీందర్ రెడ్డి, వేముల విజయ పాల్ రెడ్డి, గుండాల బిక్షం, ఏరనాగి రమేష్, ఏరనాగి వెంకన్న, ఎండి మున్వర్, కొంపెల్లి యాకన్న, ఎండి మహబూబ్ ఖాన్, మైదం మల్లయ్య, దాతలు బండ శ్రీనివాస్, జాటోత్ శ్రీనివాస్, బానోత్ దస్రు నాయక్, కొండ్రెడ్డి ఎల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక్కాగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 11 (నినాదం న్యూస్)**
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్టును పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అధ్యక్షతన రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో తీసుకోవలసిన చర్యలు ఎన్నికల విభాగాల, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఆదాయ, ఖర్చుల వివరాలు, సిట్టింగ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ, తదితర విభాగాలు భారత ఎన్నికల సంఘం సూచించిన ఆదేశాల మేరకు పక్కాగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్టును జిల్లాలో అమలు చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు డొమెస్టిక్, వైలెన్స్, వివిధ



రాజకీయ పార్టీల ప్రకటనల ముందస్తు అనుమతులు, బహిరంగ సభలు, సమావేశాలు, ఎన్నికలకు సంబంధించిన ప్రతి పనిని ఎలాంటి ఆలస్యం లేకుండా స్పష్టమైన సమాచారం నివేదికలు రోజువారీగా సమర్పించాలని ఆయన అన్నారు. రోజువారి ఖర్చుల నివేదిక వివరాలు ఎక్స్పెండిచర్ అధికారులు పక్కాగా రికార్డ్సని నిర్వహించి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, డిప్యూటీ సీఈఓ నర్మద, సురేష్ డిసిఓ, ఎలక్షన్ సూపరిండెంట్, ఈడిఎం తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఎన్నికలు దేశ ప్రజల భవిష్యత్తుకు ఆధారం

- దేశానికి కమ్యూనిస్టులు అవసరం
- బిజెపిని ఓడించేందుకు కలిసికట్టుగా పోరాడుదాం
- నియోజవర్గ స్థాయి సమావేశంలో జూలకంటి

**మిర్యాలగూడ, మార్చి 11 (నినాదం న్యూస్)**
జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు దేశానికి దేశ ప్రజల భవిష్యత్తుపై ఆధారపడి ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని అనుదితి ఫంక్షన్ హాల్లో లెనినిజం.. పునాదులు అనే అంశంపై నియోజవర్గ స్థాయి స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తో కలిసి ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు స్వచ్ఛందంగా జీవించే ఈ దేశంలో మతోన్మాద రాజకీయం జరుగుతుందని ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు. మోడీ పాలనలో పేదలు మరింత పేదరికంలో పడిపోయారని కేవలం కార్పొరేట్లకు మాత్రమే ప్రజల సంపాదన దోచిపెడుతున్నాడని విమర్శించారు. ప్రస్తుతం దేశం ప్రమాదకరంలో ఉందని భవిష్యత్తులో మరోమారు మోడీ గెలిస్తే దేశం మరింత ప్రమాదకర స్థితిలో పడిపోతుందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఒకే దేశం, ఒకే మతం, ఒకే ఆహారం, ఒకే ఎన్నిక అమలకు వస్తుందని మోడీని ఓడించి దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. బిజెపి వ్యతిరేక ఓటు చీలకుండా దేశవ్యాప్తంగా ఇండియా కూటమి ఏర్పడిందని, బిజెపిని ఓడించడమే లక్ష్యంగా పోరాడుతున్నామని చెప్పారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ని ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశానికి కమ్యూనిస్టులు అవసరమని ఎన్నికల్లో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషిస్తారని చెప్పారు. ఎన్నికల బాండ్లు కొనుగోలు చేయని ఏకైక పార్టీగా కమ్యూనిస్టు పార్టీ ఉందని చెప్పారు. మోడీ ఒత్తిడికి తట్టుకోలేక ఎన్నికల కమిషన్ చైర్మన్ రాజీనామా చేసినట్లు అర్థమవుతుందని ఎలాగైనా అధికారం నిలుబెట్టుకోవాలని మోడీ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ



సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్, నూకల జగదీష్ చంద్ర, భవాండ్ల పాండు, వినోద్ నాయక్, పరుశురాములు, రాగిరెడ్డి మంగా రెడ్డి, వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి, సీనియర్ నాయకులు గాదె పద్మ, సత్యనారాయణ రావు, కృపాకర్ రెడ్డి, పగిడోజు రామ్మూర్తి, పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

- హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ ఇంటి ఎదుట నిరసన
- రాష్ట్రసర్కార్ దృష్టికి తీసుకెళ్లాలని యూనియన్ ఆధ్వర్యంలో వినతి

**జమ్మికుంట, మార్చి 11 (నినాదం న్యూస్)**
గ్రామపంచాయతీ కార్మికుల ఆరు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ..తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిరీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, హుజురాబాద్ మండల కమిటీల ఆధ్వర్యంలో హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు వెళ్లి సోమవారం నిరసన తెలిపారు. హుజురాబాద్ శాసనసభ సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఇంటి ఎదుట నిరసన తెలిపిన అనంతరం కార్యాలయం ఇన్ చార్జి సతీశ్ కు వినతిపత్రం సమర్పించారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేసేందుకు ఎమ్మెల్యే కృషి చేయాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. పంచాయతీ కార్మికులకు 2 నెలల నుంచి 10 నెలల వరకు ఒక్కో గ్రామపంచాయతీలో జీతాలు బకాయి ఉండి..వారి కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని తెలిపారు. కనీస అవసరాలు తీర్చుకోలేక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. చాలీచాలని వేతనాలతో బతుకుతున్న కార్మికులకు ప్రతీ నెల వేతనాలు ఇవ్వకుండా..కార్మికులను ప్రభుత్వాలు శ్రమ దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా పంచాయతీ కార్మికుల జీవితాలు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి, కనీస వేతనం అమలు చేసి, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. జనాభా ప్రాతిపదికన కార్మికుల నియమించి, కార్మికులపై వేధింపులు అక్రమ తొలగింపులు అరికట్టాలని, వారాంతపు సెలవులు, పండుగ సెలవులు, అర్జీత సెలవులు ఇవ్వాలని అభ్యర్థించారు. తమ డిమాండ్లు పరిష్కరించేంతవరకు కార్మికుల తరపున



దశల వారీగా పోరాటాలు కొనసాగిస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు కదిరి రమేష్, జీపీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి రమాపతిరావు, కోశాధికారి ఎన్డీగా రవీందర్రావు, పెరుగు అశోక్, మహంకాళి కొమురయ్య, ఆసాలా సారయ్య, గంధసిరి సంపత్, కండే సదయ్య కదం కిషన్ రావు, శనిగరపు కొంరయ్య, లక్ష్మి, స్వరూప తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలను సత్వర పరిష్కరించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



**జగిత్యాల, మార్చి 11 (నినాదం న్యూస్)**
ప్రజావాణిలో వచ్చే ప్రజల సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే అర్జీలను సంభందిత అధికారులు పరిశీలించి సాధ్యమైనంత వరకు పరిష్కరించాలని సూచించారు. పేద వర్గాల ప్రజల కోసం ప్రవేశ పెడుతున్న పథకాలు వారికి అందే విధంగా చూడాలని తెలిపారు. భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ఉపాధి అవకాశాలు కల్పన, ఆర్థిక సహకారం వంటి అంశాల పై అర్జీలు రావడం జరుగుచున్నదని తెలిపారు. ఈ రోజు ప్రజావాణి కి 47 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ఆయా అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ ప్రజావాణి లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు దివాకర, రాంబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట డిగ్రీ కాలేజీకి ప్రహరీ గోడ నిర్మించాలి



**జమ్మికుంట, మార్చి 11 (నినాదం న్యూస్)**
జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కాలేజీ ప్రాంగణంలో ప్రహరీ గోడ నిర్మించాలని పీడీఎస్ యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ కోరారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో పీడీఎస్ యూ నాయకులు సోమవారం కాలేజీ ప్రిన్సిపాల్ కు వినతిపత్రం సమర్పించారు. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రహరీ గోడ లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలు జరగడానికి అవకాశం ఇచ్చినట్లు అవుతుందని పేర్కొన్నారు. బయట వ్యక్తులు లోపలికి రావడంతో అనేక రకాల సమస్యలు విద్యార్థులు ఎదుర్కొంటున్నారని వివరించారు. వెంటనే ప్రహరీ గోడ నిర్మించి డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రహరీ వెంటనే నిర్మించని యెడల పీడీఎస్ యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఓజ్జా శ్రీకాంత్, జక్కుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చిపోతున్న ఇసుక మాఫియా..

- అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న పోలీసులపై దురుసుగా ప్రవర్తిస్తున్న ట్రాక్టర్ యజమానులు.
- అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు
- పోలీస్ సిబ్బంది ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు
- జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి

**జమ్మికుంట, మార్చి 11 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామం నుండి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను ఆదివారం రోజున జమ్మికుంట పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ సమీపంలోని రైల్వే స్టేషన్ వద్ద పెట్టి వస్తున్న బ్లూ కోట్ సిబ్బందిని నెట్టేసి ఇసుక ట్రాక్టర్లను విలాసాగర్ గ్రామానికి చెందిన వ్యక్తులు తీసుకువెళ్లారని జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వరగంటి రవి మాట్లాడుతూ, మండలంలోని మానేరు పరివాహక ప్రాంతం అయినా విలాసాగర్ తనుగుల వావిలాల గంట్రపల్లి గ్రామాల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక



రవాణా చేస్తున్నారని అందులో భాగంగానే ఆదివారం విలాసాగర్ గ్రామానికి చెందిన వ్యక్తులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని పోలీస్ స్టేషన్కు అందిన సమాచారం మేరకు పోలీస్ బ్లూ కోర్టు సిబ్బంది పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి స్థానిక రైల్వే స్టేషన్ దగ్గర పార్కింగ్ చేస్తున్న సమయంలో పోలీస్ సిబ్బందిని నెట్టేసి బలవంతంగా ఇసుక ట్రాక్టర్లను విలాసాగర్ ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు తీసుకువెళ్లినట్లు సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు విధులను ఆటంకం కల్పిస్తూ ఇసుక ట్రాక్టర్ తీసుకువెళ్లిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిపి ఆదేశాల మేరకు పీడి యాక్ట్ కూడా నమోదు చేస్తామని వారు తెలిపారు. ఇసుక ట్రాక్టర్లను తీసుకెళ్లిన వారి గురించి ఎంక్వయిరీ చేస్తున్నామని తీసుకు వెళ్లినవారు పరారీలో ఉన్నట్లు పోలీసులు వారికోసం వెతుకుతున్నారని త్వరలోనే వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తామని సీఐ తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేయడమే పెద్ద తప్పని అలాంటిది అడ్డుకున్న పోలీసుల పై దురుసుగా ప్రవర్తిస్తూ వారి విధుల నిర్వహణకు ఆటంకం కలిగించడం ఇంకా పెద్ద నేరమని దీనిని సహించేది లేదని ఇకపై ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

## కమాన్‌పూర్ గ్రామంలో ప్రభుత్వ భూములు మాయం

- స్థానిక ప్రజా ప్రతినిధుల చేతివాటం
- కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్

**కరీంనగర్, మార్చి 11 (నినాదం న్యూస్)**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కొత్తపల్లి మండలం స్థానిక కమాన్ పూర్ గ్రామ శివారులో గల 116 సర్వే నెం స్థలాన్ని గత ప్రభుత్వంలో నాటి ఎమ్మెల్యే దివంగత ఎమ్. సత్యనారాయణ నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చందుకు గాను ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించగా అందులోని మిగులు భూమిని స్థానిక అవసరాల కోసం పార్క్ వాటర్ ట్యాంక్ కోసం వదిలిన భూమి ని ప్రస్తుత కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అండదండలతో స్థానిక కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ జింక సంపత్, ఉప సర్పంచ్ బోనాల మాదవి మునీందర్ 10 వ వార్డ్ మెంబెర్ పొన్నం మహిపాల్, 1వ వార్డ్ మెంబెర్ అరిగల సులోచన మల్లేశం, 6 వ వార్డ్ మెంబెర్ తోడేటి శారదా మధు, 7 వ వార్డ్ మెంబెర్ క్యాదాసి సతీష్, 4 వ వార్డ్ మెంబెర్ బోనాల మురళి గార్లు గ్రామంలోని స్థానిక 10 వ వార్డ్ లో నివాసముంటున్నా జేసిబి యజమాని శంషోద్దీన్ ని ఆర్థిక ఆశా రూపకంగా ప్రోత్సహించి అట్టి స్థలంలో బెస్మిట్ లు నిర్మించి తాత్కాలిక షెడ్లను ఏర్పరచి తప్పుడు దారిలో



దొంగ దస్త్రాలు,సృష్టించి ఇంటి నెంబర్లను, విద్యుత్ మీటర్లను సదరు కబ్జాదారులకు అందించి అక్రమంగా ఆ భూ స్థలాన్ని అమ్ముకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ ఆరోపించారు. ఈ విషయమై సోమవారం రోజున స్థానిక కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి లో అడిషనల్ కలెక్టర్‌కి పిర్యాదు చేసి ప్రభుత్వ భూములపై కన్నేసిన ఎంతటి వారినైనా విడిచిపెట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహమ్మద్ అమీర్, కిసాన్ కాంగ్రెస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్, గోపి, బుర్ర హరీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## 'కదనభేరి'కి తరలి వచ్చి సక్సెస్ చేయండి

- ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ నాయకుల పిలుపు

**జమ్మికుంట, మార్చి 11 (నినాదం న్యూస్)**
రేపు(మంగళవారం) కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజీ ప్రాంగణంలో జరగబోయే 'కదనభేరి' బహిరంగ సభకు 'చలో కరీంనగర్' అంటూ లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని జనానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం హుజూరాబాద్ లో పార్లమెంట్ ఎన్నికల ఇన్ చార్జి, మాజీ ఎమ్మెల్సీ నారాదసు లక్ష్మణ్ రావు తో కలిసి మీడియా సమావేశంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్



కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ గారు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వర్థినేని రవిందర్ రావు పాల్గొని మాట్లాడారు. 'ఛలో కరీంనగర్ కదనభేరి'ని విజయవంతం చేయాలని ప్రజలను, గులాబీ పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. 'బండి ఇంటికి.. వినోద్ కుమార్ ఢీల్లీ కి' వెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో ఎగరబోయేది గులాబీ పార్టీ జెండానేనని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

# ఎన్నికల బాండ్ల వివరాలు ఎలక్షన్ కమిషన్‌కు వెంటనే ఇవ్వాలి

- సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్బిఐ పాటించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

**కరీంనగర్, మార్చి 11 (నినాదం న్యూస్)**
ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని గత నాలుగేళ్లలో అమ్మిన బాండ్లు వాటిని కొన్న వారి సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మార్చి 6లోపు ఇవ్వాలని ఎస్బిఐ ని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ ఎస్బిఐ చైర్మన్ కావాలని వివరాలు ఇవ్వకుండా మోడీ అనుకూల ఎస్బిఐ వైఖరి రాజ్యాంగానికి విరుద్ధమని వెంటనే సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఎన్నికల బాండ్ల వివరాలు ఎలక్షన్ కమిషన్ కు వెంటనే ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.మోడీ అనుకూల ఎస్బిఐ నివసిస్తూ వెంటనే ఎన్నికల బాల వివరాలు ప్రకటించాలని సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో పిలుపుమేరకు కరీంనగర్ లోని ఎస్బిఐ ప్రాంతీయ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాక్య రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 15 సుప్రీంకోర్టు ఒక చారిత్రాత్మక తీర్పునిచ్చిందని సుప్రీం తీర్పు ప్రకారం ఎన్నికల బాండ్లకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని మూడు వారాల్లోగా అనగా మార్చి 6లోపు ఎలక్షన్ కమిషన్కు ఇవ్వాలని గౌడవ విధించింది. కానీ బిజెపికి అనుకూలంగా కావాలని సమాచారం ఇవ్వడానికి మూడు నెలలు గడువు పడుతుందని సుప్రీంకోర్టును కోరిందంటే ఎన్నికల ముందు ఏ పార్టీకి ఎన్ని విరాళాలు వెళ్లాయో తెలిస్తే బిజెపికి నష్టం జరుగుతుందని భావించి జూన్ 30 వరకు గడువు ఇవ్వాలని కోరిందన్నారు అప్పటికి సార్వత్రిక ఎన్నికలు ముగుస్తాయి కాబట్టి ఎలాంటి ఇబ్బంది ఉండదని ఎస్బిఐ వైఖరి తెలుస్తుంది. ప్రధానమంత్రి ఆదేశాల మేరకే ఎస్బిఐ పూర్తిగా సహకరిస్తుందని, ప్రభుత్వ బ్యాంకును ఆదర్శంగా నిర్వహించాల్సింది పోయి బిజెపికి అనుకూలంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. అందుకు సమయం పడుతుందని నమ్మించే ప్రయత్నం చేస్తుందని కేంద్ర ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గుగతుందనేది స్పష్టం అవుతుదన్నారు. ఎన్నికల బాండ్లను ఎవరు కొనుగోలు చేశారు ఏ రాజకీయ పార్టీకి దానిని విరాళంగా అందజేశారు అనే విషయాలు తెలుసుకోవాలని దేశం యావత్తు ఎదురుచూస్తున్నారు. 2019 నుండి 22,217 బాండ్లను ఎస్బిఐ జారీ చేసిందని కొన్ని బాండ్లను రాజకీయ పార్టీలు నగదు రూపంలోకి మార్చుకున్నాయని బిజెపికి సుమారు 7000 కోట్లు బాండ్ల రూపంలో వచ్చాయని ఇది పూర్తిగా క్విడ్ ప్రోకో గా ఉందన్నారు బాల నిర్వాహనకు ఐటీ ఐటీ సిస్టంను అభివృద్ధి చేయడానికి ఎస్బిఐ సుమారు 60 లక్షలు ఖర్చు చేసిందని దాని నిర్వహణ కోసం మరో 89 లక్షలు ఖర్చు చేసిందని అలాంటి డిజిటల్ టెక్నాలజీని వాడుకోకుండా మీన వేషాలు లెక్కిస్తుందన్నారు. రాజ్యాంగ వ్యవస్థలు సక్రమంగా పనిచేసినప్పుడే వ్యవస్థలు




సరిగా ఉంటాయన్నారు. ఎస్బిఐ చైర్మన్ సస్పెండ్ చేసి అరెస్టు చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎన్నికల బాండ్లవివరాలు వెంటనే భారత ఎన్నికల కమిషన్కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గీట్ల ముకుంద రెడ్డి, వర్ణవెంకటరెడ్డి, గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు యు శ్రీనివాస్, ఎడ్ల రమేష్ నరేష్ పటేల్, జిల్లా నాయకులు కోనేటి నాగమణి, గడ్డం శ్రీకాంత్ తిప్పారపు సురేష్,పున్నం రవి, కాంపెల్లి అరవింద్,సాయి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీగా వినోద్ కుమార్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం

- నేడు జరగబోయే కేసీఆర్ సభను విజయవంతం చేద్దాం
- వీణవంక ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి

**జమ్మికుంట, మార్చి 11 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర సాధకుడు అపర భగీరథుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్‌లో నిర్వహించే కథన బేరి సభను విజయవంతం చేయాలని వీణవంక ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి కార్యకర్తలకు నాయకులకు




పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ లోని ఎస్ ఆర్ ఆర్ మైదానంలో నిర్వహించే కథనభేరి బహిరంగ సభకు వీణవంక మండలం నుండి భారీ ఎత్తున టిఆర్ఎస్ అభిమానులు నాయకులు కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు సూచించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా సౌమ్యుడు ప్రశ్నించే గొంతుక ఉన్న విద్యావేత్త రాష్ట్ర మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని హిందూ కొరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించే ఈ సభను విజయవంతం చేయాలని వారు సూచించారు. ఈ సభ విజయవంతం కొరకు స్వచ్ఛందంగా గులాబీ సైన్యం తరలిరావాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంలో హుజురాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ తీసుకురావాలని మన సత్తా ఏమిటో చూపించాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## జమ్మికుంట నుండి వారణాసికి(కాశీ) ప్రతిరోజూ ట్రైన్ సౌకర్యం

- ఫలించిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రయత్నం
- నెరవేరిన జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజల కల

**జమ్మికుంట, మార్చి 11 (నినాదం న్యూస్)**
కరీంనగర్ జిల్లాలోనే అతి పెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణంలో ఉన్న రైల్వే స్టేషన్ లో బుధవారం నుండి దానాపూర్ ఎక్స్ప్రెస్ నిలపనున్నట్లు ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని జమ్మికుంట పరిసర ప్రాంతాల



ప్రజల చిరకాల వాంఛ బుధవారం నుండి నెరవేరనుందని ఆయన అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రైల్వే మంత్రి అశ్విని దత్ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కృషి మేరకు జమ్మికుంట పరిసరాల ప్రాంత ప్రజలు కాజీపేట గాని రామగుండం గాని వెళ్లే పని లేకుండా నేరుగా జమ్మికుంట లోనే ప్రతిరోజు ఉదయం 11:30 నిమిషాల నుండి ట్రైన్ నెంబరు 12791అప్ 12792 డౌన్ . ద్వారా వారణాసికి వెళ్లవచ్చు, తిరిగి ప్రతిరోజు సాయంత్రం 5:30 కి సికింద్రాబాద్ కి వెళ్ళవచ్చు కావున ప్రజలు ఇట్టి విషయాన్ని గ్రహించి రిజర్వేషన్ గాని, జనరల్ టికెట్స్ గాని కొనుగోలు చేసి ప్రయాణం చేయాలని ఆయన కోరారు. ఎంపీ బండి సంజయ్ హుజురాబాద్ నియోజకవర్గం పై ప్రత్యేక శ్రద్ధ చూపించి అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.

## తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే..

- ఆదనపు కలెక్టర్ పి.రాంబాబు.

**జగిత్యాల, మార్చి 11 (నినాదం న్యూస్)**



వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని, వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి.రాం బాబు అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు జిల్లా ఆదనపు కలెక్టర్ (రేవెన్యూ) గా పి.రాం బాబు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పుష్పగుచ్చంలు అందించి, సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ పిలుపు పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వయో వృద్ధులకు రాష్ట్ర,జిల్లాల వ్యాప్తంగా సేవలు అందిస్తున్న రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ను సంఘ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పట్టణ అధ్యక్షుడు పి.సతీష్ రాజ్, వి.ప్రకాశ్ రావు, ఎం.డి.యాకూబ్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా,డివిజన్, మండల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని విమర్శిస్తే సహించేది లేదు

- జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

**కరీంనగర్, మార్చి 11 (నినాదం న్యూస్)**
సోమవారం రోజున నగరంలోని ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల లోపే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని



సహించలేని కేటీఆర్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండిపడ్డారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా వెనుకబడిపోయిందన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురమళ్ళ శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, రామిడి రాజిరెడ్డి,మామిడి అనిల్ కుమార్, నూనె గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవని




# ఆ లోపం ఉంటే మీ శరీరంలో విటమిన్ డి లేనట్లే

విటమిన్ డి మన శరీరానికి చాలా ముఖ్యమైన పోషకం.. ఇది సాధారణంగా సూర్యరశ్మి ద్వారా మనకు లభిస్తుంది. అయినప్పటికీ ఇది కొన్ని ఆహారాలను తినడం ద్వారా కూడా పొందవచ్చు. ఈ ముఖ్యమైన పోషకం లోపం ఉంటే, మన ఎముకల్లో నొప్పులు ప్రారంభమవుతాయి. అంతేకాకుండా జలుబు, దగ్గు, ఫ్లూ తదితర ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. విట మిన్ డి వల్ల మన శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయి.. లోపం ఉంటే దాని లక్షణాలను ఎలా గుర్తిం చవచ్చో ఇప్పుడు తెలుసుకోండి..

**విటమిన్ డి ప్రయోజనాలు:**
విటమిన్ డి శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించడంలో సహాయపడుతుంది. విటమిన్ డి క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో, గుండె సంబంధిత వ్యాధులను దూరం చేయడంలో విటమిన్ డి సహకరిస్తుంది. శరీరంలో విటమిన్లు పుష్కలంగా ఉన్నప్పుడు, ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా, దృఢంగా మారుతాయి. డయాబెటిక్ పేషెంట్లకు విటమిన్ డి కూడా మేలు చేస్తుంది. ఇది ఇన్సులిన్, చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. విటమిన్ డి ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది. ఈ అవయవాలను బలంగా చేస్తుంది. విటమిన్ డి శరీరం రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇది ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. విటమిన్ డి తీసుకోవడం వల్ల మెదడు, నాడీ వ్యవస్థను ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

**విటమిన్ డి లోపం లక్షణాలు:**
మన శరీరంలో విటమిన్ డి లోపం ఉంటే శరీరం అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. వైద్య పరీక్షల ద్వారా ఈ సమస్యను గుర్తించగలిగినప్పటికీ, మన శరీరం ద్వారా కూడా కొన్ని సూచనలు కనుగొనవచ్చు.
విటమిన్ డి లోపం వల్ల గాయాలు నెమ్మదిగా మానుతాయి.
మీరు డిప్రెషన్, ఒత్తిడిని ఎదుర్కోవలసి ఉంటుంది.
కండరాలలో నొప్పి ఉంటే అది విటమిన్ డి లోపం లక్షణం..
విటమిన్ డి లోపం వల్ల రోజంతా నీరసంగా, సోమరితనంగా అనిపిస్తుంది.

## కళ్లలో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా?



### లైట్ తీసుకుంటే చాలా డేంజర్

సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటారు. అంటే కళ్లు మనకు ఎంత ముఖ్యమైనవో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కళ్ళు అనేవి మనకు దేవుడిచ్చిన అపురూపమైన నిధి. వాటిని జాగ్రత్తగా చూసుకోవడం మన విధి. అయితే మనలో చాలా మంది కంటి సమస్యలను పెద్దగా పట్టించుకోరు. సమస్య మరీ పెద్దగా మారితే తప్ప వైద్యులను సంప్రదించరు. అయితే కళ్లలో కనిపించే కొన్ని లక్షణాలనె ఎట్టి పిరస్థితుల్లో లైట్ తీసుకోకూడదని అలా చేస్తే శాశ్వత అంధత్వానికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. కంటి సమస్యల్లో ప్రధానంగా కనిపించేది గ్లకోమా ఒకటి. గ్లకోమా అంధత్వానికి కారణం కావచ్చొని నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధిని సరైన సమయంలో గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ఇంతకీ గ్లకోమా అంటే ఏంటి.?

**దీనిని ఎలా గుర్తించాలో ఇప్పుడు చూద్దాం..**
కంటిలో ఉండే ఆప్టిక్ నరం దెబ్బతినడాన్ని గ్లకోమాగా చెబుతుంటారు. కంటి నుంచి మెదడుకు దృశ్య సమాచారాన్ని పంపడానికి ఆప్టిక్ నరాలు ఉపయోగపడుతాయి. అయితే కళ్లలో ఒత్తిడి పెరగడం వల్ల ఈ నరాలు దెబ్బతింటాయి. ఈ సమస్యను అలాగే వదిలేస్తే పూర్తిగా కళ్లు కనిపించవని చెబుతున్నారు. ఇదిలా ఉంటే గ్లకోమాకు ప్రారంభ లక్షణాలు అంటూ ఏవీ లేవని కానీ కాలక్రమేణా అది కంటి చూపును తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. గ్లకోమా పెరగడం వల్ల తలనొప్పి, కళ్లలో విపరీతమైన నొప్పి, వికారం లేదా వాంతులు, చూపు మందగించడం, కళ్లు ఎర్రబడడం వంటి సమస్యలు తరచుగా కనిపిస్తాయి. బల్బు లేదా లైట్‌ను చూసినప్పుడు ఒక ఐడిసెంట్ సర్కిల్ కనిపిస్తే, మీరు గ్లకోమా బాధపడుతున్నట్లు అర్థం చేసుకోవాలని చెబుతున్నారు. ఈ సమస్య నుంచి త్వరగా బయటపడాలంటే.. క్రమం తప్పకుండా కంటి వైద్యుడిని సంప్రదించాలని నిపుణులు చెబుతున్నారు. గ్లకోమాను తొలి దశలోనే గుర్తిస్తే సమస్య నుంచి బయటపడొచ్చు. వీలైనంత వరకు ఏడాదికి ఒకసారైనా కంటి పరీక్షలు చేయించుకోవాలని చెబుతున్నారు. ఇక గతంలో కుటుంబ సభ్యులు ఎవరైనా ఈ వ్యాధి బారిన పడితే ఇతరులకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు.

### గుండెపోటు వచ్చే అరగంట

## ముందు శరీరంలో ఏ లక్షణాలు కనిపిస్తాయి?

అప్పటి వరకు సరదాగా మాట్లాడి.. జోక్‌లు పేల్చినవారు అకస్మాత్తుగా కూలిపోతున్నారు. టీనేజర్స్, యువత సైతం గుండెపోట్ల బారిన పడుతున్నారు. ఎలాంటి డిసీజ్ హిస్టరీ లేకున్నా..హార్ట్ అటాక్ కబలిస్తోంది. జిమ్ చేసేవారు, ఫిట్‌గా ఉండేవరు, మంచి డైట్ ఫాలో అయ్యేవారు కూడా ఒక్కసారిగా చనిపోతున్నారు. ఇటీవల కాలంలో ఇలాంటి కేసులు భారీగా పెరిగాయి. రక్త నాళాల్లో బ్లాక్స్ ఏర్పడటం, రక్తాన్ని గుండె సరిగా సరఫరా చేయలేనప్పుడు గుండె పోటు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే.. కార్డియాక్ సర్జన్ డాక్టర్ ఓపీ యాదవ్.. గుండెపోటుకు ముందు శరీరంలో వచ్చే మార్పులు గురించి వివరించారు.

కడుపులో గ్యాస్ పేరుకుపోయినట్లు అనిపించడం
విపరీతమైన అలసట
కడుపులో తీవ్రమైన నొప్పి
భుజాలు, మెడల భాగంలో నొప్పి
ఛాతిలో ఒత్తిడి
పొత్తి కడుపు ఉబ్బినట్లుగా అనిపించడం
గొంతులో ఏదో బిగుతుగా ఉన్నట్లు అనిపించడం
శరీరం సహకరించపోవడం
ఎడమ చేతి నొప్పి
విపరీతంగా చెమటలు
గుండె నుంచి వెన్నువైపుగా నొప్పి కదులుతున్నట్లు అనిపించడం

వీటిలో ఏ సంకేతాలు కనిపించినా అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. గుండెపోటు సంకేతాలు ముందే గుర్తిస్తే.. ప్రాణం కాపాడుకునే అవకాశం ఉంటుంది. జీవన శైలిలో మార్పులే గుండెపోట్లకు ప్రధాన కారణం అని డాక్టర్లు చెబుతున్నారు. స్మోకింగ్, లిక్కర్ డ్రింకింగ్, మైదా, కొవ్వుతో కూడిన ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం లాంటివి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని అంటున్నారు. అలానే జిమ్‌కు కొత్తగా వెళ్తున్నప్పుడు ఒక్కసారిగా పెద్దపెద్ద బరువులు ఎత్తకుండా.. నెమ్మదిగా బరువులు పెంచుకుంటూ వెళ్లాలని వైద్యులు చెబుతున్నారు. మంచి ఆహారం తింటూ, స్మోకింగ్, లిక్కర్, డ్రగ్స్‌కి దూరంగా ఉంటూ.. క్రమం తప్పకుండా కొద్దిపాటి వ్యాయామం చేస్తూ మీ చిట్టి గుండెను కాపాడుకోవచ్చు.



## హాట్ సమ్మర్‌లో దోసకాయ తింటే ఏమవుతుందో తెలుసా?

ప్రస్తుతం వేసవి వేడి మొదలైంది. కొన్ని ప్రాంతాలు అప్పుడే మండుతున్న వేడిని అనుభవిస్తున్నాయి. అటువంటి సందర్భంలో వేడి నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి ఆహారంలో చల్లని కూరగాయలు, పండ్లు తినడం అవసరం. చల్లటి కూరగాయలలో కీర దోసకాయ ఉత్తమమైనది. దోసకాయలో 90 శాతం నీరు ఉంటుంది. దోసకాయ శరీరానికి చాలా పోషకమైనది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అంతే కాకుండా, దోసకాయ తినడం వల్ల శరీరం డీహైడ్రేట్ అవ్వదు. ఆరోగ్యకరమైన చర్మానికి దోసకాయ మంచి ఎంపిక. హైడ్రేషన్ దోసకాయలో 90 శాతం కంటే ఎక్కువ నీరు ఉంటుంది. కాబట్టి, దోసకాయలు తినడం వల్ల వేసవిలో డీహైడ్రేషన్ ఉండదు. హైడ్రేషన్ అంటే శరీరంలోని నీటి స్థాయిని అదుపులో ఉంచుకోవడం శరీరం సజావుగా, చర్మం ఆరోగ్యంగా పనిచేయడానికి చాలా అవసరం.

మార్కెట్

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్..

**డీఏ పెంపుతో పాటు గ్రాట్యూటీ పెరుగుదల..**
కేంద్ర ప్రభుత్వం ఇటీవల వరుసగా నాలుగు శాతం డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ), డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్) పెంచిన విషయం తెలిసిందే. ఎక్స్, వై, జెడ్ కేటగిరీ నగరాల్లో నివసిస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్‌ఆర్‌ఏ) పెంచింది. అలాగే ప్రభుత్వం గ్రాట్యుటీపై పన్ను మినహాయింపు పరిమితిని పెంచింది. ఈ పరిమితి రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉద్యోగులకు ఊరటనిస్తుంది. మీరు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి అయితే పదవీ విరమణ సమయంలో మీ గ్రాట్యుటీ మొత్తాన్ని తెలుసుకోవడంతోపాటు గ్రాట్యుటీపై కొత్త పన్ను పరిమితులను తెలుసుకోవడం చాలా ముఖ్యం. వివిధ వేతన శ్లాబ్‌లలోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గ్రాట్యుటీ భిన్నంగా ఉంటుంది. కాబట్టి, పదవీ విరమణ సమయంలో మీరు ఎంత గ్రాట్యుటీని అందుకుంటారు. కాబట్టి గ్రాట్యుటీ మొత్తాన్ని ఎలా? ఎప్పుడు? పొందుతారు? దానిపై పన్ను విధిస్తారో? ఓ సారి తెలుసుకుందాం.

**గ్రాట్యుటీకి అర్హత**
గ్రాట్యుటీ చెల్లింపు చట్టం, 1972 ప్రకారం, 10 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న కంపెనీ ఉద్యోగులు గ్రాట్యుటీని పొందేందుకు అర్హులు. సర్వీస్ క్లాస్ ఉద్యోగి ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసిన తర్వాత గ్రాట్యుటీని పొందేందుకు అర్హులు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం ఈ నిబంధనను మార్చే అవకాశం ఉంది. కొత్త ఫార్ములాలో ఐదు సంవత్సరాలు పూర్తి కాకుండా ఒక సంవత్సరం సర్వీస్ తర్వాత గ్రాట్యుటీ ప్రయోజనం పొందవచ్చు. కొత్త వేతన నియమావళికి మార్పును ప్రవేశపెట్టవచ్చు. ఈ మార్పు భారతదేశంలోని కోట్లాది మంది ప్రైవేట్, ప్రభుత్వ రంగ ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుస్తుంది.

**గ్రాట్యూటీ చెల్లింపు ఇలా**
ఐదేళ్ల సర్వీసు పూర్తయిన తర్వాత ఒకరు గ్రాట్యుటీకి అర్హులైనప్పటికీ ఉద్యోగం మానేసిన సమయంలో లేదా పదవీ విరమణ చేసినప్పుడు వారికి గ్రాట్యుటీ ఇస్తారు. ఒక ఉద్యోగి తన ఉద్యోగం మధ్యలో మరణిస్తే లేదా వారు ప్రమాదం కారణంగా ఉద్యోగాన్ని విడిచిపెట్టవలసి వస్తే, వారి నామినీ (గ్రాట్యుటీ నామినీ) గ్రాట్యుటీని పొందుతారు.

**గరిష్ట గ్రాట్యూటీ**
గ్రాట్యుటీ చెల్లింపు చట్టం 1972 నిబంధనల ప్రకారం, గరిష్టంగా గ్రాట్యుటీ రూ. 20 లక్షలుగా ఉంది. గ్రాట్యుటీ కోసం ఒక ఉద్యోగి అదే కంపెనీలో కనీసం 5 సంవత్సరాలు పనిచేయడం తప్పనిసరి. ఎవరైనా ఐదేళ్లలోపు తమ ఉద్యోగాన్ని వదిలివేస్తే, వారు గ్రాట్యుటీకి అర్హత ఉండదు. ఉద్యోగంలో చేరిన తేదీ నుంచి నాలుగు సంవత్సరాల 11 నెలల తర్వాత ఉద్యోగం విడిచిపెట్టినప్పటికీ గ్రాట్యుటీ చెల్లించు. అయితే, ఆకస్మిక మరణం లేదా ప్రమాదం కారణంగా ఉద్యోగి ఉద్యోగాన్ని వదిలివేస్తే ఈ నియమం సడలింపు ఇస్తుంది.

**గ్రాట్యూటీ చెల్లింపు చట్టం 1972**
ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడే లక్ష్యంతో 1972లో 'గ్రాట్యుటీ చెల్లింపు చట్టం' రూపొందించారు. 10 లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు పనిచేసే మైనింగ్ ప్రాంతాలు, చమురు క్షేత్రాలు, అటవీ ప్రాంతాలు, కర్మాగారాలు, ప్రైవేట్ కంపెనీలు మరియు ఓడరేవులలో పనిచేసే అన్ని సంస్థల ఉద్యోగులను ఈ చట్టం వర్తిస్తుంది. గ్రాట్యుటీ మొత్తాన్ని కంపెనీ (యజమాని) అందజేస్తుంది. అదే సమయంలో, ఉద్యోగి కూడా 12 శాతం భవిష్య నిధికి జమ చేస్తారు.

# రూ.10 నుండి రూ.2000 వరకు నకిలీ నోట్లు

**దేశంలో నకిలీ నోట్లను అరికట్టేందుకు అధికారులు, పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. అయితే ఇంకా అక్కడక్కడ కొన్ని నకిలీ నోట్లు వస్తున్నాయి. అయితే గతేడాది బ్యాంకులకు చేరిన నకిలీ నోట్ల గురించి తెలిస్తే షాకవుతుంటారు. నిజానికి బ్యాంకుల్లో రూ.2000 నకిలీ నోట్లే కాకుండా రూ.10 నుంచి రూ.2000 వరకు ఉన్న నోట్లన్నీ బ్యాంకుల్లో చేరుతున్నాయని బ్యాంకు అధికారులు గుర్తిస్తున్నారు. ప్రతిరోజూ అలాంటి నోట్లను బ్యాంకుల్లో డిపాజిట్ చేసి, వాటిని సేకరించారు బ్యాంకు అధికారులు. అనంతరం వాటిని పోలీసులకు అప్పగించారు. దీంతో పాటు వివిధ బ్యాంకుల నుంచి కూడా పలు ఫిర్యాదులు వచ్చాయి.**



దీనిపై ఢిల్లీలోని సంసద్ మార్గ్ పోలీస్ స్టేషన్లో గత కొన్ని రోజులుగా మొత్తం 15 ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు అక్కడి పోలీసులే తెలిపారు. ఈ ఎఫ్ఐఆర్‌లలో ఒకటి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారిపై కేసు నమోదైంది. కొంత కాలం క్రితం ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో నకిలీ వెబ్ సిరీస్ విడుదలైందని ఆ వర్గాలు తెలిపాయి. దీనిపై చాలా ప్రశంసలు వచ్చాయి. ఒక వ్యక్తి నకిలీ నోట్‌ను ఎలా సృష్టిస్తాడోనన్న విషయాన్ని ఈ సిరీస్ చూపించింది. అయితే మార్కెట్‌లో ఖచ్చితంగా అలాంటి నకిలీ నోట్లు ఉన్నాయి. అవి నకిలీవని సాధారణ ప్రజలు కూడా గుర్తించలేరు. ఆ నోట్లు బ్యాంకులకు చేరినప్పుడు మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. ఎందుకంటే సామన్య జనాలకు అవి నకిలీ నోట్లు అని తెలియవు. బ్యాంకుల్లో డిపాజిట్ చేసిన తర్వాత అవి వెలుగులోకి వస్తున్నాయి.

**బ్యాంకుల్లోకి ఈ నకిలీ నోట్లు ఇలా వచ్చాయి:** నకిలీ నోట్ల రాకపై బ్యాంకుల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం అందుతూనే ఉంటుందని పోలీసు వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం నకిలీ నోట్లు దొరికిన బ్యాంకుల నుంచి సమాచారం అందింది. ఈ నోట్లు జూలై 1, 2023 నుండి డిసెంబర్ 31, 2023 వరకు బ్యాంకుల వద్ద కొన్ని నకిలీ నోట్లు వచ్చినట్లు గుర్తించారు. అయితే ఈ నోట్లు ఉన్నవారు నేరస్థులు కాదు.. సామాన్యులు. అసలు సాధారణ ప్రజలు నకిలీ నోట్లను గుర్తించలేకపోయినా.. బ్యాంకులో డిపాజిట్ అయిన తర్వాత గుర్తిస్తున్నారు. అందువల్ల పోలీసులు కూడా ఎవరిపైన కూడా చర్యలు తీసుకోలేదని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ప్రతిరోజూ కనీసం ఒకరిద్దరు వ్యక్తులు నకిలీ నోట్లను కలిగి ఉన్నారని బ్యాంకు పోస్ట్ చేయబడిన ఒక నివేదిక ద్వారా తెలుస్తోంది. అయితే ఈ నోకిలీ నోట్లు అని సామాన్య ప్రజలకు తెలియదు. వారు డిపాజిట్ చేసేందుకు బ్యాంకుకు వచ్చినప్పుడు కొన్నిసార్లు నకిలీ నోట్లను గుర్తించిన అధికారులు..అవి వెనక్కి ఇచ్చేయడంతో గొడవలు కూడా జరుగుతున్నాయని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. ఇలా పెద్ద ఎత్తున నకిలీ నోట్లు బ్యాంకులకు రాకపోయినా.. అప్పుడప్పుడు డబ్బుల కట్టల్లో ఒకటి రెండు నోట్లు బయటపడుతున్నట్లు తెలుస్తోంది.

## ఆ టాటా ఈవీ కారుపై మతిపోయే డిస్కౌంట్

### ఏకంగా రూ.3.15 లక్షల తగ్గింపు

***భారతదేశంలో ఇటీవల కాలంలో ఈవీ కార్ల అమ్మకాలు పెరిగాయి. పెరిగిన అనూహ్య డిమాండ్ మేరకు అన్ని కంపెనీలు సరికొత్త ఈవీ కార్లను రిలీజ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్కెట్‌ను ఎక్కువగా ఈవీ కార్లు ముంచెత్తుతున్నాయి. మార్కెట్‌లో పెరిగిన పోటీ నేపథ్యంలో కొన్ని కంపెనీలు ఈవీ కార్ల కొనుగోలుపై కూడా ఆఫర్లను అందిస్తున్నాయి. తాజాగా టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీకు సంబంధించిన ఫేస్లిఫ్ట్, ప్రీ-ఫేస్లిఫ్ట్ వెర్షన్లకు తగ్గింపులను ప్రకటించింది. అయితే ఈ ఆఫర్ ఎంవై 2023తో పరిమిత సంఖ్యలో యూనిట్లకు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. అనేక బ్రాండ్లు తమ మోడల్ పై డిస్కౌంట్లను అందిస్తున్నందున ఈ ప్రమోషన్ ముఖ్యమైన సమయంలో వస్తుంది. ఈ తగ్గింపుల గురించి వివరాలను తెలుసుకుందాం.***




టాటా నెక్సాన్ ఈవీకు సంబంధించిన ప్రీ-ఫేస్లిఫ్ట్ వెర్షన్ రూ. 3.15 లక్షల భారీ తగ్గింపును పొందుతోంది. ప్రైమ్ రూ. 2.30 లక్షల తగ్గింపుతో లభిస్తుంది. ఇందులో రూ. 50,000 ఎక్స్ఛేంజ్ బోనస్ ఉంటుంది. అలాగే నెక్సాన్ ఈవీ మ్యాక్స్ రూ. 50,000 ఎక్స్ఛేంజ్ బోనస్‌తో పాటు రూ. 2.65 లక్షల మరింత ఎక్కువ తగ్గింపును పొందుతుంది. టాటా నెక్సాన్ ఈవీకు సంబంధించిన ప్రీ-ఫేస్లిఫ్ట్ వెర్షన్ 30.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. అలాగే ఈ కారు 129 హెచ్‌పీ శక్తిని ఉత్పత్తి చేసే ఎలక్ట్రిక్ మోటారుకు శక్తినిస్తుంది. దీని వల్ల వాహనం ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 312 కి.మీ వరకు ప్రయాణించవచ్చు. మరోవైపు, ఎలక్ట్రిక్ కారుకు సంబంధించిన మాక్స్ వేరియంట్ పెద్ద 40.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. ఈ కారు 143 హెచ్‌పీ ఎలక్ట్రిక్ మోటారుతో పనిచేస్తుంది. అలాగే ఒక ఛార్జ్‌పై 436 కిమీల పరిధిని అందించగలదు. అలాగే టాటా నెక్సాన్ ఈవీ 2023 మోడల్ పై రూ. 50,000 వరకు తగ్గింపును అందిస్తోంది. అలాగే ఎంవై 2024 యూనిట్లు రూ.20,000 గ్రీన్ బోనస్‌తో అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ మోడల్‌కు ప్రస్తుతం ఎలక్ట్రిక్ ఎస్‌యూవీకు సంబంధించ ఫేస్లిఫ్ట్ వెర్షన్‌పై ఎలాంటి క్యాష్ డిస్కౌంట్ లేదా ఎక్స్ఛేంజ్ బోనస్ లేదు. టాటా నెక్సాన్ ఈవీకు సంబంధించిన ఆధునిక డిజైన్, అప్‌డేటెడ్ ఫీచర్లతో ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ విభిన్న బ్యాటరీ ప్యాక్ తో రెండు వేరియంట్లలో లభిస్తుంది. మీడియం రేంజ్ (ఎంఆర్), లాంగ్ రేంజ్ (ఎల్ఆర్) వెర్షన్లు అందుబాటులో ఉన్నాయి. మీడియం రేంజ్ మోడల్స్‌లో 30.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. అలాగే ఈ కారు 325 కి.మీల పరిధిని అందిస్తుంది. మరోవైపు లాంగ్ రేంజ్ వేరియంట్లో 40.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. అలాగే 465 కిమీ పరిధిని అందిస్తుంది.

## టాటా 3 గంటల్లో రూ.20,000 కోట్లు నష్టపోయింది

**ఈ 5 షేర్లు భారీగా పతనం**

మొదట టాటా మోటార్స్ విడిపోయి, ఆపై టాటా సన్స్ ఐపీఓతో టాటా గ్రూప్‌లోని పలు కంపెనీల షేర్లు పెరిగాయి. గత వారం టాటా కెమికల్స్ షేర్లలో గరిష్టంగా 35 శాతం పెరుగుదల కనిపించింది. కానీ సోమవారం మార్కెట్ ప్రారంభమైనప్పుడు, చాలా టాటా గ్రూప్ కంపెనీల షేర్లలో భారీ పతనం కనిపించింది. టాటా కెమికల్స్ షేర్లు 10 శాతం పడిపోయి లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. టాటా సన్స్ లిస్టింగ్, మార్కెట్‌లో లాభదాయకత గురించి ఎటువంటి ఖచ్చితమైన సమాచారం లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. స్టాక్ మార్కెట్లో లిస్టయిన టాటా గ్రూప్ టాప్ 5 కంపెనీల షేర్లను పరిశీలిస్తే.. టాటా స్టీల్, టాటా మోటార్స్, టాటా కెమికల్స్, టాటా కన్స్యూమర్, టాటా పవర్ షేర్లలో భారీ పతనం కనిపించింది. టాటా గ్రూప్‌లోని అత్యంత విలువైన కంపెనీ అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఈ పరిస్థితికి దూరంగా ఉంది. ఈ క్షీణత కారణంగా టాటా గ్రూప్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ లో వేల కోట్ల రూపాయల నష్టం కనిపించింది. టాటా గ్రూప్‌లోని 5 ప్రధాన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో నష్టాన్ని పరిశీలిస్తే, టాటా కెమికల్స్‌లో అతిపెద్ద క్షీణత సంభవించింది. ఇది మధ్యాహ్నం 12 గంటల వరకు కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ (ఎంసిఎపి) స్థానం. టాటా స్టీల్: మార్చి 7న మార్కెట్ ముగిసే సమయానికి టాటా స్టీల్ ఎమ్‌క్యాప్ రూ. 1,96,302.13 కోట్లుగా ఉంది. ఇది మార్చి 11 మధ్యాహ్నం 12 గంటలకు రూ.1,91,995.35 కోట్లకు చేరుకుంది. ఈ విధంగా దాని రూ.4,306.78 కోట్ల నష్టం వచ్చింది.

## వేసవిలో తాగునీటికి ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టండి

- ఎంపీడీవో దివ్య దర్శన్ రావు



**సుల్తానాబాద్, మార్చి 11 (నినాదం న్యూస్):**
వేసవిలో త్రాగునీటి కి ఇబ్బంది రాకుండా చర్య లు చేపట్టాలని ఎంపీడీవో దివ్య దర్శన్ రావు పంచాయతీ కార్యదర్శి కి ఆదేశించారు. ఈ మే రకు సోమవారం సుల్తానాబాద్ మండలం కొదు రుపాక గ్రామంలో తాగునీటి సమస్యలు తెలు సుకోవడానికి ఎంపీపీ బాలాజీ రావు తో కలిసి గ్రామంలోని వార్డులను సందర్శించారు.వేసవి కా లం తాగు నీటి ఇబ్బంది రాకుండా చర్యలు చేప ట్టాలని,ప్రతి ఇంటికి నల్లా ద్వారా నీరు సరఫరా జరుగుతుందా అని వాకబు చేయాలని,సరఫ రాలో ఇబ్బందులు ఉన్నచో చర్యలు చేపట్టాలని పం చాయతీ కార్యదర్శి కి సూచించారు.అలాగే ప్రజలు కూడా తాగు నీటిని వృధాచేయకుండా పొదుపుగా వాడుకొని సహకరించాలని కోరారు.

## గృహజ్యోతి పథకాన్ని అర్హులైన ప్రజలు వినియోగించుకోవాలి

- విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శన్



**పెద్దపల్లి, మార్చి 11 (నినాదం న్యూస్):**
అర్హులైన ప్రజలందరూ గృహ జ్యోతి పథకాన్ని వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో గృహజ్యోతి కాలంలో నెంబర్ వేసిన తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు ప్రస్తుతం 200 యూనిట్ల వరకు ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పథకం గృహ జ్యోతి అమలవుతుందని, అర్హత కలిగిన మిగిలిన తెల్ల రేషన్ కార్డుదారులు సైతం ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయంలో గానీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్ కార్యాలయంలో తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కరెంట్ సర్వీస్ నెంబర్ నమోదు చేసుకొని గృహ జ్యోతి సబ్సిడీ పొందాలని అన్నారు. ఎంపీడీవో, మున్సిపాలిటీ కార్పొరేషన్ కార్యాలయంలో తమ తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కరెంటు సర్వీస్ నెంబర్ నమోదు చేస్తే తమ ఫోన్ నెంబర్ కు ఓటిపి వస్తుందని, సదరు ఓటిపి కొట్టినట్లయితే, ప్రస్తుతం ఇచ్చిన విద్యుత్ బిల్లు కూడా జీరో బిల్లుగా మారుతుందని, మీకు సమీపంలోని ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసర్ లేదా సెక్షన్ ఏఈని సంప్రదించి జీరో బిల్లు పొందవచ్చని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉండి మామూలు బిల్లు వచ్చిన వారు తప్పకుండా ఎంపీడీవో, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించి జీరో బిల్ తీసుకోవాలని, ప్రభుత్వం నుంచి వచ్చే గృహ జ్యోతి సబ్సిడీని ప్రతి ఒక్క అర్హులు వినియోగించుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు కుల ధ్రువీకరణ పత్రాలను సమర్పించని వారు ఉన్నట్లయితే వెంటనే అసిస్టెంట్ ఇంజనీర్ కు కుల ధ్రువీకరణ పత్రం సమర్పించి ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పొందాలని, సర్వీస్ బిల్ స్టాప్ అయినట్లయితే ఎంత డబ్బులు కట్టాలో చూసుకుని దానిలో కొంత భాగం చెల్లించినట్లయితే వారి సంబంధీకులు కొడుకులు, కూతుళ్లకు కొత్త సర్వీసులు ఇవ్వబడతాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏ వినియోగదారుడు కూడా మీటర్ లేకుండా ఉండవద్దని అందరూ మీటర్లకు మీ సేవలో నమోదు చేసుకుంటే కొత్త కనెక్షన్లు ఇస్తామని తెలిపారు. దొంగతనంగా విద్యుత్తు వాడుతున్న వారిపై గతంలో నమోదు చేసిన కేసులు పెనాల్టీ వేశారని, వాటిలో కొంత భాగం చెల్లించిన కొత్త మీటర్కు డిపార్ట్మెంట్లో ఆదేశాల ప్రకారం మీ సేవలో డబ్బులు చెల్లించిన వారికి మీటర్ కనెక్షన్ ఇస్తామని తెలిపారు. వ్యవసాయ బావులకు కూడా కరెంట్ కనెక్షన్లు త్వరితగతిన ఇస్తామని ట్రాన్స్ ఫార్మర్ల పై ఉన్న వినియోగదారుల కన్నా అదనంగా లోడు వేసే వారు వెంటనే డబ్బులు చెల్లించితే వారికి సర్వీస్ నెంబర్లు ఇస్తామని, అవసరమైన అదనపు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. రైతులు వారి ట్రాన్స్ ఫార్మర్ పై అదనపు లోడు వేసే వారిని అడ్డుకోవాలని, అదనపు ట్రాన్స్ఫార్మర్ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేవని అందరికీ నాణ్యమైన విద్యుత్తు అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ కు తెలియజేయాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్నికల బాండ్ల మోసాలపై ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి!

- ఎస్బిఐ చైర్మన్‌ను అరెస్టు చేయాలి!



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలో సోమవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎస్బిఐ బ్యాంకు ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం పట్టణ ప్రధాన కార్యదర్శి ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను దిగజార్చుతూ, దేశంలోని కార్పొరేట్ సంస్థల యజమానులతో కుమ్మక్కై లక్షల కోట్ల ప్రజాధనాన్ని కార్పొరేట్ సంస్థలకు రుణాల మాఫీ పేరిట క్విడ్ ప్రో క్రోకు పాల్పడుతున్నదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పదు తున్నదని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కార్పొరేట్ సంస్థల తోరణాలను మాఫీ చేస్తూ, అందుకు ప్రతిఫలంగా ఆయా కార్పొరేట్ సంస్థల నుండి ఎన్నికల బాండ్ల రూపంలో ఎస్బిఐ బ్యాంకు ద్వారా లబ్ధి పొందుతున్నదని తెలిపారు. బిజెపి దాని మిత్రపక్షాలు వేలకోట్ల రూపాయల ఎన్నికల ఫండుగ పొందుతున్నారని అన్నారు. ఎన్నికల వ్యవస్థను రాజ్యాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు, ఈ విధానం సరైనది కాదని అన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ మరికొంతమంది మేధావులతో కలిసి ఈ విషయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. దేశ సర్వోన్నత న్యాయస్థానం ఎన్నికల బాండ్ల విధానం సరైంది కాదని పేర్కొన్నదని తెలిపారు. ఈ విధానాన్ని రద్దు చేస్తూ ఇప్పటివరకు ఏఏ పార్టీలకు ఎంత సొమ్ము ముట్టిందో బహిర్గతం చేయాలని కోరిందని తెలిపారు. ఎవరెవరు ఎంత సొమ్మును ఏఏ పార్టీలకు ఇచ్చారో వెల్లడించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. ఎస్బిఐ బ్యాంక్ చైర్మన్ బిజెపి మోడీ ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తూ ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయడంలో కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఎస్బిఐ బ్యాంక్ చైర్మన్ పద్ధతి సరైంది కాదని దేశ భద్రతకు ప్రమాదకరమని అన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట శ్రీనివాస్ సిపిఎం నాయకులు తిమ్మారావు ఉట్ల రవి నితీష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- విధులకు అధికారులు సిబ్బంది సకాలంలో హాజరు కావాలి
- ప్రజా సమస్యల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయంలో అవసరమైన సదుపాయాలపై ప్రతిపాదనలు సమర్పించాలి



**పెద్దపల్లి, మార్చి 11 (నినాదం న్యూస్):**
ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన తోట సంతోష్ తాను దివ్యాంగుడి నని తనకు సదరం సర్టిఫికెట్ వచ్చినప్పటికీ పెన్షన్ రావడంలేదని దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి పట్టణం జ్యోతినగర్ కు చెందిన నూతి రామస్వామి తన కుమారుడు ఆస్తి పంపకం చేయమని ఇంటికి వచ్చి చిత్రహింసలకు గురి చేస్తున్నారని, తనకు, తన భార్యకు రక్షణ కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విధులకు హాజరయ్యే ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, సకాలంలో కార్యాలయ విధులకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి సకాలంలో హాజరు కావాలని పలుమార్లు సూచించినప్పటికి పలు అధికారులు ఆలస్యంగా రావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తు లో తీరు మార్చుకోవాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. కార్యాలయ పని వేళల్లో జిల్లా అధికారులు క్షేత్రస్థాయి సందర్శనకు వెళ్లే పక్షంలో కార్యాలయంలో బాధ్యత గల మరో అధికారి అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వివిధ పనులపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలతో కార్యాలయ సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని కలెక్టర్ సూచించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని పలు కార్యాలయాలలోని సిబ్బంది తమ సమస్యలు తెలిపేందుకు వస్తున్న ప్రజలతో బాధ్యతారహితంగా, అమర్యాదగా ప్రవర్తిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ప్రతి జిల్లా అధికారి తన కార్యాలయ పరిధిలో సమావేశం నిర్వహించుకుని ప్రజలతో వ్యవహరించాల్సిన తీరుపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రజా సమస్యలు తెలియజేసేందుకు కార్యాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రజలకు సేవ చేసేందుకే ప్రభుత్వం మనకు జీతం చెల్లిస్తుందని ఆ అంశాన్ని ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచు కోవాలని, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన, ప్రజలతో అమర్యాదగ మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడనని కలెక్టర్ స్పష్టం చేశారు.మనకు వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి పై కార్యాలయాలకు పంపితే, ఆ దరఖాస్తుల స్థితిగతులపై నిరంతరం ఫాలో అప్ చేయాలని, మన సొంత సమస్య పరిష్కారానికి ఏ విధంగా పరితపిస్తామో, అదే శ్రద్ధతో మన కార్యాలయానికి వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారం అయ్యేవరకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రతి జిల్లా అధికారి కార్యాలయంలో అవసరమైన సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తామని, ప్రతి జిల్లా అధికారికి తప్పనిసరిగా ప్రత్యేకమైన క్యాబిన్ ఉండే విధంగా అవసరమైన పార్టీషన్ చేసుకోవాలని, అదేవిధంగా కార్యాలయానికి అవసరమైన సామాగ్రి, ఇతర వసతుల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సిహెచ్. మధుమోహన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే

- సావిత్రిబాయి పూలె అవార్డ్ గ్రహీత శరణ్య యాదవ్




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 10 నినాదం న్యూస్:**
సావిత్రిబాయి పూలె అవార్డ్ గ్రహీత శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు , మహిళలకు మొదటి పాఠశాల స్థాపించిన సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలె వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ బాలికల విద్య కోసం తన జీవితాన్ని అర్పించిన తొలి మహిళ సావిత్రిబాయి పూలే. మన దేశంలో ఆమె తొలి మహిళా ఉపాధ్యాయినిగా ఆడపిల్లల చదువును ప్రచారం చేయడానికి ఆమె ఎదుర్కొన్న వ్యతిరేకత అంతా ఇంతా కాదు' మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే. 1897లో ప్లేగు వ్యాధి ప్రబలిస్తుంటే సావిత్రిబాయి పూలే కొడుకు తో కలిసి వ్యాధిగ్రస్తులకు సేవలందించి, ఆ సమయంలో 'ప్లేగు వ్యాధి పిల్లల శిబిరాన్ని' సైతం ఏర్పాటు చేసి చివరకు అదే ప్లేగు వ్యాధి బారిన పడి సావిత్రిబాయి 1897 సంవత్సరం మార్చి 10న చనిపోయారు. వ్యక్తిత్వంతో సమకాలీన సమాజాన్ని ప్రభావితం చేసి, ప్రేమ, అంకితభావం, కర్తవ్య దీక్షలతో ప్రజల మనసును గెలుచుకున్న ఆమె, తన సామాజిక లక్ష్యసాధన కోసం జీవితాంతం నడిచింది. అణగారిన, దళితుల, స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేసి తన జీవితాన్ని రాబోయే తరాలకు ఆదర్శంగా నిలిచింది , అదే స్ఫూర్తితోనే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అని తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోల్కుమురి శ్రీనివాస్,లైన్స్ క్లబ్ డైరెక్టర్ సురేష్ మరియు మేకల మారుతి,అనావేని కుమార్,మహేందర్ సింగ్,ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## అదనపు ఎస్పీగా బాధ్యతల స్వీకరణ!



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదనపు ఎస్పీగా ఆర్. ప్రభాకర్ రావు సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీగా పనిచేసి బదిలీపై ఆసిఫాబాద్ జిల్లాకు వచ్చారు ఇక్కడ అదనపు ఎస్పీగా పనిచేసిన అచ్చేశ్వరరావు బదిలీ కాగా ఆయన స్థానంలో ప్రభాకర్ రావు బాధ్యతలు చేపట్టారు.

## గ్రంథాలయం ప్రారంభం



**సిర్పూర్, మార్చి 11(నినాదం న్యూస్):**
సిర్పూర్ నియోజకవర్గం కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజా కార్యాలయంలో స్వర్గీయ పాల్వాయి పురుషోత్తం రావు జ్ఞాపకార్థం గ్రంథాలయం మరియు రీడింగ్ రూమ్ ను సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా కార్యాలయంతో ప్రజాబంధు పురుషోత్తం రావుకు గొప్ప అనుబంధం ఉండేదన్నారు. ప్రజా కార్యాలయాన్ని ఆయన స్మారకార్థం లైబ్రరీ కమ్ రీడింగ్ రూమ్ గా మార్చడం జరిగిందని అన్నారు. ఈ లైబ్రరీ కమ్ రీడింగ్ రూమ్ ఉదయం నిత్యం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తెరిచి ఉంటుందని, లైబ్రేరియన్ అందుబాటులో ఉంటారని తెలిపారు. నిరుద్యోగులు మరియు పోటీ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, రాష్ట్ర ఓబీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోనీ శ్రీశైలం, అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్ మరియు భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌ను శుభ్రంగా తీర్చిదిద్దుతాం

- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు
- నిర్విరామంగా కొనసాగుతున్న శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్



**సుల్తానాబాద్, మార్చి 11 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ పట్టణాన్నిశుభ్రంగాతీర్చిదిద్దుతా అని అందులో భాగంగానే వార్డు సమస్యలనుప రిష్కరించే దిశగా ప్రత్యేక డ్రైవ్ కొనగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు స్పష్టం చేశారు.ఈ మేరకు సోమవారం మున్సి పల్ పరిధిలోని 9వ వార్డు శ్రీరామ్ నగర్లో పారి శుధ్య పనులను పరిశీలించారు.అనంతరం వా రు మాట్లాడుతూ వార్డు ప్రజలు పరిసరాలను ప రిశుభ్రంగా ఉంచుకోవాలి అని మురుగు కాలు వలలో చెత్త చెదారం వేయవద్దని సింగిల్ యుజ్ ప్లాస్టిక్ కవర్లు వంటి వస్తువులను నిషేధించాలని అన్నారు. అలాగే వార్డు రోడ్ల పై గాని ఇంటి చు ట్టుపక్కల ఎలాంటి పిచ్చి మొక్కలు చెత్త చెదా రం లేకుండా శుభ్రంగా ఉంచు కుంటే దోమలు ఈ గలు దరిచేరకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు 9వ వార్డ్ కౌన్సిలర్ గొట్టెం లక్ష్మి మల్లయ్య, సాని టరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్ జవాన్ ఆనంద్ లతోపాటు కాలనీవాసులు పలువురు పాల్గొన్నా రు.

# అందరి సమన్వయంతోనే మున్సిపల్ అభివృద్ధి

- పెద్దపల్లి ఎమ్మెల్యే సహకారంతో శాశ్వత మంచి నీటి సమస్య పరిష్కారానికి కృషి
- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు




**సుల్తానాబాద్, మార్చి 11 (నినాదం న్యూస్):**
అందరి సమన్వయంతోనే మున్సిపల్ పట్టణ అ భివృద్ధి సాధ్యమవుతుందని మున్సి పల్ చైర్ ప ర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు ధీమా వ్యక్తం చేశా రు.ఈ మేరకు మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలోసోమవారం పురపాలక సంఘం 2024,25 వ సంవత్సరం బడ్జెట్ ప్రత్యే క సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ అందరి స మన్వయంతో మున్సిపల్ పట్టణాభివృద్ధి సాధ్య మవుతుందని,ఎమ్మెల్యే చింతకుంట విజయ ర మణారావు సహకారంతో మానేరు వాగు నుండి శాశ్వత మంచి నీటి పరిష్కారానికి పాలకవర్గ సభ్యులతో కలిసి కృషి చేస్తామని,అలాగే మున్సి పల్ లో ఉన్న ఇతర సమస్యలను ఆయా వార్డు కౌన్సిలర్ల సౌజన్యంతో అభివృద్ధి పరిచేందుకు కృ షి చేస్తామని తెలిపారు. అన్ని వార్డుల్లో సిసి రో డ్లు డ్రైనేజీలతోపాటు ఇతర సమస్యలు పరిష్క రిస్తామని తెలిపారు.అనంతరం బడ్జెట్ పై సమా వేశం కొనసాగింది 2024-25 మున్సిపాలిటీ ఆ ర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ మొత్తం 960. 67 లక్షలు కాగా 2024-25 సంవత్సరం మొ త్తం అంచనా వ్యయం 947.32 లక్షలు గా తెలి పారు.అలాగే 31.3.2025 నాటికి అంచనా వ్య యం పై అంచనా మిగులు ఆదాయం 13.35 ల క్షలగా పేర్కొన్నారు.ఈ సమా వేశంలో కమీషనర్ కట్ల వేణు మాధవ్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ,కౌన్సిలర్లు పసెడ్ల మమత సంపత్,నిషాద్ రఫీక్, ఊట్ల వర ప్రదీప్, కూకట్ల గోపి,చింతల సునీత రాజు,గొట్టంలక్ష్మిమల్లయ్య ,అనుమల అరుణ బాబురావు,రేవెల్లి తిరుపతి, దున్నపోతుల రాజయ్య,గుర్రాల శ్రీనివాస్, కోఆ ప్షన్లు సయ్యద్ సాజీద్,ఫాతిమా ఖలీం,మెంగాని రాధ మేనేజర్ అలీముద్దీన్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మున్సిపల్ నర్సరీ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



**మంచిర్యాల ప్రతినిధి మార్చి11(నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న బకాయిలు,గత కొన్ని సంవత్సరాలుగా కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే సబ్బులు,నూనె,బెల్లం,చెప్పులు,పనిముట్లు, యూనిఫాంలు సంవత్సరాలు గడిచినా ఇవ్వలేదని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు.జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై అదేవిధంగా బెల్లంపల్లి మున్సిపల్ కార్మికుల సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ కు సోమవారం ప్రజావాణిలో సిఐటియు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని,అదేవిధంగా బెల్లంపల్లి మున్సిపల్ నర్సరీ కార్మికులు గత నాలుగు సంవత్సరాలుగా పనిచేసారని,జనవరి నెలలో వీరిని మున్సిపాలిటీలో బడ్జెట్ లేదనే పేరుతో 15మంది కార్మికులను పనిలో నుండి తొలగించడంతో వారి కుటుంబాల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా పనిచేసిన వారిని నిధులు లేవని తొలగించడం సరైన చర్యలు కావని అన్నారు.ఇప్పటికైనా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు చేపడతామని అన్నారు.వారికి జరిగిన అన్యాయంపై మున్సిపల్ కమిషనరే బాధ్యత వహించాలని వారు అన్నారు.వినతి పత్రం అందజేసిన వారిలో బంధాలత,లావణ్య, రామక్క,రాదక్క,ఇందిరా,వనజ,నీల,రేణుక,సాగర్,రాయలింగు,చిన్నక్క తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు చెల్లించండి

- కలెక్టర్‌కు వినతి పత్రం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 11 నినాదం న్యూస్:**
గ్రామ పంచాయతీలలో తాము చేసిన అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని చెల్లించాలని కోరుతూ రామగిరి మండల తాజా, మాజీ సర్పంచులు సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసి వినతిపత్రం అందించారు. 2019-2024 వ సంవత్సరంలో మధ్య తాము గ్రామాల అభివృద్ధికి నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేశామన్నారు. ముఖ్యంగా గ్రామాలలో సిమెంటు రోడ్డులు, డ్రైనేజీలు, ప్రకృతి వనాలు, రైతు వేదికలు, వైకుంఠ దామాలు, ట్రాక్టర్ డీజిల్ బిల్లులు, ఇతరాత్ర పనులకు లక్షలాది రూపాయలు వేచ్చించామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటికీ సంబంధించిన రాష్ట్ర, కేంద్ర ఆర్థిక అభివృద్ధి నిధులు 16 నెలలుగా పడలేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొండవీన ఓదెలు యాదవ్ (నాగపల్లి), అల్లం పద్మా తిరుపతి (పన్నూరు), పల్లె ప్రతిమ పివి రావు (రత్నాపూర్), గాజుల ప్రశాంతి (నవాబ్ పేట), మైదం కుమార్ (ఆదివారం పేట), బుర్ర పద్మ శంకర్ (బేగంపేట్), బడికెల విజయ శ్రీనివాస్ (లద్నాపూర్), చింతపట్ల నాగరాజు (పెద్దంపేట్), దాసరి శంకర్ (చందనాపూర్), జగన్నాధుల హరీష్ (సింగిరెడ్డిపల్లి) పాల్గొన్నారు.

## కోదాడలో డ్రగ్స్ కంట్రోల్
# అధికారుల దాడులు

- లక్షల విలువ గల నిషేధించిన మందులు స్వాధీనం
- గత కొద్దిరోజులుగా కోదాడలో డ్రగ్స్ అధికారుల విస్తృత తనిఖీలు



**కోదాడ, మార్చి 11 (నినాదం న్యూస్):** అక్రమార్కులపై కొరడా ఝులిపించారు. నకిలీ మందుల అమ్మకాలపై నిరంతర దాడులు నిర్వహిస్తున్నారు. మెడికల్ షాపుల్లో నాసిరకం మందుల విక్రయాలతో పాటు అధిక ధరలకు మందులు విక్రయిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ తనిఖీలలో భాగంగా..కోదాడ పట్టణంలో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు.కంట్రోల్ డీజీ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు పలు మెడికల్ షాపుల్లో అధికారులు ఏక కాలంలో దాడులు చేశారు. 9 మంది 4 బృందాలుగా ఏర్పడి మెడికల్ షాపులకు అనుసంధానంగా ఉన్నటువంటి గోదాములను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ప్రభుత్వం నిషేధించిన సుమారు 33 లక్షల రూపాయల మందులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాలుగు ఏజెన్సీలు ఒక ఆసుపత్రి పై దాడులను నిర్వహించారు. ఈ దాడులలో డిప్యూటీ డైరెక్టర్ రాజవర్ధనా చారి, నల్లగొండ ఏడి కే దాసు, ఖమ్మం అసిస్టెంట్ డైరెక్టర్ జి ప్రసాద్, సూర్యాపేట జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ జి సురేందర్, నల్లగొండ జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ సోమేశ్వర్, భువనగిరి జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విన్, జనగామ జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, హనుమకొండ డ్రగ్ ఇన్స్పెక్టర్ జై కిరణ్, ఖమ్మం జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ సిహెచ్. అనిల్ కుమార్ ఈ దాడుల్లో పాల్గొన్నారు.ఇటీవల కోదాడ పరిసర ప్రాంతాలల్లోని మెడికల్ షాపుల్లో డ్రగ్స్ మోతాదు అధికంగా ఉండే దగ్గు మందు సీసాలు, టాబ్లెట్లను ఆబ్కారీ శాఖ, జిల్లా డ్రగ్స్ అధికారులు పట్టుకున్న నేపథ్యంలో దాడులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# ఉమ్మడి బీజేపీ ఎంపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

### జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 11(నినాదం న్యూస్):** ఉమ్మడి బిజెపి ఇద్దరు ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసమే లక్ష్యంగా పనిచేస్తామని జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి అన్నారు సోమవారం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మొన్న ఢిల్లీలో బిజెపి జాతీయ కార్యాలయం ఢిల్లీ వేదికగా పార్టీలో చేరిన జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్నాథ్ రెడ్డి సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి బిజెపి జిల్లా కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో రాష్ట్ర నాయకులుగా, క్రియాశీల రాజకీయాలు చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్నాథ్ రెడ్డి,మెంటపల్లి పురుషోత్తం రెడ్డి బిజెపి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని అందరం కలిసి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ మూడవ పర్యాయం పీఎం చేయడమే లక్ష్యంగా బిజెపి పార్టీలో చేరడం జరిగిందని గ్రామీణ రోడ్ల కనెక్టివిటీకి పీఎం సడక్ యోజన ద్వారా విస్తారంగా రోడ్ల నిర్మాణం, గ్రామాలు, పట్టణాలలో వేస్తున్న సీసీ రోడ్లు డ్రైనేజీల కు పూర్తిగా కేంద్ర నిధులేనని, సిగ్రిగేషన్ షెడ్, పల్లె ప్రకృతి వనం పార్కులు, రైతు వేదికలు, వైకుంఠ దామాలు, హరితహారం స్కీములు పూర్తిగా కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామీణ అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అమలుకు నోచుకోని రైతులకు నాబార్డు, ఆర్బిఐ ద్వారా ఇచ్చే బ్యాంకు రుణాలకు వడ్డీ మాఫీ చేయకపోవడం పసల్ బీమా యోజన పై పూర్తిగా నిర్లక్ష్యం రైతు ఉత్పత్తి సంఘం ద్వారా క్లస్టర్ కు కోట్లాది రూపాయల నిధుల సాధనకు రాష్ట్ర ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తానని పేర్కొన్నారు. వికసిత్ భారత్ సాధనలో భాగంగా 15 ఫైనాన్స్ కమిషన్ ద్వారా జాతీయ హెల్త్ మిషన్ కు విస్తారంగా నిధులు, పీఎం యోజన ద్వారా జిల్లాలోని



అనేక పాఠశాలలకు కోట్లాది రూపాయల నిధులు స్కూలు బిల్డింగులు, సైన్స్ ల్యాబ్, ల్యాబ్ మెటీరియల్, స్పోర్ట్స్ డెవలప్మెంట్ కొరకై విడుదల చేయడం జరిగిందని 5వ అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ మూడవ స్థానానికి చేరుకోవాలంటే ప్రధానమంత్రిగా మోడీనే ఉండాలని నూటికి 78 మంది రాజకీయాలకతీతంగా మోడీ నీ అభిమానిస్తున్నారని, 14 మండలాల నాయకులను పార్టీలో చేర్చడం ద్వారా ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలు బిజెపి గెలిపే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధనకై పదవి ఆశించకుండా టిఆర్ఎస్ పార్టీలో పదేళ్లు పనిచేశామని, తాజాగా జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూడా శక్తి వంచన లేకుండా పని చేశామని కానీ ప్రజా తీర్పును గౌరవించి మారుతున్న రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా బీజేపీలో చేరడం జరిగిందని బిజెపి పార్టీలో కూడా ఏ పదవి ఆశించకుండా గ్రామ గ్రామాన తిరుగుతూ మారుతున్న నాయకులను కలుపుకొని పోతూ నిద్రావస్థలో ఉన్న నాయకులను మేల్కొలిపి ఈసారి బిజెపి లక్ష్యమైన 400 ఎంపీలలో నాగర్ కర్నూల్ పార్లమెంటు లక్ష్యంగా పనిచేసి ప్రధాని మోదీ మూడవసారి ప్రధానమంత్రి చేయడమే ఏకైక లక్ష్యమని బిజెపి జిల్లా పార్టీ అప్పగించిన బాధ్యతను అందరితో మమేకమై సంఘటితంగా గెలుపుకై పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి బి శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు బి కుమారస్వామి, ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ పార్లమెంట్ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము యువ మోర్చా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదిరే మధు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌యస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి: డిప్యూటీ సీఎం బట్టి



**మణుగూరు మార్చి 11 నినాదం న్యూస్:** రాష్ట్రంలో 10 ఏళ్ల కాలం పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వ నీకి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క స్పష్టం చేశారు సోమవారం మణుగూరులో జరిగిన ప్రజావేదిక సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకుని కేసీఆర్ పదేళ్ల కాలం పాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించారు ఈ రాష్ట్రం బాగుపడిన సందర్భాలు గాని ప్రజలు గాని లేరని ఆయన స్పష్టం చేశారు అధికారాన్ని అడ్డం పెట్టుకొని కేసీఆర్ వారి కుటుంబ సభ్యులు లక్షల కోట్లు వెనకేసుకున్నారని ఇది ప్రజలు గమనించే మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడం జరిగిందని అన్నారు పరిపాలనలో వైఫల్యం చెందిన కేసీఆర్ కాంగ్రెస్ పార్టీపై నిత్యం విమర్శలు చేస్తూ తన విలువను దిగజార్చుకుంటున్నాడని ఆయన విమర్శించారు ఈ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చేవరకు సోనియా గాంధీ గారు రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ మంత్రివర్గం ఏక నిర్ణయంతో పనిచేస్తున్నామని అది ఓర్వలేకనే కేసీఆర్ మా పై నిందలు వేస్తున్నారని అన్నారు కెసిఆర్ హయంలో కట్టిన సాగునీటి ప్రాజెక్టులన్ని నీటిలో కలిసిపోయాయని దానిని కప్పించుకునేందుకే మాపై నిందలు వేస్తున్నారని అన్నారు ఒకప్పుడు బిజెపిని తీవ్రస్థాయిలో విమర్శించిన కేసీఆర్ ఇప్పుడు బీజేపీతో దోస్త్ కట్టేందుకు తహతహలాడిపోతున్నారని ఆయన అన్నారు ఆయన అని మంత్రివర్గంలో ఎమ్మెల్యేలు అడ్డగోలుగా దోచుకుని దాచుకొని ప్రజలు రక్తాన్ని పీల్చి పిప్పి చేయడం జరిగిందని అన్నారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని ఇందులో ఎవరు భయపడాల్సిన అవసరం లేదని ఈ కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు ప్రజలను రెచ్చగొడుతూ కాలం గడుపుకుంటున్నారని అన్నారు చేసిన తప్పులకి పాపాలకి ఎప్పటికైనా శిక్ష తప్పదని ఆ విషయాన్ని కేసీఆర్ గుర్తుంచుకుంటే మంచిదని అన్నారు పాపాల భైరవుగా మారిన కేసీఆర్ వారి కుటుంబ సభ్యులు ఇప్పటికైనా వాళ్ళు తీరు మార్చుకొని హుందాగా వ్యవహరిస్తే తర్వాత అయినా ప్రజలు సహకరిస్తారని ఆయన అన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులను ప్రకటించేందుకే భయం పట్టుకుందని ఆయన అన్నారు చేసిన పాపాలకి దేవుడు కూడా క్షమించడని ఆయన దీనిని గుర్తిస్తే మంచిదేనా అని అన్నారు

# బదిలీ అయినా సేవలు మరువలే

- ఎస్సై రామారావు చొరవతో ఆదివాసిగూడెంలో బోరు మరమ్మత్తు



**కారేపల్లి, మార్చి 11 (నినాదం న్యూస్):** కారేపల్లి మండలం ఎర్రబోడు సమీపంలోని ఊటవాగు అదివాసీగూడెంలో త్రాగునీటి బోరు చెడి పోయి అక్కడి గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. 20 ఏండ్ల క్రితం వలస ఆదివాసీ గిరిజనుల కోసం ఐటీడీఏ హ్యాండ్ బోరును నిర్మించింది. ఆ బోరు చెడిపోయి నీటి కోసం అడవి లోని వాగుకు కిలోమీటరు దూరం వెళ్ళి చెలిమలలోని నీటిని తెచ్చుకోవల్సి వస్తుంది. తమ ఇబ్బందులను ఆదివాసీల అత్మబంధువు అయినా గత కారేపల్లి ఎస్సై ప్రస్తుతం ఖమ్మం రూరల్‌లో ఎస్సైగా పనిచేస్తున్న పుష్పాల రామారావు దృష్టికి అదివాసీ యువకులు తీసుకవెళ్లారు. వెంటనే స్పందించిన ఎస్సై పుష్పాల రామారావు అదివాసీగూడెంకు బోరు మెకానిక్‌ను పంపి బోరుకు అవసరమైన మెటిరియల్‌ను రూ.15వేలను సొంత ఖర్చుతో తెప్పించి బోరు మరమ్మత్తులను చేయించారు. దీంతో అదివాసీల నీటి ఇబ్బందులు తొలగిపోయాయి. తమ నీటి బాధను తప్పించిన ఎస్సై పుష్పాల రామారావుకు ఆదివాసి గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు..

# రైస్ మిల్లులో గోదాం గోడకూలి ఇద్దరు కార్మికులు మృతి

**మిర్యాలగూడ మార్చి 11(నినాదం న్యూస్):** రైస్ మిల్లు గోదాంలో గోడకూలి అక్కడ పనిచేస్తున్న ఇద్దరు బీహార్ రాష్ట్రానికి చెందిన హమాలీలు మృతి చెందిన సంఘటన సోమవారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలోని భరణి రైస్ మిల్లులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన సుమారు 50 మంది భరణి రైస్ మిల్లులో హమాలీలుగా పనిచేస్తున్నారు. గోదాంలో ఉన్న బస్తాలను మిల్లింగ్ కోసం బయటకు తీస్తుండగా గోదాం మధ్యలో ఉన్న ఎత్తైన గోడ కూలి హమాలీలపై పడిపోయింది హమాలీలు అందరూ గోడకూలుతున్న విషయాన్ని గమనించి బయటకి పారిపోయారు గోడ ప్రక్కనే బస్తాలు ఎత్తుతున్న గంగా ప్రసాద్ 55 రఘువీర్ సాహూ 45 ఇద్దరు గోడ కింద పడిపోయారు పైనుంచి వందల బస్తాలు పడిపోయాయి దీంతో మిల్లు యాజమాన్యం కార్మికులు అప్రమత్తమై సమీపంలో ఉన్న జెసిబి తీసుకొచ్చి బస్తాలను తొలగించారు శిథిలాల నుంచి ఇద్దరినీ బయటకు తీయగా అప్పటికే ఇద్దరు మృతి చెందారు మృతి చెందిన ఇరువురి కుటుంబాలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బీహార్ కార్మికులు డిమాండ్ చేశారు మృతుల కుటుంబాలను పరిహారం అందించి ఆదుకుంటామని మిల్లు యాజమాన్యం హామీ ఇచ్చారు. మృతదేహాలను పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు మృతుల కుటుంబాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ వీరబాబు తెలిపారు.





మిల్కీ బ్యూటీ తమన్నా.. ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టి 19 ఏళ్లు అవుతున్నా.. ఫుల్ బిజీ బిజీగా గడుపుతోంది. అందం, అభినయంతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న ఈ అమ్మడు.. బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టుల్లో నటిస్తోంది. సినిమాలు, వెబ్ సిరీస్ లతో సందడి చేస్తోంది. టాలీవుడ్ స్టార్ హీరోలందరితో ఆడిపాడిన తమన్నా.. ఇప్పుడు మరో తెలుగు సినిమా చేస్తోంది. 2022లో ఓటీటీలో విడుదలై సూపర్ హిట్ అయిన ఓదెల రైల్వే స్టేషన్ మూవీకి సీక్వెల్‌గా ఓదెల-2 తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఫస్ట్ పార్ట్ లో హెబ్బా పటేల్ లీడ్ రోల్ పోషించింది. ఇప్పుడు సీక్వెల్‌లో తమన్నా ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఇటీవల మహాశివరాత్రి సంద ర్భంగా మేకర్స్.. తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. పోస్టర్ లో తమన్నా లుక్ చూసి ఒక్కసారిగా అంతా షాకయ్యారు. పెద్ద జట్టుతో ఢమరుకం చేతబట్టి శివశక్తిగా తమన్నా కనిపించింది. అయితే ఈ లుక్ కు మంచి రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో డైరెక్టర్ సంపత్ నంది ఆనందం వ్యక్తం చేశారు. ఆ సినిమాకు సంపత్ నంది


## 19 ఏళ్ళ కెరీర్.. ఇలాంటి డైరెక్టర్‌ను చూడలేదు: తమన్నా

క్రియేటర్‌గా వర్క్ చేస్తున్నారు. అలాగే ఆయన సహ నిర్మాతగా కూడా ఉన్నారు. ఇక కాదు తమన్నా లుక్ కోసం కాస్ట్యూమ్ డిజైనింగ్ నుంచి పోస్టర్ డిజైనింగ్ వరకు పనిచేసిన ప్రతి ఒక్కరికీ స్పెషల్ థ్యాంక్స్ చెబుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. అయితే ఆ పోస్ట్ కు తమన్నా రిప్లై ఇస్తూ సంపత్ నందిపై ప్రశంసలు కురిపించింది. “ఏదైనా సినిమా తీయడం అనేది అందరూ కలిసి సమన్వయంగా పనిచేయడమని నేను ఎప్పుడూ గట్టిగా నమ్ముతాను. ఒక్కరి విజన్ తో మూవీ మొదలైనా టీమ్ అంతా కలిసి పనిచేస్తే మంచి అవుట్ పుట్ వస్తుంది. సంపత్ నంది దీన్ని బాగా అర్థం చేసుకున్నారు. నా 19 ఏళ్ల సినీ కెరీర్ లో సంపత్ నంది లాంటి పర్సన్ ను, ఇలా ప్రతి ఒక్కరి సహకారాన్ని ప్రశంసించడం ఎప్పుడూ చూడలేదు. అందరూ సమష్టిగా కలిసి పనిచేస్తే పోస్టర్ ఫైనల్ లుక్ వచ్చింది. అది అందరికీ నచ్చింది” అని తమన్నా పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే తమన్నా.. ఇప్పటికే సంపత్ నంది డైరెక్షన్ లో రచ్చ, బెంగాల్ టైగర్, సీటిమార్ సినిమాల్లో నటించింది. మరోవైపు, ఓదెల-2కు అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నారు.

# రహస్యతో కిరణ్ అబ్బవరం ప్రేమ

### త్వరలోనే పెళ్లిపీటలు ఎక్కబోతున్నట్లు వెల్లడి

టాలీవుడ్‌లో ఇంకో యువ నటుడు పెళ్లి పీటలు ఎక్కబోతున్నాడు. తనదైన శైలిలో, యాసతో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకున్న యువ నటుడు కిరణ్ అబ్బవరం ఇప్పుడు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టబోతున్నారు. 'రాజావారు రాణిగారు' సినిమాతో తెలుగులో నటుడిగా ఆరంగేట్రం చేసిన కిరణ్ ఇప్పుడు అదే సినిమాలో కథానాయికగా చేసిన రహస్యని వివాహం చేసుకోబోతున్నాడు. ఈ విషయాన్నీ అయన అధికారికంగా ప్రకటించారు. తన పక్కన కథానాయికగా చేసిన సహచర నటిని కిరణ్ అబ్బవరం పెళ్లిచేసుకో బోతున్నారని ప్రకటించారు. వీరిద్దరూ ఆ సినిమా విడుదలైన దగ్గర నుంచి ప్రేమలో వున్నట్టుగా తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా ఇద్దరూ ఇక వివాహ బంధంలోకి అడుగు పెట్టాలని అనుకున్నారని, అందుకు తమ కుటుంబంలోని పెద్దల అనుమతి తీసుకున్నారని తెలిసింది. కిరణ్ అబ్బవరం, రహస్య గత ఐదేళ్లుగా ప్రేమించుకుని, రిలేషన్ షిప్ లో ఉంటున్నారు అని ఈ ప్రకటనలో తెలిపారు. ఈ వారమే ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో వీరి నిశ్చితార్థం జరగనుంది అని తెలిపారు. తన జీవితాన్ని ఎప్పుడూ ప్రైవేట్ గా ఉంచుకుంటారు కిరణ్ అబ్బవరం. తన వ్యక్తిగత విషయాలు బయటకు ఫోకస్ కానివ్వరు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యుల సమక్షంలో సింపుల్ గా, ప్రైవేట్ గా ఈ నిశ్చితార్ధ కార్యక్రమం జరగనుంది. ఈ నిశ్చితార్థం, పెళ్లికి సంబంధించిన



తేదీలు, ఇతర వివరాలు త్వరలో కిరణ్ అబ్బవరం తరపున అతని టీమ్ వెల్లడించనుంది. కెరీర్ పరంగా చూస్తే కిరణ్ అబ్బవరం ప్రస్తుతం 'దిల్ రూబా' సినిమాతో పాటు 1970వ దశకం నేపథ్యంతో సాగే ఓ పీరియాడిక్ మూవీ చేస్తున్నారు. ఈ చిత్రాల పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తారు.




### గుచ్చే గులాబి లాగా..
## వెలుగిచ్చే మతాబులాగా..!

టాలెంటెడ్ హీరోయిన్ అలియా భట్ ఏం చేసినా దానికో స్పెషాలిటీ ఉంటుంది. పెళ్లైన తర్వాత గ్లామర్ విషయంలో హీరోయిన్స్ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా సరే ఎంతో కొంత తేడా అనేది కనిపిస్తుంది. కానీ అలియా భట్ ఒక బిడ్డకు జన్మనిచ్చినా కూడా అలానే క్యూట్ గా కనిపిస్తుంది. తన లుక్స్ తో ఆడియన్స్ ని ఫిదా చేస్తున్న అమ్మడు మొన్నటిదాకా నార్త్ ఆడియన్స్ మాత్రమే టార్గెట్ పెట్టుకోగా ఆర్.ఆర్.ఆర్ తర్వాత అమ్మడి మాయలో సౌత్ ఆడియన్స్ కూడా పడిపోయారు. ట్రిపుల్ ఆర్‌లో సీత పాత్రలో మెప్పించిన అలియా భట్ ఆ తర్వాత నటించిన బ్రహ్మాస్త్ర పార్ట్ 1 సినిమాతో కూడా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా ఫోటో షూట్స్‌తో సోషల్ మీడియా ఫాలోవర్స్‌ని అలరిస్తుంది అలియా భట్. లేటెస్ట్‌గా అమ్మడు శారీ లుక్ తో అదరగొట్టే ఫోటో షూట్ చేసింది./ బ్లాక్ కలర్ శారీ బ్లాక్ బ్రౌన్ మిక్సెడ్ జాకెట్‌తో క్రేజీ ఫోటో షూట్ చేసింది అలియా భట్. అలియా భట్ సిని మాల విషయానికి వస్తే అమ్మడు ప్రస్తుతం జిగ్రా సినిమా చేస్తుంది. సౌత్‌లో కూడా అమ్మడికి మంచి ఫాలోయింగ్ ఏర్పడగా తర్వాత మళ్లీ ఛాన్స్ వస్తే తెలుగు సినిమాల్లో నటించేందుకు రెడీ అనేస్తుంది అమ్మడు. అలియా ఎప్పుడు కొత్త ఫోటో షూట్ చేసినా వాటి గురించి సోషల్ మీడియాలో స్పెషల్ డిస్కషన్ అవుతుంది.

నినాదం సినిమా

### ఆస్కార్ వేదికపై ఆర్‌ఆర్‌ఆర్
# మరోమారు మెరుపులు



రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'ఆర్‌ఆర్‌ఆర్' ఈ ఏడాది ఆస్కార్ వేదిక పైన మరోసారి మెరిసింది. లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్ వేదికగా ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం వేడుకగా జరిగింది. ఇందులో మరోసారి 'ఆర్‌ఆర్‌ఆర్' దృశ్యాలు కనిపించాయి. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా 'ఆర్‌ఆర్‌ఆర్' హ్యాష్‌ట్యాగ్ ఎక్స్‌లో ట్రెండింగ్‌లోకి వచ్చింది. గతేడాది బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో 'నాటునాటు' పాట ఆస్కార్‌ను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కోట్ల మంది భారతీయుల కలను నిజం చేసిన ఆ పాటలోని స్టెప్స్ తాజాగా జరిగిన ఆస్కార్ ప్రదానోత్సవంలోనూ కనిపించాయి. ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో అవార్డును ప్రకటించే క్రమంలో తెరపై 'నాటునాటు' పాటను ప్రదర్శించారు. అలాగే ఇప్పటి వరకు సినిమాల్లో వచ్చిన బెస్ట్ స్టంట్స్‌కు సంబంధించిన ఓ ప్రత్యేక వీడియోను ఈ ప్రతిష్ఠాత్మక వేదికపై చూపించారు. ఇందులోనూ 'ఆర్‌ఆర్‌ఆర్'లోని రెండు యాక్షన్ షాట్స్‌ను చూపడం విశేషం. దీనికి సంబంధించిన వీడియోలను 'ఆర్‌ఆర్‌ఆర్' తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. దీంతో సినీప్రియులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'ప్రపంచం ఇంకా నాటునాటు ఫీవర్ నుంచి బయటకు రాలేకపోతోంది' అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ ఏడాది బెస్ట్ ఒరిజినల్ సాంగ్ అవార్డు 'బార్బీ' చిత్రంలోని 'వాట్ వాస్ ఐ మేడ్ ఫర్' అనే పాటకు వచ్చింది. ఈసారి ఆస్కార్‌లో క్రిస్టఫర్ నోలన్ తెరకెక్కించిన బయోగ్రాఫికల్ థ్రిల్లర్ 'ఓపెన్‌హైమర్' హవా కొనసాగింది. ఉత్తమ చిత్రంతో సహా మొత్తం ఏడు కేటగిరీల్లో అవార్డులను సొంతం చేసుకుంది

### అవార్డు కోసం వచ్చిన శునకం

అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ఈ ఏడాది ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో ఓ శునకం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా దీని గురించే ప్రస్తావన. ఆస్కార్ కోసం వివిధ విభాగాల్లో పోటీపడిన చిత్రాల్లో 'అనాటమీ ఆఫ్ ఎ ఫాల్' ఒకటి. బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్ ప్లే కేటగిరీలో ఇది అవార్డును సొంతం చేసుకుంది. ఈ సినిమాలో నటించిన మెస్సీ అనే శునకం కూడా అవార్డుల ప్రదానోత్సవానికి వచ్చింది. అంతేకాదు అవార్డులు అందుకున్న వారిని ప్రోత్సహిస్తూ చప్పట్లు కూడా కొట్టింది. దాంతో ఈ ఏడాది వేడుకలో ఇదే స్పెషల్ అని అక్కడికి వచ్చిన ప్రముఖులందరూ దానితో సెల్ఫీలు దిగారు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా నెటిజన్లు దీనిపై ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు. 'దీనికి ఇప్పుడే ఆస్కార్ ఇవ్వండి' అని ఒకరు కామెంట్ పెట్టగా.. 'మెస్సీ ది డాగ్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు తీసుకోడానికి సిద్ధంగా ఉంది' అని మరొకరు పోస్ట్ పెట్టారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741